హాయ్‌లో ... ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

'హరిత పుణ్యక్షేత్రం' యాదగిరిగుట్ట
'గ్రీన్ ప్లేస్ ఆఫ్ వర్షిప్' అవార్డు
ముఖ్యమంత్రి కెసిఆర్ హర్షం 2లో

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 261, పేజీలు : 10+4 వెల : 6.50





### మునుగోడులో 'గుర్తు'ల గోడు

# మారిన ఆర్ఓ




**రోడ్‌రోలర్ గుర్తు తొలగింపు వివాదంతో జగన్నాథరావుపై వేటు**

**మిర్యాలగూడ ఆర్‌డిఒ రోహిత్‌సింగ్‌కు మునుగోడు ఆర్ఓ బాధ్యతలు**

**అభ్యర్థి శివకుమార్‌కు మళ్లీ అదే గుర్తు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్20:** మునుగోడు ఉపఎన్నిక రిటర్నింగ్ అధికారిగా మిర్యాలగూడ ఆర్డీవోగా పనిచేస్తున్న రోహిత్‌సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం సాయంత్రం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు రోలర్ గుర్తు తొలగింపునకు సంబంధించి నెలకొన్న వివాదంలో వెంటవెంటనే చర్యలు చేపట్టిన కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటి వరకు రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన జగన్నాధరావును ఆ బాధ్యతల నుంచి తప్పిస్తూ వేటు వేసింది. ముందుగా తమ ప్రతినిధిని నేరుగా మునుగోడుకు పంపి వాస్తవ పరిస్థితులపై ఆరా తీసింది. ఎన్నికల సంఘం ప్రతినిధి పంపిన నివేదిక ఆధారంగా ఎన్నికల గుర్తుల గందరగోళానికి ముగింపు పలికింది. యుగ తులసీ ఫౌండేషన్ అభ్యర్థి శివకుమార్‌కు తిరిగి రోడ్డు రోలర్ గుర్తును కేటాయిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. అంతేగాక ఆ గుర్తును తొలగించిన రిటర్నింగ్ అధికారిపై వేటు వేసింది. వెంటనే కొత్త రిటర్నింగ్ అధికారి ఎంపిక కోసం ముగ్గురు అధికారుల పేర్లను సూచించాలంటూ ≫7



# 10 లక్షల కొత్త ఉద్యోగాలు

**రేపు రోజ్‌గార్ మేళాను ప్రారంభించనున్న ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** దేశంలో పదిలక్షలమందికి కొత్త ఉద్యోగాల్లో నియమించేందుకు ఉద్దేశించిన ప్రత్యేకప్రణాళిక రోజ్‌గార్‌మేళానుప్రధాని నరేంద్రమోడీ ఈనెల 22వ తేదీ ఉదయం11 గంటలకు విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా ప్రారంభిస్తున్నారు. కొత్తగా చేర్చుకునే 75 వేలమందికి నియామక లేఖలు కూడా అందిస్తారు. యువతీ ≫2

### 45 రోజులకే బ్రిటన్ ప్రధాని

# రాజీనామా



**ఆర్థిక సంక్షోభంలో దేశం**

**ముందే వైదొలగిన పలువురు మంత్రులు**

**మళ్లీ తెరపైకి రిషిసునాక్ పేరు**

**రేసులో మరికొందరు కూడా..**

**లండన్, అక్టోబరు 20:** బ్రిటన్‌లో మరోసారి రాజకీయ సంక్షోభం చోటుచేసుకుంది. కన్సర్వేటివ్‌పార్టీలో ప్రధాని అభ్యర్థిపై మరోసారి తీవ్రస్థాయి చర్చకు దారితీసింది. ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి కారకులయ్యారన్న విమర్శలతో ప్రస్తుత ప్రధాని లిజ్‌ట్రస్ రాజీనామా చేసారు. గతనెల ఏడవ తేదీ బ్రిటన్ ప్రధానిగా ప్రమాణ స్వీకారంచేసిన ఆమె 45 రోజులకే రాజీనామాచేయాల్సి వచ్చింది. బ్రిటన్‌చరిత్రలో అతితక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా లిజ్‌ట్రస్ రికార్డులకెక్కారు. ఇప్పటివరకూ అతితక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా జార్జ్‌కానింగ్ మాత్రమేగుర్తించబడ్డారు. ఆయన కేవలం119రోజులు మాత్రమే పనిచేసారు. ప్రధానిగా బాధ్యతలుచేపట్టిన తర్వాత జార్జ్ కానింగ్ క్షయ ≫2

# 'గ్రూప్-1' గజిబిజి!

**ప్రిలిమినరీ పరీక్షలో ప్రశ్నపత్రాల మార్పు**

**ఒక మీడియం బదులు మరొక మీడియం ప్రశ్నపత్రాలు**

**ఒక కేంద్రంలో ఉదయం పరీక్ష మధ్యాహ్నం రాశారు**

**2 కేంద్రాల్లో 7, 15, 30 నిమిషాలు అదనపు సమయం**

**బాధ్యులైన ఇన్విజిలేటర్లపై క్రమశిక్షణ చర్యలు**

**హైదరాబాద్, అక్టోబరు 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత ఆదివారం జరిగిన మొదటి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో ప్రశ్నాపత్రాల మార్పు జరిగింది. ఈ నెల 16న జరిగిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో హైదరాబాద్‌లోని కొన్ని పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఒక మీడియం ≫2

### 24నే దీపావళి

# సెలవు

**ప్రభుత్వ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** దీపావళి పండుగ ఎప్పుడు జరుపుకోవాలనేదానిపై ఎట్టకేలకు ఒక స్పష్టత వచ్చింది. ఈనెల 24వ తేదీన దీపావళి పండుగ సెలవు దినంగా గురువారం ప్రభుత్వం వెల్లడించింది. కాగా క్యాలండర్లలో ఈ నెల 25వ తేదీన దీపావళి పండుగగా పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం సైతం అదే రోజు సెలవు దినంగా వార్షిక సెలవు రోజుల క్యాలెండర్‌లో ప్రకటించింది. అయితే 25వ తేదీన సూర్యగ్రహణం ఏర్పడుతున్నందున దీపావళిని అదే రోజు జరుపుకోవడంపై సందేహాలు తలెత్తాయి. సూర్యగ్రహణం కావడంతో ఆ రోజు దీపావళి జరుపుకోకూడదంటూ పండితులు సైతం ≫2

# టిఆర్‌ఎస్‌లోకి మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్20:** బిజెపికి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ గురువారం సాయంత్రం టిఆర్‌ఎస్‌లో చేరిపోయారు. తెలంగాణ భవన్‌లో టిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు భిక్షమయ్య గౌడ్‌కు పార్టీ కండువా కప్పి టిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఒక విష సంస్కృతికి తెర తీసిందని, మునుగోడు ప్రజలను ధనమదంతో గెలవాలన్న కుటిల ప్రయత్నం చేస్తున్నదని దుయ్యబట్టారు. ఏ సంకల్పంతోనైతే ఫ్లోరోసిస్ సమస్యను, మిషన్ భగీరథతో తాగునీటి సమస్యను,సాగునీటి ప్రాజెక్టులను, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకెళ్లామో అదే సంకల్పంతో మరింత ముందుకు పోతామని తెలిపారు. ఎన్నికల్లో ప్రజాబలంతో గెలవలేక రాజ్యాంగ సంస్థలను అడ్డం పెట్టుకొని శిఖండి రాజకీయాలను చేస్తున్నదన్నారు. బిజెపి ఒక నీతి లేని పార్టీ అని, కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి కెసిఆర్ విమర్శించే అర్హత ఏ మాత్రం లేదని, ఆయన ఒక నిస్సహాయ మంత్రిఅని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద కాళేశ్వరం ≫2



# 'హరిత పుణ్యక్షేత్రం' యాదగిరిగుట్ట

## 'గ్రీన్ ప్లేస్ ఆఫ్ వర్షిప్' అవార్డు.. సింఎం కెసిఆర్ హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్20:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి 2022-25 సంవత్సరాలకుగానూ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ప్రధానం చేసే గ్రీన్ ప్లేస్ ఆఫ్ వర్షిప్' (ఆధ్యాత్మిక హరిత పుణ్యక్షేత్రం) అవార్డు లభించింది. యాదాద్రి దేవాలయానికి గ్రీన్ ప్లేస్ ఆఫ్ వర్షిప్' అవార్డు లభించడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రానికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కడం సంతోషకరమని అన్నారు. స్వయం పాలనలో తెలంగాణ దేవాలయానికి జాతీయ,అంతర్జాతీయ అవార్డులుదక్కడం భారతదేశ సాంస్కృతిక,ఆధ్యాత్మిక వారసత్వానికి దక్కిన గౌరవమని సిఎం అన్నారు. తెలంగాణ దేవాలయానికి ఆధ్యాత్మిక హరిత పుణ్యక్షేత్రం' అవార్డు రావడం, ప్రజల మనోభావాలను,మత సాంప్రదయాలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యాదగిరి గుట్ట పునర్నిర్మాణం,భారతీయ ఆధ్యాత్మిక పునరుజ్జీవన వైభవానికి నిదర్శనంగా నిలిచిందని సిఎం కెసిఆర్ తెలిపారు. యాదాద్రి ఆలయ పవిత్రతకు,ప్రాశస్త్యానికి భంగం కలగకుండా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆధునీకరణ పనులను ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ప్రశంసించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిన అపూర్వ గౌరవమని సిఎం అన్నారు. తెలంగాణ దేవాలయానికి ఆధ్మాత్మిక హరిత పుణ్య క్షేత్రం' అవార్డు రావడం,ప్రజల మనోభావాలను,మత సాంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యాదగిరి గుట్ట పునర్నిర్మాణం, భారతీయ ఆధ్యాత్మిక పునరుజ్జీవన వైభవానికి నిదర్శనంగా నిలిచిందని సిఎం కెసిఆర్ తెలిపారు. యాదాద్రి ఆలయ పవిత్రతకు,ప్రాశస్త్యానికి భంగం కలగకుండా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆధునీకరణ పనులనూ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ప్రశంసించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిన అపూర్వ గౌరవమని సిఎం అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లేలా యాదగిరి పంచ లక్ష్మీ నరసింహ స్వామి కృపాకటాక్షాలు ప్రజలపై ఉండాలని సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా ప్రార్థించారు. కాగా, 13వ శతాబ్దానికి చెందిన శ్రీ యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ దేవాలయ స్వయంభూ పవిత్రతకు భంగం వాటిల్లకుండా,స్వయం భువుని ఏ మాత్రం తాకకుండా ఆలయ ప్రాశస్త్యాన్ని కాపాడుతూ నిర్మాణం చేపట్టినందుకు ఈ అవార్డును ప్రకటించినట్లు గ్రీన్ బల్డింగ్ కౌన్సిల్ తెలిపింది. ఆలయం లోపలి వెలుపలి ప్రాంగణంలో శిలలను సంరక్షణ చేసినందుకు,ప్రత్యేక సూర్యవాహిక ద్వారా ప్రధాన ఆలయంలోకి సహజ కాంతి ప్రసారం జరిగేలా ప్రత్యేక నిర్మాణం చేసినందుకు భక్తుల రద్దీ ఉండే సమయాల్లోనూ స్వచ్ఛమైన గాలి నలుదిశలా ప్రసరించేలా వెంటిలేటర్లు,కిటీకీలు ఏర్పాటు చేసినందుకు కూడా ఈ అవార్డును ప్రకటించినట్లు పేర్కొంది.

# దీపావళి సెలవు

అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతే కాకుండా దీపావళిని 25వ తేదీన కాకుండా 24వ తేదీనే జరుపుకోవాలని సూచిస్తున్నారు. కానీ అమావస్య 24వ తేదీన సాయంత్రం 4.47 గంటల నుండి ప్రారంభమై 25వ తేదీ సాయంత్రం 4.20 గంటలకు పూర్తవుతుంది. ఈ లెక్కన 24వ తేదీన 7.20 గంటల పాటు అమావాస్య ఉండగా, 25వ తేదీనే ఎక్కువగా 16.80 గంటల పాటు కొనసాగుతుంది. ఈ నేపధ్యంలో అసలు దీపావళి పండుగ ఏ రోజు అనేది తెలియక అటు ప్రజలు, ఇటు ప్రభుత్వ ఉద్యోగులు గందరగోళంలో ఉన్నారు. దీనిపై చర్చలు సైతం మొదలు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వాటన్నింటికి చెక్ పెడుతూ ముందుగా ప్రకటించిన ఈ నెల 25వ తేదీ దీపావళి పండుగ దినాన్ని 24వ తేదీకి మార్చుచేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# కొత్త ఉద్యోగాలు

యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంతోపాటు పౌరుల సంక్షేమానికి పూచీపడాలన్న విషయంలో ప్రధాని నిరంతర నిబద్ధతను నెరవేర్చేదిశలో ఉందని ప్రధాని కార్యాలయం ప్రకటన జారీచేసింది. ప్రధాని ఆదేశాలకు అనుగుణంగా మంజూరైన ఉద్యోగాలకు ప్రతిగా ఇప్పటికే ఉన్న ఖాళీలను ఉద్యమం స్థాయిలో నింపేందుకు వివిధ ప్రభుత్వశాఖలు పనిచేస్తున్నాయి. మొత్తం 38 మంత్రిత్వశాఖల్లోని విభాగాల్లో ఇపుడు కొత్తగాచేరుతున్నారు. గ్రూప్ ఎబిగ్రూప్‌బి నాన్‌గెజిటెడ్, గ్రూప్‌సి అనేకేటగిరీల్లోఈ నియామకాలు జరుగుతున్నాయి.ఉద్యోగాలలో కేంద్ర సాయుధ దళ సిబ్బంది సబ్‌ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్, ఎల్‌డిసి, స్టెనో,పిఎ, ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్‌లు ఎంటిఎస్ తదితర విభాగాలున్నాయి. ఈ నియామకాలు యుపిఎస్‌సి, ఎస్ ఎస్‌సి, రైల్వే రిక్రూట్‌మెంట్‌బోర్డు వంటి నియామక సంస్థలతో మిషన్‌మోడ్‌లో చేపడుతున్నట్లు వ్యక్తిత్వ వికాసం మానవవనరుల పెంపువిభాగం ప్రకటించింది.

# 'గ్రూప్-1' గజిబిజి!

ప్రశ్నాపత్రాలకు బదులుగా మరొక ప్రశ్నాపత్రంను ఇచ్చారు. దీంతో ఒక పరీక్షా కేంద్రంలో ఉదయం జరగాల్సిన పరీక్ష కాస్త మధ్యాహ్నం 1 గంటల నుంచి 3.30 గంటల వరకు జరిగింది. మరో రెండు పరీక్షా కేంద్రాల్లో కొందరు అభ్యర్థులకు 7నిమిషాలు, కొందరికి 15 నిమిషాలు.. మరికొందరికి అయితే అరగంట అదనపు సమయం ఇచ్చి ప్రిలిమినరీ పరీక్షను పూర్తి చేయించారు. అయితే ఈ విషయం గురువారం పత్రికల్లో వస్తే తప్ప బయటికి రాలేదు. పరీక్ష సమయంలోనే హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తోపాటు.. పరీక్షను నిర్వహించిన తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ)కి సైతం తెలిసినప్పటికీ ఎందుకు బహిర్గతం చేయలేదనేది ఇప్పుడు అందరిని వేధిస్తున్న ప్రశ్న.

**అసలేం జరిగిందంటే..**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా 503 గ్రూప్-1 పోస్టులకు ఈ ఏడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఇందుకు సంబంధించిన ప్రిలిమినరీ పరీక్షను టీఎస్‌పీఎస్‌సీ ఈ నెల 16న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 1019 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా.. హైదరాబాద్ జిల్లాలో 106 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించింది. అందులో లాలాపేట్, శాంతినగర్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ డీఈ సేల్స్ హైస్కూల్ కోడ్ నంబర్ 16051లో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో 3 రూమ్‌ల్లోని 47 మంది అభ్యర్థులకు ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి ఇవ్వాల్సిన ప్రశ్నాపత్రాన్ని ఒక మీడియం(తెలుగు)కు బదులుగా మరొక మీడియం(తెలుగుమీడియం కాకుండా) ప్రశ్నాపత్రాలను సంబంధిత ఇన్విజిలేటర్స్ ఇచ్చినట్టు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పొరపాటును గుర్తించి వెంటనే తెలుగు మీడియంకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను అభ్యర్థులకు ఇచ్చారని తెలిపారు. వెంటనే ప్రశ్నాపత్రాలను ఇచ్చినప్పటికీ అభ్యర్థులు తమ జవాబుపత్రాలు ఇన్‌వాలీడ్ అవుతాయని చెబుతూ చాలా సేపు అభ్యర్థులు ఆందోళన చేపట్టారని తెలిపారు. ఎవరు చెప్పినప్పటికీ అభ్యర్థులు వినకపోవడంతో చివరికి జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి చెప్పడంతో వారు మధ్యాహ్నం 1 గంటల నుంచి 3.30 గంటల వరకు పరీక్షను రాశారని తెలిపారు. ఈ కేంద్రంలోనే కాకుండా అబిడ్స్‌లోని స్టాన్లీ ఇంజనీరింగ్ కాలేజీలో కూడా ఇటువంటి సమస్యతో ఇద్దరు అభ్యర్థులకు 15 నిమిషాలు.. 5 మందికి 30 నిమిషాలు అదనంగా ఇచ్చామన్నారు. అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో కూడా ఇదే సమస్యతో 15 మందికి అదనంగా 7 నిమిషాల సమయం ఇచ్చినట్టు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. అయితే ఏ పరీక్షా కేంద్రంలో కూడా మాల్ ప్రాక్టీస్ జరగలేదని తెలిపారు. పరీక్ష రాయడానికి వారి ఎంత సమయం కేటాయించాలో.. వారి కోల్పోయిన సమయం అదనంగా ఇచ్చి పరీక్షను నిర్వహించినట్టు తెలిపారు. పొరపాటు చేసిన ఇన్విలేటర్లపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్టు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

**తప్పు ఎక్కడ జరిగింది..**

రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు ముందు ఈ నెల 12న టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్, కార్యదర్శి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీఎస్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో పరీక్షల నిర్వహణలోన ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణ కంటే ముందుగానే ఆయా పరీక్షా కేంద్రానికి ఎన్ని ప్రశ్నాపత్రాలు అవసరం ఉంటాయి.. ఏ మీడియం ప్రశ్నాపత్రాలు ఎన్ని అనేది సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ చూసుకోవాల్సి ఉంటుంది. వారికి సంబంధిత మీడియం ప్రశ్నాపత్రాలు వచ్చాయో లేదో చెక్ చేసుకోవాలి. ప్రశ్నాపత్రాలు తక్కువగా ఉంటే టీఎస్‌పీఎస్‌సీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ముందుగానే మార్చుకోవల్సి ఉంటుంది. అటువంటి ప్రక్రియ ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ విషయంలో ఎందుకు జరగలేదనేది ప్రశ్న. ఒకవేళ జరిగినా పరీక్షా కేంద్రంలో మార్చుకోవచ్చని అనుకున్నారా? అయితే ప్రతి పరీక్షా కేంద్రంలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కంటే అదనంగా 20కి మించి అదనపు ప్రశ్నాపత్రాలు ఇవ్వరు. కానీ ఇక్కడ ఒక పరీక్షా కేంద్రంలో అదనంగా 47 మందికి ప్రశ్నాపత్రాలు ఇవ్వాలంటే సంబంధిత జిల్లా ఉన్నతాధికారి ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా ఇవ్వాలంటే ప్రశ్నాపత్రాలను సంబంధిత కేంద్రానికి చేరవేయడానికి కనీసం అరగంటకు తగ్గకుండా సమయం పట్టే అవకాశం ఉంటుంది. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ప్రకటనలో మూడు రూమ్‌లకు చెందిన ఇన్విజిలేటర్స్ పొరపాటు చేశారని వెంటనే గుర్తించారని తెలిపారు. అలా చేయడానికి వారి దగ్గర ప్రశ్నాపత్రాలు ఎక్కడి నుంచి వచ్చాయి అనేది కూడా తెలియాలి. ఇలాంటి ప్రశ్నలకు సమాధానం తెలియాల్సి ఉంది.

**జుగూ గ్రూప్-2లో వైట్‌నర్ సమస్య..**

గతంలో గ్రూప్-2 పరీక్ష జరిగిన సమయంలో పరీక్షకు హాజరైన అభ్యర్థులు హాల్ టికెట్ నంబర్ వేయడంలో పొరపాటు చేశారని వారికి వైట్‌నర్‌తో సరిచేసుకోవడానికి సంబంధిత పరీక్షా కేంద్రాల సీఎస్‌లు అనుమతి ఇచ్చారు. దీనిపై ఇతర అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. అలా కోర్టు కేసు కావడంతో ఫలితాల ప్రకటనకే సమయం పట్టింది. ఆ తరువాత ఫలితాల ప్రకటన.. ఉద్యోగాల భర్తీ పూర్తయింది. మరీ ఇప్పుడు కూడా అలాగే సమస్య తలెత్తే అవకాశం ఉంటుందా? అని అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

**ఎంక్వైరీకి ఆదేశించిన టీఎస్‌పీఎస్‌సీ!**

హైదరాబాద్‌లోని కొన్ని పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై పత్రికల్లో వచ్చిన వార్తలపై సమగ్ర విచారణను చేపట్టాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) భావిస్తున్నట్టు తెలిసింది. నివేదిక వచ్చిన అనంతరం ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది నిర్ణయిస్తామని కమిషన్ ఉన్నతాధికారి తెలిపారు.



గుజరాత్‌లోని కేవడియాలో గురువారం ప్రధాని మోడీతో భేటీ అయిన ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అంటోనియో గుటెరెస్

# 45 రోజులకే బ్రిటన్ ప్రధాని రాజీనామా

వ్యాధిబారిన పడి మృతిచెందారు. ఆయనకంటే తక్కువకాలం ఇపుడు లిజ్‌ట్రస్ ప్రధానిగా 45 రోజులు మాత్రమే పనిచేసారు. పార్టీగేట్ కుంభకోణంతో ప్రధాని పదవినుంచి బోరిస్‌జాన్సన్ వైదొలిగారు. అనంతరం కొత్తప్రధాని ఎంపికకోసం కన్సర్వేటివ్‌పార్టీలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రిషి సునక్‌పై లిజ్‌ట్రస్ విజయం సాధించారు. అనేక సవాళ్ల యుకెప్రజల అచంచల విశ్వాసంమధ్య యుకెప్రధానిగా ట్రస్ బాధ్యతలుచేపట్టారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆమె సారథ్యంలోని ప్రభుత్వం బడ్జెట్‌ప్రవేశపెట్టింది. లిజ్‌ట్రస్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇటీవలప్రవేశపెట్టిన బడ్జెట్‌కారణంగానే ట్రస్ తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. రెండురోజుల క్రితమే లిజ్‌ట్రస్ స్పందిస్తూ పెద్ద తప్పు జరిగిపోయిందని, ఆ తప్పు చాలా దూరం వెళ్లిందనికూడా ఆమె విచారం వ్యక్తంచేసారు. జరిగిన పొరపాట్లకు క్షమించండి ఆర్థికంగా తీసుకున్న నిర్ణయాలు కొన్ని బెడిసి కొట్టాయని, ఆపరిణామాలు అతివేగంగా చాలాదూరం వెళ్లాయని, అందుకు నేనే బాధ్యత తీసుకుంటున్నానని చెప్పారు. అందుకు కొంత సమయం ఇస్తే అన్నీ చక్కబెడతానని చెప్పారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ట్రస్‌ను ఎంపికచేసి తప్పుచేసామన్న భావనకు కన్సర్వేటివ్‌పార్టీ నాయకత్వం వచ్చేసింది. అవిశ్వాసం ద్వారా ఆమెను గద్దెదించేందుకు సుమారు వందమందికిపైగా ఆపార్టీ ఎంపిలే కసరత్తులుచేస్తున్నారన్న వార్తలు కూడా లిజ్‌ట్రస్‌పై ఒత్తిడినిపెంచాయి. అలాంటివాటికి అవకాశం ఇవ్వకుండానే ఇపుడు ట్రస్ రాజీనామాచేసారు. బడ్జెట్‌తర్వాత ఊహించిన పరిణామాలతో ఆర్థికమంత్రి క్వాసీ క్వార్టెంగ్‌ను తప్పించి ఆర్థిక మంత్రిగా జెరెమీ హంట్‌ను నియమించారు. దీనితో కన్సర్వేటివ్‌పార్టీలో 62శాతంమంది నేతలు తాము సరైన అభ్యర్థిని ఎన్నుకోలేదన్న భావనకు వచ్చినట్లు ఒక సర్వేలో తేలింది.

**కొంపముంచిన మినీ బడ్జెట్**

రాజీనామాకు ఇటీవల ప్రవేశపెట్టినమినీ బడ్జెట్‌కారణమయింది. అంతేకాకుండా తన ఆర్థిక ప్రణాళికల్లో సామాన్యులతోపాటు సంపన్నులకు కూడా పన్నుల్లో కోతను అన్వయింపచేయడం విమర్శలకు తావిచ్చింది. దీనివల్ల ప్రభుత్వానికి వ్యయసంక్షోభం పెరుగుతుందని సొంతపార్టీనుంచే విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఇంధన ధరల కట్టడికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేకపోవడం వంటివి ఆమె రాజీనామావరకూ తీసుకువచ్చాయి. డాలరుతోపోలిస్తే పౌండ్ కనిష్టస్థాయికి పడిపోయింది మార్కెట్లు కనీవినీ ఎరుగని నష్టాలుమూటగట్టుకున్నాయి. ద్రవ్యోల్బణం 10.1శాతానికి పెరిగిందన్న విమర్శలు కూడా లిజ్‌ట్రస్‌ను తాకాయి. ఈపరిణామాలనేపథ్యంలో ఆమె తప్పు జరిగిందని పశ్చాత్తాపం వ్యక్తంచేసినా పార్లమెంటు సభ్యులనుంచి నిరసనలే ఎదురయ్యాయి. ఎంపిల ప్రశ్నలకు జవాబిచ్చేందుకు పార్లమెంటుకు వచ్చిన లిజ్‌ట్రస్‌కు రాజీనామా చేయాలంటూ నిరసన నినాదాలు ఎదురయ్యాయి. ప్రతిపక్ష లేబర్‌పార్టీ నేత కెయిర్ స్టార్మెర్ అయితే అమె ఇంకా పదవిలో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. ఎదురొడ్డిపోరాడే నాయకురాలినని, కఠిన నిర్ణయాలు తీసుకోడానికి తానెప్పుడూ సిద్ధమేనని బరినుంచి పారిపోయే పిరికిదాన్ని కాదని ఆమె సమాధానం ఇచ్చిన 24 గంటలకే రాజీనామాచేసారు.

**బ్రిటన్‌రాజుకు రాజీనామా లేఖ**


తన రాజీనామా లేఖను బ్రిటన్‌రాజు ఛార్లెస్‌కు పంపించామని, రాజీనామాకు దారితీసి అంశాలు కూడా లేఖలో వివరించినట్లు లిజ్‌ట్రస్ తెలిపారు. ఆర్థికవ్యవస్థ మరింత గందరగోళానికి గురైన స్థితిలో ఇద్దరు మంత్రులు వైదొలిగారు. హోంమంత్రి, ఆర్థికమంత్రులిద్దరూ రాజీనామాలుచేసారు. మరోపక్క బ్రిటన్‌లో మాంద్యంపరిస్థితులు తీవ్రతరం అవుతున్నాయి. తదుపరి ప్రధాని ఎన్నికయ్యేంతవరకూ మాత్రమే తాను పదవిలో ఉంటానని లిజ్‌ట్రస్ స్పష్టంచేసారు. తీవ్ర ఆర్థిక, అంతర్జాతీయ అస్థిరత కొనసాగుతున్న సమయంలో తానుప్రధానిపదవిని చేపట్టానని, ఉక్రెయిన్‌పై పుతిన్‌యుద్ధం, యూరప్‌తోపాటుబ్రిటన్‌కు ముప్పుగా మారిందని, ఈపరిస్థితి దేశ ఆర్థికపరిస్థితిని మరింత క్షీణింపచేసిందని లిజ్‌ట్రస్ వెల్లడించారు.

**రిషిసునక్‌కు మళ్లీ ఛాన్స్**

బ్రిటన్‌ప్రధానిరేసులో ముందునుంచి వినిపించిన రిషిసునక్ పేరు మళ్లీ ఇపుడు తెరపైకి వచ్చింది. లిజ్‌ట్రస్‌తో పోటీపడిన రిషిసునక్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. బోరిస్‌జాన్సన్‌రాజీనామా తర్వాత దశలవారీగా జరిగిన ప్రధాని ఎంపిక ప్రక్రియలో అన్నింటా విజయం సాధిస్తూ వచ్చిన రిషిసునక్ చివరి దశలో లిజ్‌ట్రస్‌పైచేయి సాధించి ప్రధాని పదవికి ఎంపికయ్యారు. ఇపుడు మళ్లీ రిషిసునక్‌పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇపుడు రిషిసునక్‌తోపాటు బెన్ వాలెస్, పెన్నీ మోర్డాంట్‌పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒక్కొక్కరిపైనా ఒక్కోరకమైన ఆరోపణలున్నాయి. రిషిసునక్‌ను నాయకునిగా ఎన్నుకుంటే పార్టీ చీలిపోతుందని కొందరు హెచ్చరిస్తు బోరిస్‌జాన్సన్ రాజీనామాకు ఆయనే కారణమని కొంతమంది ఎంపిల వాదనగా ఉంది. ఆర్థికవ్యవస్థను నడిపించే సత్తా పెన్నీకి లేదని కొందరు చెపుతుంటే బెన్‌వాలెస్ ఇప్పటికిప్పుడు లిజ్‌ట్రస్ దిగిపోవడాన్ని కూడకోరుకోవడంలేదు ప్రస్తుతం స్థిరత్వంపై దృష్టిపెట్టాలని, ప్రధానికి మరికొంత సమయం ఇవ్వాలని ఆయనభావించారు. ఇక మొత్తంగాచూస్తే రిషిసునక్, పెన్నీ మోర్డాంట్‌లమధ్యనే ప్రధానపోటీ ఉంది. వందమంది ఎంపిలున్న టోరీపార్టీలోమెజార్టీ ఎంపిలు రిషివైపే మొగ్గుచూపిస్తున్నారు.

# టిఆర్ఎస్‌లోకి మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

ప్రాజెక్టు కట్టింది కెసిఆర్ అయితే కిషన్‌రెడ్డి సీతాఫల్మండీలో నాలుగు లిఫ్టులను కేంద్రం నుంచి తెచ్చారని తెలిపారు. కిషన్ రెడ్డికి కనీసం రాసిచ్చిన స్క్రిప్ట్ కూడా చదివే తెలివి లేదని,ధైర్యంగా కరోనా వ్యాక్సిన్‌ను కనిపెట్టిన ప్రధాని అన్న అమయాకుడు కిషన్‌రెడ్డి అని విమర్శించారు. 2016లో జేపీ నడ్డా మర్రిగూడలో పెదతామన్న కరోనా రీసెర్చ్ సెంటర్, హాస్పిటల్ సంగతి ఏమైందో చెప్పాలని ప్రశించారు.



గురువారం తెలంగాణ భవన్‌లో బిక్షమయ్య గౌడ్‌కు పార్టీ కండువా కప్పి టిఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కెటిఆర్

కేంద్ర రాజ్యాంగ సంస్థలన్నీ బిజెపి చేతిలో కీలు బొమ్మలుగా మారాయని, ఇవన్నీ కూడా బిజెపికి అనుబంధ సంఘాలుగా పేర్లు మార్చుకుంటే మంచిగా ఉంటుందన్నారు. కోమటిరెడ్డి సోదరులు చేస్తుంది కోవర్ట్ రాజకీయం కాదా బిజెపి కాంగ్రెస్‌లు కలిపి కుట్ర చేస్తుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రజలను తమ అబద్దాలు అసత్యాలతో లోబర్చుకొని గెలుస్తామంటే ప్రజలు అమాయకులు కాదని, కర్ణాటక,గుజరాత్‌లో రూ. 3000 వృద్దాప్య ఫించన్లు ఇవ్వనిది తెలంగాణలోఎక్కడి నుంచి ఇస్తారన్నారు. రాజకీయాల్లో హత్యలుండవు, ఆత్మహత్యలు ఉంటాయన్న సామెతను బూర నర్సయ్యగౌడ్ నిజం చేస్తున్నారని, ఆయన గ్రహచారాం బాగా లేదని,అందుకనే పార్టీ మారారన్నారు. మునుగోడులో ఉన్న ఓటర్లలో 99.15 శాతం మందికి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది జరుగుతున్నదన్నారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని బిజెపి అడ్డుకుంటుందన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాకను బిజెపి నేతలే సహించడం లేదని ఎద్దేవా చేశారు. బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ డబ్బులతోనే రాజకీయం చేయొచ్చని నల్లగొండ రాజకీయాలను భ్రష్టు పట్టించారన్నారు.

## వారం - వర్జ్యం

21-10-2022 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
ఏకాదశి మ.02-38; మఖ ఉ.10-59
వర్జ్యం రా.07-32 ల 09-14
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** సాహితీ మిత్రులను కలుస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**వృషభం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆకస్మిక ప్రయాణ సూచన.

**సింహం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**కన్య:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్య చర్చలు వాయిదా వేస్తారు.

**తుల:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**వృశ్చికం:** వివాదాలు సమసిపోతాయి. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**ధనుస్సు:** వ్యాపారులకు బాగుంటుంది. కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం:** సమయస్ఫూర్తితో వ్యవహరించి అందరి మెప్పు పొందుతారు. ధన లాభం.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం. ధన ప్రాప్తి.

**మీనం:** చిరకాల కోరిక తీరుతుంది. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 83

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 20:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 83 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,39,412 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 8725 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,44,188 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,752 మంది కోలుకోగా (99.44శాతం) గురువారం 84 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 549కు చేరింది.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:20/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 473251
2nd Prize Rs.7000/- 49872
3rd Prize Rs.3500/-
03661 04720 21518 24835 29686
30755 40360 85579 92204 96862
4th Prize Rs.200/-
0275 1560 2454 2754 3260 3553 5198
6379 7235 9286
5th Prize Rs.100/-
0776 1159 1888 3187 3245 3391 5565
5659 5685 7419
6th Prize Rs.50/-
0046 1164 3083 4476 5602 7545 9004
0162 1386 3091 4514 5715 7593 9144
0171 1460 3112 4571 5897 7713 9225
0174 1477 3142 4582 5908 7957 9232
0235 1723 3323 4630 6295 7966 9344
0291 1788 3510 4696 6357 8317 9392
0549 1946 3641 4784 6528 8380 9562
0573 1950 3673 4819 6574 8443 9739
0587 2056 3701 4829 6692 8669 9879
0686 2095 3727 4961 6695 8681 9881
0701 2129 3850 5197 6782 8789
0759 2212 3930 5211 6963 8813
0786 2526 3931 5373 7001 8927
1091 2957 4059 5474 7029 8968
1144 3041 4458 5586 7179 8979

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 316238
2nd Prize Rs.7000/- 35622
3rd Prize Rs.3500/-
04600 19255 24215 24711 25431
55612 64653 73733 75507 97334
4th Prize Rs.200/-
2650 2656 3056 5554 6609 6894 7879
8392 9011 9585
5th Prize Rs.100/-
0074 0849 2761 3471 4590 5133 5981
6247 6273 7885
6th Prize Rs.50/-
0152 1575 3048 4660 6163 7747 9273
0164 1638 3074 5043 6441 7799 9310
0409 1852 3195 5084 6458 7830 9414
0447 2086 3217 5175 6483 8157 9430
0632 2090 3297 5271 6696 8218 9543
0806 2340 3300 5362 6791 8239 9686
0870 2344 3454 5377 6834 8270 9795
0882 2363 3460 5461 6852 8371 9913
0909 2392 3551 5521 6880 8564 9924
1021 2398 3581 5536 6976 8640 9946
1037 2411 4063 5604 7202 8710
1260 2586 4344 5804 7330 8882
1339 2622 4390 5889 7555 8968
1379 2767 4507 5891 7577 9200
1428 3008 4555 6155 7707 9207

**ROSA DEER PLATINUM THURSDAY**
DrawDate on:20/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 953714
2nd Prize Rs.7000/- 23511
3rd Prize Rs.3500/-
25859 32943 48735 51648 55106
73663 77832 85779 87609 96082
4th Prize Rs.200/-
0663 1691 3052 3360 7474 7831 8577
8894 9119 9399
5th Prize Rs.100/-
0198 0837 1171 1921 2975 4865 5183
6085 8001 8845
6th Prize Rs.50/-
0031 1474 3522 5064 6489 7666 9323
0055 1496 3681 5173 6508 7700 9325
0133 1721 3688 5196 6526 7952 9403
0221 2055 3733 5244 6609 8005 9555
0226 2078 3831 5299 6679 8066 9587
0400 2131 3940 5307 6700 8208 9600
0695 2437 3985 5676 6905 8234 9672
0713 2563 4033 5754 6911 8316 9772
0799 2677 4209 5990 6922 8397 9787
0959 2888 4242 6203 6976 8647 9847
1014 2967 4462 6318 7006 8709
1055 2995 4489 6333 7162 8967
1062 3057 4535 6379 7196 9027
1332 3278 4569 6389 7256 9047
1351 3352 4691 6475 7528 9316

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 265186
2nd Prize Rs.7000/- 78776
3rd Prize Rs.3500/-
14312 16097 16612 16956 38481
48107 56266 72471 86164 96433
4th Prize Rs.200/-
0506 0942 0999 1030 5554 6083 6410
7249 8116 8929
5th Prize Rs.100/-
0239 0981 1223 1574 3445 5058 7487
7629 7857 8744
6th Prize Rs.50/-
0001 2311 4099 5146 6419 7296 8424
0135 2433 4109 5172 6439 7354 8575
0423 2719 4263 5174 6549 7421 8763
0568 2825 4304 5434 6585 7425 8782
0915 2842 4376 5540 6628 7615 9112
0933 2997 4468 5551 6768 7644 9315
0973 3050 4532 5702 6818 7739 9480
1077 3183 4548 5764 6820 7749 9562
1536 3246 4705 5953 6837 7798 9672
1673 3439 4715 6014 6858 7860 9795
1894 3593 4752 6091 6892 7923
2046 3619 4786 6134 6908 7948
2138 3760 4835 6284 7020 8207
2150 3860 4964 6324 7028 8219
2295 3966 4995 6415 7247 8421

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:20/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 526327
2nd Prize Rs.7000/- 05320
3rd Prize Rs.3500/-
11460 12720 14916 21533 39508
53671 53902 57925 76204 78991
4th Prize Rs.200/-
2843 3256 4105 4365 4747 4898 6577
6781 7165 7921
5th Prize Rs.100/-
0187 0943 1043 1491 1512 4283 4462
5546 6051 8425
6th Prize Rs.50/-
0027 1535 2839 4376 5716 7576 8760
0043 1561 2939 4523 6063 7649 8829
0193 1666 3038 4619 6147 7664 9183
0443 1729 3241 4639 6226 7714 9260
0457 1840 3263 4816 6247 7735 9299
0793 1898 3313 4829 6352 7923 9487
1028 1917 3321 4889 6406 8016 9494
1093 1954 3326 4925 6411 8239 9673
1150 2128 3330 4953 6663 8310 9807
1236 2303 3384 4955 6796 8313 9918
1267 2352 3407 5032 6839 8368
1359 2367 3451 5141 6871 8427
1363 2447 3473 5181 6900 8499
1500 2460 3698 5216 7001 8530
1526 2657 4205 5323 7151 8746

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 186759
2nd Prize Rs.7000/- 71429
3rd Prize Rs.3500/-
06846 11045 12349 18641 44473
68416 70992 79111 80694 80917
4th Prize Rs.200/-
0157 0361 1011 1593 2557 5835 6688
8045 9017 9768
5th Prize Rs.100/-
2694 2716 3167 3491 4401 4482 5655
5708 7528 9286
6th Prize Rs.50/-
0130 1713 2851 4207 5714 7204 9136
0385 1885 2950 4208 5915 7250 9185
0640 1892 3034 4647 5916 7803 9682
0659 1933 3085 4721 6048 8027 9687
0676 2004 3134 4749 6129 8058 9734
0706 2124 3502 4758 6310 8071 9801
0759 2161 3581 4793 6378 8258 9818
0861 2227 3593 4902 6516 8285 9844
0907 2277 3603 4924 6784 8414 9876
0943 2410 3621 5040 6795 8595 9992
0965 2421 3749 5165 6967 8736
0967 2454 3943 5296 7001 8872
1046 2653 3985 5605 7094 8923
1195 2840 4060 5693 7144 8955
1325 2847 4166 5701 7181 9020

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:20/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 461718
2nd Prize Rs.7000/- 92035
3rd Prize Rs.3500/-
13120 19414 23766 26614 41007
45040 51618 56407 73780 87586
4th Prize Rs.200/-
1364 1731 2697 3107 3377 4788 5039
6294 7187 7807
5th Prize Rs.100/-
0555 3582 3962 4028 4969 5499 5791
6064 8363 9195
6th Prize Rs.50/-
0159 1501 2597 4472 5757 7035 8687
0394 1509 2699 4609 5765 7053 8697
0424 1541 2837 4696 5785 7132 8992
0664 1689 2898 4756 6003 7144 9145
0682 1715 2927 5224 6041 7189 9350
0774 1805 2964 5233 6099 7300 9373
0909 1911 3181 5244 6137 7360 9448
0928 1963 3233 5250 6220 7381 9629
0982 2024 3559 5291 6227 7466 9781
1144 2051 3899 5297 6252 7723 9826
1248 2064 4090 5325 6634 7962
1265 2174 4310 5337 6637 8110
1272 2339 4382 5492 6641 8296
1309 2377 4383 5605 6673 8635
1326 2538 4393 5657 6784 8686

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 558634
2nd Prize Rs.7000/- 18702
3rd Prize Rs.3500/-
06888 17454 40618 47544 59549
75471 82596 85040 87134 99033
4th Prize Rs.200/-
0531 1594 1687 2890 2899 3726 4277
7263 7360 9209
5th Prize Rs.100/-
1082 2436 2769 3111 3969 6803 7067
7209 7498 7661
6th Prize Rs.50/-
0123 1928 3838 5250 6579 8109 9233
0490 2079 4038 5302 6607 8169 9287
0642 2096 4264 5382 6810 8327 9374
0808 2179 4336 5529 6857 8337 9414
0827 2264 4364 5707 6893 8407 9459
1040 2411 4441 5743 6971 8421 9544
1296 2716 4542 5790 6982 8541 9573
1422 3003 4702 6194 7195 8653 9637
1478 3078 4751 6198 7237 8770 9847
1499 3079 4801 6224 7274 8774 9958
1540 3203 5031 6236 7286 8820
1678 3276 5109 6359 7441 8961
1767 3331 5115 6382 7700 9056
1892 3667 5190 6507 7976 9096
1921 3721 5222 6515 7988 9168

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:20/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 764809
2nd Prize Rs.7000/- 43924
3rd Prize Rs.3500/-
01010 01554 25919 32562 45600
51266 61558 83174 86157 87266
4th Prize Rs.200/-
0342 1540 2009 4040 4368 4984 6175
6704 7028 9578
5th Prize Rs.100/-
0840 1116 2831 4076 4453 4493 7003
8608 8903 9503
6th Prize Rs.50/-
0011 1810 2885 4050 5244 6779 8464
0023 1870 2903 4077 5388 6842 8541
0037 1933 2996 4140 5500 6844 9069
0093 1964 3040 4205 5750 6885 9197
0149 2039 3115 4438 5798 7075 9351
0289 2082 3246 4466 5911 7101 9404
0544 2176 3297 4698 6008 7428 9508
0577 2254 3383 4830 6022 7546 9602
0673 2286 3408 4877 6189 7800 9611
0720 2310 3461 4889 6356 7827 9707
0922 2522 3506 4891 6492 7847
1005 2576 3852 4978 6558 7980
1155 2672 3896 5149 6573 7992
1450 2708 3920 5164 6589 7995
1695 2781 3983 5218 6738 8238

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 942211
2nd Prize Rs.7000/- 56473
3rd Prize Rs.3500/-
07426 15752 21829 44733 51627
54287 75661 83165 84789 86462
4th Prize Rs.200/-
1180 1702 1858 2303 4960 7019 7354
7659 7979 9971
5th Prize Rs.100/-
1428 1514 1828 1975 2438 3437 4081
6025 8385 9345
6th Prize Rs.50/-
0029 1386 3192 4376 5946 7457 9102
0078 1558 3302 4438 6127 7674 9176
0224 1664 3316 4456 6138 7782 9362
0256 1689 3328 4469 6157 7817 9444
0311 1852 3349 4470 6182 7900 9494
0335 2001 3426 4569 6694 8009 9514
0404 2156 3467 4656 6780 8016 9536
0410 2194 3531 4705 6830 8259 9763
0423 2264 3607 4773 6980 8281 9802
0647 2531 3778 4774 7103 8313 9954
0664 2644 3915 4781 7308 8364
0914 2683 3958 5173 7331 8466
1184 2689 4105 5267 7351 8486
1194 2736 4216 5272 7356 8657
1372 2866 4246 5799 7444 8925

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:20/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 929905
2nd Prize Rs.7000/- 75823
3rd Prize Rs.3500/-
18130 29260 31705 42686 53406
53721 64309 75416 86523 97765
4th Prize Rs.200/-
0494 1181 1919 1978 4403 5019 5379
5835 7219 9948
5th Prize Rs.100/-
0039 1525 2945 3675 3793 4234 4490
6967 7204 8997
6th Prize Rs.50/-
0031 1207 3268 4515 5957 7164 8661
0077 1621 3380 4543 5995 7352 8668
0112 1809 3400 4593 6045 7428 8776
0316 1822 3418 4623 6046 7489 9190
0384 1882 3433 4644 6084 7509 9191
0487 1895 3599 4741 6166 7518 9213
0538 2015 3689 4747 6278 7662 9240
0594 2147 3909 5080 6346 7669 9253
0681 2347 4054 5182 6405 7700 9597
0751 2636 4105 5252 6439 7871 9777
0838 2684 4106 5693 6542 7877
0853 2741 4116 5742 6575 8067
1020 2975 4174 5785 6715 8137
1132 3121 4275 5801 6903 8308
1172 3130 4431 5892 6927 8493

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 728725
2nd Prize Rs.7000/- 85902
3rd Prize Rs.3500/-
17554 28431 39107 39678 41562
52722 63832 74417 85210 96637
4th Prize Rs.200/-
1907 2123 3291 3551 4515 4804 6472
7908 8346 8651
5th Prize Rs.100/-
0742 0797 1076 1827 3904 4002 4696
5380 5452 5657
6th Prize Rs.50/-
0066 1269 2552 4052 5652 7449 9105
0092 1288 2612 4148 5757 7506 9270
0097 1476 2746 4256 5993 7579 9333
0174 1507 2766 4337 6024 7708 9470
0512 1519 2771 4385 6109 7943 9531
0600 1560 2893 4394 6215 8096 9687
0603 1671 2908 5050 6260 8233 9830
0776 1754 2911 5155 6380 8544 9837
0811 1811 3264 5241 6422 8644 9872
0816 1959 3267 5257 6662 8658 9945
0848 2105 3468 5353 6671 8667
0980 2168 3582 5397 6846 8746
0989 2400 3694 5473 6900 8812
1005 2514 3846 5478 7306 8908
1161 2526 3942 5628 7349 9082

# బిజెపి ఉద్యమకారుల పార్టీ.. టిఆర్ఎస్ ద్రోహుల పార్టీ

- ప్రగతిభవన్‌లోకి రావాలంటే వీసా కావాలా?
- డబ్బా కొట్టుకోవడంలో కెసిఆర్ ఫస్ట్
- మాజీ ఎంపి, బిజెపి నేత బూర నర్సయ్యగౌడ్



**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** బిజెపి ఉద్యమకారుల పార్టీ అయిందని, కానీ టిఆర్ఎసన ఉద్యమ ద్రోహుల పార్టీగా మారిందని మాజీ ఎంపి, బిజెపి నేత బూరనర్సయ్యగౌడ్ ధ్వజమెత్తారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపిలో చేరిన తరువాత గురువారం ఉదయం నగరానికి వచ్చారు. ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకోగానే ఎయిర్‌పోర్టులో బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు మీడియా సమావేశంలో బూరనర్సయ్యగౌడ్ మాట్లాడారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్‌తో పాటు వివేక్ వెంకటస్వామి, స్వామిగౌడ్ వంటి ఉద్యమకారులంతా బిజెపిలోకి వచ్చారన్నారు. కెసిఆర్‌ది నిరంకుశ పాలనఅన్నారు. టిఆర్ఎస్‌లో ప్రజాస్వామ్యం లేదని, వ్యక్తిస్వామ్యం మాత్రమే ఉందన్నారు. సిఎం కెసిఆర్ అంటే బానిసత్వం అనుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఎప్పుడు బానిసలుకారని అభిమానాన్ని బానిసత్వం అనుకుంటే పొరపడినట్లే అని చెప్పారు. కెసిఆర్‌కు ఓట్లు, సీట్లు, నోట్లే కావాలని ఈ విషయాన్ని కొండా లక్ష్మణ్‌బాపూజీ చెప్పారన్నారు. వైద్య వృత్తి నుంచి తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమ కారుడిని అయ్యానన్నారు. భువనగిరి ఎంపిగా ఎన్నికై కేంద్రం సహకారంతో నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఒక్కో ఎమ్మెల్యేకు బూతుకు రెండు కోట్ల రూపాయల ఖర్చు పెట్టాల్సిన దుస్థితి వచ్చింద న్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలను సైతం సిఎం బ్లాక్‌మెయిల్ చేస్తున్నా రన్నారు.

మంత్రి మల్లారెడ్డి స్కిల్‌స్మితలా తయారదయ్యాడన్నారు. తెలంగాణ వచ్చిన తరువాతే నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ పోయిందంటూ టిఆర్ఎస్ నేతలు డబ్బా కొట్టుకుంటున్నారన్నారు. మరి ఫ్లోరైడ్ అంతమైతే ఫ్లోరోసిస్ రీసెర్చ్ సెంటర్ ఎందుకని ప్రశ్నించారు. మిషన్ భగీరథతతో ఫ్లోరైడ్ అంతం అయినట్లుగా టిఆర్ఎస్ నేతలు సొల్లు కబుర్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లో తక్కువ ఖర్చుతో ఫ్లోరైడ్‌ను నిర్మూలించారని, దీనిపై టిఆర్ఎస్ మంత్రులు చర్చకు రావాలని సవాల్ విసిరారు. తక్కువ ఖర్చులతో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏదీ చేయదని, మనమంతా మెఘా ప్రాజెక్టులే కదా అని ఎద్దేవా చేశారు.

మునుగోడు ఉపఎన్నికల్లో బిజెపిదే విజయమని బూరనర్సయ్యగౌడ్ అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో భూ నిర్వాసితులకు ఆరు సంవత్సరాలుగా కెసిఆర్ గొసపెట్టారని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నిక వస్తుందనే భూ నిర్వాసితులు కెసిఆర్‌కు గుర్తుకు వచ్చారన్నారు. గతంలో గట్టుప్పల్ మండలం కావాలని నిరాహార దీక్ష చేసిన పట్టించుకోలేదన్నారు. కానీ ఉప ఎన్నిక వస్తుందనే గట్టు ఉప్పల్‌ను మండలం చేశారని చెప్పారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే గట్టుప్పల్ మండలం అయిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సిఎంలను ఈజీగా కలిసేవారిని కానీ, ఇప్పుడు ప్రగతిభవన్‌లోకి వెళ్లాలంటే వీసా కావాలా ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార దుర్వినియోగం చేసినా బిజెపిదే విజయమని బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మునుగోడు కాదు వచ్చే ఎన్నికల్లోనూ బిజెపిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్‌కు సహకరిస్తున్న పోలీసులు, అధికారులు తరువాత జైలుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. మునుగోడు ఉప ఎన్నిక తరువాత బిజెపిల్లోకి వరదల్లా చేరికలు ఉంటాయన్నారు. బిజెపిలో పోస్టర్ అంటించే బాయ్ ప్రధాని కాగలడని అన్నారు. ఆఫీసు అటెండర్ కేంద్ర మంత్రి కాగలడని అన్నారు. ఈ ఎన్నికల తరువాత తెలంగాణ రాజకీయ రాజసూయ యాగం నిర్వహిస్తామన్నారు. ఇంటింటికి వెళ్లి బిజెపి, టిఆర్ఎస్‌కు తేడాను వివరిస్తామన్నారు.

## నేటి నుంచి ఎంసెట్ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్

### 23 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎంసెట్-2022 ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ నేటి(శుక్రవారం) నుంచి ప్రారంభం కానుంది. 22న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపట్టనున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ గురువారం పేర్కొన్నారు. నేడు స్లాట్ బుక్ చేసుకోవాలి.. 22న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. 23 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 26న ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపును చేపడతారు. 26 నుంచి 28 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయడానికి అవకాశమిచ్చారు.

## బకాయి నిధులు విడుదల చేయించండి

### కేంద్రమంత్రిని కోరిన ఏపి మంత్రి బుగ్గన



**తిరుమల,అక్టోబరు 20ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని గురువారం ఉదయం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో బాటు రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి కూడా దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారి సేవలో పాల్గొని ఆశీస్సులందుకు న్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలో కేంద్ర ఆర్థికమంత్రికి గుర్తు చేశారు. ఏపికి చాలా బకాయిలు ఉన్నాయని, త్వరలో ఆ నిధులు విడుదల అయ్యేలా చూడాలని బుగ్గన కోరారు. ఆమె కూడా సానుకూలంగానే స్పందించినట్లు తెలిపారు. శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రమంత్రి బుగ్గనకు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బా రెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అసౌకర్యం కలగకుండా భక్తుల లగేజీ చేరవేత

**తిరుమల,అక్టోబరు 20ప్రభాత వార్త ప్రతినిధి:** దేశంలోని పలు ప్రాంతాల నుంచి తిరుమల, తిరుపతికి చేరుకుని, కాలినడకన వచ్చే భక్తుల లగేజీని సేకరించి, తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా లగేజీలను సకాలంలో చేరవేయాల న్నారు. తిరుపతి అలిపిరివద్ద భక్తుల లగేజీ కౌంట ర్లను గురువారం మధ్యాహ్నం ఛైర్మన్ సుబ్బారెడ్డి తనిఖీ చేశారు. ఇక్కడ కౌంటర్లలో సిబ్బంది లగేజీలను తీసుకునే విధానం, వాహనాల్లో తిరుమలకు తరలించడం, అక్కడ సకాలంలో భక్తులకు అంద జేయడంపై ఛైర్మన్ సుబ్బారెడ్డి ఆరా తీశారు.

## అన్నప్రసాదం ట్రస్టుకు విరాళం

**తిరుమల,అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవ దేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వస్తున్న భక్తులకు లేదు అనకుండా అక్షయపాత్రలా రుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్న ప్రసాద ట్రస్ట్‌కు దాతలు విరాళాలిస్తున్నారు. గురు వారం ఉదయం ప్రకాశం జిల్లా అనగర్లపూడికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు సిపి వెంకటేశ్ 1.10లక్షలు విరాళమిచ్చాడు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలసి విరాళాల చెక్కును అందజేశారు. హైదరాబాద్‌లో స్థిరపడిన వెంకటేశ్ తెలంగాణా రాష్ట్రం నుంచి అండర్ 19 మ్యాచ్‌ఆడారు. ఇందుకు గాను బిసిసిఐ అతనికి 1.10లక్షల రూపాయలు పారితోషికం అందించింది.

## దేశప్రజలపై శ్రీవారి ఆశీస్సులుండాలి

### తిరుమలలో విశ్వేశప్రసన్నతీర్థస్వామి

**తిరుమల, అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆశీస్సులతో దేశప్రజలు సంతోషంగా వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఉడిపి పెజావర్ మఠం పీఠాధిపతి విశ్వేశప్రసన్న తీర్థస్వామి తెలిపారు.

గురువారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శిష్యులతో కలసి స్వామి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశారు.

## కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే జగపతిరావు మృతి

### పలువురి సంతాపం

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** డైనమిక్ లీడర్‌గా గుర్తింపు పొందిన కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు (87) బుధవారం అర్ధరాత్రి హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఇటీవలే అనా రోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ అపో లో ఆసుపత్రిలో చికిత్స పొందారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లో తన రెండో కుమారుడు రాజేందర్‌రావు వద్దకు వెళ్లారు. అక్కడే అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు పేర్కొ న్నారు. జగపతిరావు 1935లో జన్మించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన మొదటి సారిగా అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. తర్వాత 1978లో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించారు. అనంతరం 1989లో జరిగిన ఎన్ని కల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా కరీంనగర్ నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందారు. కొంతకాలంపాటు తెలంగాణ లెజిస్లేచర్ ఫోరం కన్వీనర్‌గా ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. తన భార్య సరళాదేవి మరణానంతరం ఎక్కువ సమయం కరీంనగర్‌లోనే ఉన్నారు. 2017లో తన భార్య పేరుమీద హరితహారం కార్యక్రమానికి రూ. 25 లక్షల విరాళం ప్రభుత్వానికి అందజేశారు. జగపతిరావు ప్రకృతి ప్రేమికుడు. కరీంనగర్‌లో తన నివాసంలో వేలాది మొక్కలను పెంచి బొటానికల్ గార్డెన్‌గా తీర్చిదిద్దారు. జగపతిరావు రాజకీయ నాయకుడే కాకుండా కవి, వివిధ దిన పత్రికల్లో వ్యాసాలు కూడా రాశారు. ఆయన చివరి క్షణంలో బిజెపికి దగ్గర య్యారు. రెండు నెలల క్రితం కరీంనగర్‌లో జరిగిన ఓ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌తో కలిసి మౌనదీక్షలో పాల్గొ న్నారు.



మాజీ ఎమ్మెల్యే జగపతిరావు (ఫైల్)

జగపతిరావు మృతి పట్ల ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సంతాపం ప్రకటించారు. ఆయన స్వాతంత్ర్య సమర యోధుడని, తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొన్నారని వారు తెలిపారు. జగపతిరావు మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, నాయకులు సంతాపం ప్రకటించారు.

# అన్నదానం కోసం బిచ్చగత్తె రూ.లక్ష విరాళం!

## కర్ణాటకలో పెద్దమనసు చాటుకున్న యాచకురాలు

**మంగళూరు, అక్టోబరు 20:** ఆలయంలో అన్నదానానికి లక్షరూపాయలు విరాళమిచ్చి ఓ యాచకురాలు తన మంచి మనసును చాటిచెప్పింది. అన్నదానానికి విరాళం ఇవ్వడం ఆమెకు ఇదేమీ కొత్తకాదు. ఇప్పటివరకూ తొమ్మిదిసార్లు ఆమె లక్షరూపాయలచొప్పున తొమ్మిది సార్లు ఇచ్చింది. ఆమెపేరే అశ్వథమ్మ వయసు 80 ఏళ్లు. కర్ణాటకలోని ఉడుపి జిల్లా సిద్దాపురానికి చెందిన ఆమె యాచనచేస్తూ జీవితం గడుపుతోంది. బిక్షాటన ద్వారా తనకొచ్చే సొమ్ములో కొంతమిగిలిస్తూవ స్తున్న ఆమె ఇప్పటివరకూ తొమ్మిది లక్షలను ఆలయాల్లో అన్నదానానికి అందించారు. తాజాగా మంగుళూరు శివారు ముల్కిలో ఉన్న బప్పనాడు శ్రీ దుర్గాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదానానికి రూ.లక్ష విరాళం అందించారు. అన్నదానంకోసం విరాళమిస్తున్న అశ్వథమ్మను ఆలయట్రస్టు ప్రతినిధులు సత్కరించారు. ఆమె భర్త పిల్లలు 18 ఏళ్లక్రితమే మరణించారు. దీనితో దిక్కుతోచనిపరిస్థితుల్లోకి వెళ్లిపోయిన ఆమె జీవనంకోసం యాచకురాలిగా మా రింది. సాలి గ్రామలోని గురునరసింహ దేవా లయం వద్ద బిక్షాటన చేసేది. భక్తులు ఇచ్చే సొమ్మును కూడబెడుతూ ఆ గుడికే విరాళంగా ఇచ్చారు. ఆ తర్వాత ఒకసారి అయ్యప్పమాలవేసుకుని శబరిమల వెళ్లి రూ.1.15 లక్షలు విరాళం ఇచ్చారు. కుందాపుర కంచుగోడు, పొలలి శ్రీరాజరాజేశ్వరి, అఖిలేశ్వరి ఆలయానికి విరాలాలు అందించారు. ఆలయాల్లో ఇచ్చే ప్రసాదం భక్తులు అందించే ఆహారమే తనకు సరిపోతుందని ఇతరుల ఆకలిబాధను తీర్చేందుకే అన్నదానంకోసం తాను విరాళాలు అందిస్తున్నట్లుఅశ్వథమ్మ తెలిపారు.

# ఆర్ఎస్ఎస్‌ను మించిన తీవ్రవాదులు లేరు!

## దేశంలో అప్రకటిత ఫాసిజం కొనసాగుతోంది: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** దేశంలో ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ కంటే మించిన తీవ్రవాదులు ఎవరూ లేరని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. దేశంలో అప్రకటిత ఫాసిజం కొనసాగుతోంది ఆందోళన వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘంతో కలిసి దుశ్చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. గురువారం నారాయణ సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాలమల్లేష్, ఈటీ నరసింహాతో కలిసి మీడియాతో మాట్లాడారు. బీజేపీని వ్యతిరేకించే వాళ్లను కేంద్ర ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని నారాయణ అన్నారు. మోడీ మేకవన్నె పులి లాగా పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ఆర్థిక మంత్రి అయిన నిర్మలా సీతారామన్ అందమైన అబద్దాలు చెబుతోందన్నారు.

డాలర్ విలువ పెరిగితే రూపాయి విలువ తగ్గినట్టు కాదని.. డాలర్ బలపడినట్టుగా చెబుతోందని ఎద్దేవా చే శారు. దేశంలోని న్యా య వ్యవస్థకు కూడా చెదలు పట్టిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో విచిత్ర రాజకీయ పరిస్థి తులు నెలకొన్నాయన్నారు. చంద్ర బాబు, పవన్‌కళ్యాణ్ రాజకీయ స్ప ష్టత కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం ఏపీలో నియంత పాలన కొన సాగుతోందని మండిపడ్డారు.

# హామీలను విస్మరించిన కెసిఆర్‌ను ఏంచేయాలి?

## ఉపఎన్నికల్లో గెలిచేందుకు టిఆర్ఎస్ కుయుక్తులు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**నాంపల్లి, అక్టోబరు 20, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఏమి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజలను అడిగారు. గురువారం నాంపల్లి మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం, రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ 2014, 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఇంటికొక ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ, పోడు భూముల సమస్య, ఏక కాలంలో రైతు రుణమాఫీ తదితర హామీలను పరిష్కరించకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు మోసం చేశాడన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏనాడు పట్టించుకోని ప్రభుత్వం నేడు ఉప ఎన్నికల్లో గెలుపొందేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, ఉద్యోగాల నోటిఫికేషన్‌లను అడ్డుకునేందుకు కెసిఆర్ పార్టీలోని నాయకులతో కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారన్నారు. ఇతర పార్టీల్లోని నాయకులను ఇబ్బందులకు గురి చేసేలా టిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలుపు కోసం టిఆర్ఎస్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తుందని, మద్యం, నగదు, ఇతరత్రాలు సరఫరా చేసి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుందన్నారు. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజీనామాతోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ది బాట పట్టిందన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో ముఖ్యమంత్రి కెసిఆర్ మునుగోడు నియోజకవర్గంలో పర్యటిస్తు న్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ఆషామాషీ కాదని, మీ పిల్లల భవిష్యత్‌కు సంబంధించిన కీలక పరిణామమన్నారు. ఒక్క ఎమ్మెల్యేను ఓడించడానికి 100 మంది కౌరవ సైన్యం వచ్చిందన్నారు. కరోనా మహమ్మారి కాలంలో ప్రజలను ఆదుకునే విషయంలో ప్రభుత్వం చేతులెత్తేసినా నియోజకవర్గ ప్రజలకు కరోనా కిట్‌లు, నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయ సహాయ సహకారాలు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా రాజగోపాల్‌రెడ్డి అందించారన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

## అమరావతి కేసులో ప్రభుత్వ ఎస్ఎల్‌పికి నెంబరు కేటాయించిన సుప్రీం కోర్టు

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధానిగా అమరావతిని కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖల చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)కు సుప్రీం కోర్టు రిజిస్ట్రీట ఎస్ఎల్‌పీ నెంబరును గురువారం కేటాయించింది. అమరా వతినే రాజధాని కొనసాగించాలని. ఆరు నెలల్లో అభివృద్ది చేసి చూపించాలని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ఈ తీర్పుపై గత నెలల్లో సుప్రీం కోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. ఇందు సంబంధించి రెండు వేల పేజీలతో కూడిన ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. ప్రభుత్వ పిటిషన్‌పై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకున్న తరువాత ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు రిజిస్ట్రీ ఎస్ఎల్‌పీ నెంబరును కేటాయించింది. ఈ కేసుపై నేడు విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం ధర్మాసనాన్ని కోరింది. కనీసం రేపటికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు విజ్ఞప్తి చేసారు. సిజెఐ ఎదుట ప్రస్తావించే పిటిషన్ల జాబితా పరిధిలో కేసును చేర్చాలని ఎపి ప్రభుత్వ న్యాయవాదులు రిజిస్ట్రీని కోరారు. ఈ కేసుకు సంబంధించి తమ వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని ఇప్పటికే అమరావతి రైతులు ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేసారు. ఈ కేసులో ప్రతివాదులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ఎస్ఎల్‌పీ కాపీని ఆన్‌లైన్‌లో పంపించారు.

## బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న ఎన్నికల కమిషన్: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**మర్రిగూడ, అక్టోబరు 20, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో మద్యం ఏరులై పారుతున్నప్పటికీ ఎన్నికల కమిషన్ భాద్యతా రాహిత్యంగా వ్యవహ రిస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చర్లగూడ, లక్ష్మణాపురం ప్రాజెక్టులు నిర్మాణం జరుగుతున్నాయని, గతంలో భూనిర్వాసితులకు అందజేయాల్సిన నష్టపరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజి అందించడంలో సిఎం కెసిఆర్ నిర్లక్ష్య ధోరణి వహించారన్నారు. తమకు రావాల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజిని ఇవ్వాల్సిందేనని గత రెండు నెలలుగా ఖుదాభక్షుపల్లి, శివన్నగూడ గ్రామాల నిర్వాసితులు ధర్నా చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం సబబు కాదన్నారు. అంతే కాకుండా ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పరిహారం అందిస్తామని మంత్రి హరీష్‌రావు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో 1.80 లక్షల ఉద్యోగాలు భర్తీ కావాల్సి ఉందని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గత మూడున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి ఒక ్కరోజైనా గ్రామాల్లో తిరిగిన దాఖలాలు లేవన్నారు. పార్టీ మారి బిజెపిలోకి వెళ్లినంత మాత్రాన ప్రజలకు అభివృద్ధి చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. గీత కార్మికుల పొట్ట కొడుతూ రాష్ట్రంలో బెల్టుషాపులను ప్రోత్సహిస్తూ నిర్వహిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్యాస్ సిలిండర్‌కు రూ. 700 రాయితీ కల్పించి పేదలను ఆదుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పటేల్ రమేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు బాలునాయక్, ప్రకాష్‌రెడ్డి, భూపతిరెడ్డి, గజ్జల స్వామి, శ్రీకాంత్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, మద్ది శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మకొండ రఘునందన్‌రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, చాంద్ అశ్వక్, నాయిని మాధవరెడ్డి, పొనుగోటి విజయ రామారావు, పాల్వాయి అనిల్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సిరపంగి శ్రీనివాస్, మెండు నర్సింహారెడ్డి, ఎండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులరైజ్ కోసం ఎఎన్ఎంల ధర్నా

## తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్




**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది అందరినీ యధావిధిగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ(డీఎంహెచ్‌వో) కార్యాలయాల ముందు గురువారం ధర్నా కార్యక్రమాలు చేసినట్టు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ తెలిపింది. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని అలాగే ఇతర అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 33 డీఎంహెచ్‌వో కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించినట్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాద నాయక్ తెలిపారు. మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర అధ్యక్షులు భూపాల్, వరంగల్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద నాయక్ పాల్గొన్నారు. ఎన్‌హెచ్ఎంలోని రెండవ ఏఎన్ఎంలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెటర్స్ ఏఎన్ఎంలతోపాటు ఇతర ఉద్యోగులు కూడా గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. కానీ వీరికి ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా, ఉద్యోగభద్రత ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయకుండా నిర్లక్ష్యానికి గురి చేయడం సమంజసం కాదన్నారు. వారు ఏక కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలా ఆరోగ్య పథకాలు సమర్థవంతంగా అందిస్తున్నారని తెలిపారు. ఇంత బాగా పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వీరి నుంచి శ్రమ దోపిడీ చేస్తుందని యూనియన్ నాయకులు మండిపడ్డారు. ఏ కాలంలో అనేక కార్యక్రమాలు చేయడం మూలంగా విపరీతమైన పని ఒత్తిడితో మానసికంగా, శారీరకంగా కుంగిపోయి తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారిన యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని డిమాండ్ చేశారు. 11వ పీఆర్‌సీ ప్రకారం కనీస వేతనం రూ. 31,040 తోపాటు డీఏ, హెచ్ఆర్ఏ ఇతర అలవెన్సులు ఇవ్వాలన్నారు. యూనిఫామ్ అలవెన్స్ రూ. 2500, వ్యాక్సిన్ అలవెన్స్ రూ. 500 ఇవ్వాలని కోరారు. నైట్ డ్యూటీలు, ఓపీ డ్యూటీలు రద్దు చేయాలని.. బదీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు.

వార్త

అర్హతలేని వారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.

-ప్లూటార్క్

# మళ్లీ సంక్షోభం..

బ్రిటన్‌లో ఆర్థిక, రాజకీయ సంక్షోభం పతాకస్థాయికి చేరింది. బోరిస్‌జాన్సన్ రాజీనామా తర్వాత సుదీర్ఘ విధానంలో కొనసాగిన ప్రధాని ఎంపిక పూర్తి అయిన ఆరు వారాలకే కొత్తప్రధాని లిజ్‌ట్రస్ రాజీనామాచేసారు. ఆర్థిక సంక్షోభంతో ద్రవ్యోల్బణంపెరగడం, కొత్తప్రధాని వచ్చీరావడంతోనే ఇద్దరు మంత్రులు కేబినెట్‌నుంచి వైదొలగడం ఆమె తీసుకున్న నిర్ణయాలు టోరీ పార్టీకి నచ్చకపోవడం వంటిపరిణామాలు లిజ్‌ట్రస్ రాజీనామాకు దారితీసాయి. దీనితో గురువారం ఆమె తన పదవికి రాజీనామాచేస్తున్నట్లు ప్రకటించేసారు. కన్సర్వేటివ్ పార్టీకి జరిగిన ఎన్నికల్లోరిషి సునాక్‌పై విజయం సాధించిన లిజ్‌ట్రస్ గతనెల ఐదవ తేదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కేవలం 44 రోజులే ఆమె పదవిలో కొనసాగారు. బ్రిటన్‌చరిత్రలో అత్యంత తక్కువకాలం పాలించిన ప్రధానిగా లిజ్‌ట్రస్ ఇపుడు రికార్డులకెక్కారు. పన్నుకోతలపై సెప్టెంబరులోప్రవేశపెట్టిన మినీ బడ్జెట్‌తో బ్రిటన్ మార్కెట్లు కుదేలయ్యాయి. మార్కెట్లకు కొత్త ప్రధాని నిర్ణయాలు ఎంతమాత్రం రుచించలేదు. అలాగే డాలరుతో పౌండ్ విలువలు కనిష్టస్థాయికి చేరుకోవడం వంటి వాటితో సంక్షోభం అంచునకు దేశ ఆర్థికవ్యవస్థ చేరినట్లయింది. దీనికితోడు విపక్షం లేబర్ పార్టీ లిజ్‌ట్రస్ నిర్ణయాలే బ్రిటన్‌పతనానికి కారణం అయ్యాయని, సంపన్నులకు పన్నులకోత ఎంతమాత్రం మంచి సాంప్రదాయం కాదంటూ విభేదిస్తూ వచ్చారు. ఇప్పటికే బ్రిటన్ హోంమంత్రి సువేల్లా బ్రేవర్‌మాన్ రాజీనామాచేసారు. అలాగే ప్రధానిగా ఆర్థికమంత్రిని కూడా అప్పటికప్పుడు మార్చి కొత్త మంత్రిని నియమించారు. హోంమంత్రి స్థానానికి గ్రాంట్ షాప్స్‌ను నియమించారు. ఆర్థికమంత్రి క్వాజీ క్వార్టెంగ్‌ను తొలగించారు. వివాదాస్పద పన్ను నిర్ణయాలే ఈ పరిస్థితికి దారితీసాయి. ఆయన స్థానంలో జెరేమీ హంట్‌ను నియమించిన వెనువెంటనే 45శాతం వరకూ ఉన్న పన్నుకోతల హామీలను ఉపసంహరించు కుంటున్నట్లు చెప్పారు. మినిబడ్జెట్‌లోనే సంక్షోభం ఏస్థాయిలో ఉందో లిజ్‌ట్రస్ తెలుసుకుని తన విధానాలను యుటర్న్‌తీసుకున్నారు. దీనితో ఒక్కసారిగా ప్రతిపక్ష లేబర్‌పార్టీకి అవకాశం ఇచ్చినట్లయింది. పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలకు రావాలంటూ కన్సర్వేటివ్‌పార్టీకి సవాళ్లు విసరడం ప్రారంభించారు. మరో వారంరోజుల్లో కొత్త ప్రధానిని ఎన్నుకునేందుకు లిజ్‌ట్రస్ రాజీనామా బాటలువేసింది. పన్నుకోతల విధానంపై టోరీపార్టీ ఎంపిల్లోనే అనేకమంది తిరుగుబాటుచేయడంప్రారంభించారు. ఆమె విధానాలు, నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థకు చేటుతెస్తున్నాయంటూ విమర్శలు బహిరంగంగానేచేసారు. వెంటనే రాజీనామా చేయాలని కోరారు. అంతటితో ఆగకుండా ఆమెపై ఈనెల 24వ తేదీ అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకుసైతం ఎంపిలు సిద్ధం కావడంతో పరిస్థితులు ముందే ఊహించుకున్న లిజ్‌ట్రస్ గౌరవప్రదంగా రాజీనామాకే మొగ్గుచూపించారు. ఈవారం చివరిలోనే బ్రిటన్‌పార్లమెంటులో కొన్ని అనూహ్యపరిణామాలుచోటుచేసుకున్నాయి. డజను మందికిపైగా కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిలు ట్రస్‌ను రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. పన్ను తగ్గింపు ప్రణాళికలవల్ల ప్రభుత్వ వ్యయసంక్షోభానికి దారి తీసిందని, అందువల్లనే మార్కెట్లపతనానికి నాంది పలికాయని వారు వాదించారు. లిజ్‌ట్రస్ తన పాలనలో మాంద్యం చక్కదిద్ద లేక పోయారని, ఆర్థిక వ్యవస్థను మరింత గందరగోళానికి గురిచేసారన్న విమ ర్శలు పెరిగాయి. ఇద్దరు మంత్రుల రాజీనామాకూడా ఆమెపై ఒత్తిడిని పెంచింది. ప్రధాని పదవిచేపట్టినప్పటి నుంచి పలు నిర్ణయాలపై ట్రస్ యూటర్న్‌లు తీసుకు న్నారు. మినిబడ్జెట్‌లో సామాన్య ప్రజలతోసమానంగా ధనిక వర్గాలకు ఇంధనరాయితీలు ఇవ్వడం దుమారం రేపింది. దీనితో ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించింది. అంతేకాకుండా సొంతపార్టీనేతల నుంచే వ్యతిరేకత పెరిగింది. ఈ పరిణామాలను గమనించిన ప్రధాని తాము తీసుకున్న నిర్ణయాలు, తప్పిదాలకు క్షమించాలనికూడా కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకూ కన్సర్వేటివ్‌పార్టీనేతగానే కొనసాగుతానన్న విశ్వాసం కూడా ప్రకటించారు. అయితే ప్రధాని పదవి నుంచి దిగనిపక్షంలో 24వ తేదీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని సొంతపార్టీకే చెందిన 100 మందికిపైగా ఎంపిలు కసరత్తులుచేస్తున్న సమాచారం లీక్ అయిన వెంటనే ప్రధాని ఇక రాజీనామాతో గౌరవప్రదంగా వైదొలగాలని నిర్ణయించుకున్నారు. ఆమె తన రాజీనామా అంశాన్ని బ్రిటన్‌రాజు ఛార్లెస్‌కు కూడా తెలియజేసినట్లు ప్రకటించారు. ప్రధానిగా లిజ్‌ట్రస్ తొలినాళ్ల నిర్ణయాల కారణంగానే ద్రవ్యోల్బణం 10.1శాతానికిపెరిగిందని అంచనావేసారు. ఇపుడు ప్రధాని రాజీనామాచేసారని తెలియగానే ఆర్థికమార్కెట్లు పుంజుకున్నాయి. బూచిప్ సూచీఎఫ్‌టిఎస్‌ఇ100 సూచీ 0.4శాతం లాభపడింది. పౌండు విలువలు 0.3శాతం పెరిగాయి. నిర్ణయం ప్రకటించిన వెంటనే ఒకటిశాతంపెరిగింది ఆ తర్వాత మందగించి చివరకు 0.4శాతం వద్ద ముగిసింది. మొత్తంగాచూస్తే ప్రపంచదేశాలను వాణిజ్యపరంగా ఒకప్పుడు శాసించిన రాజ్యంలో ఇపుడు అస్థిరత రాజ్య మేలుతోంది. ఏడాదికూడా గడవకముందే మళ్లీ ప్రధానిని ఎన్నుకునేపరిస్థితి ఎదురవుతోంది. డేవిడ్ కేమరూన్‌నుంచి బ్రిటన్‌లో రాజకీయ వ్యవస్థ సంక్షోభంలో ఉంది. కేమరూన్, థెరిస్సామే, బోరిస్‌జాన్సన్ ఇపుడు లిజ్‌ట్రస్ ఇలా పదవిలో ఎవ్వరూ పట్టుమని ఏడాదికూడా కొన సాగిన పరిస్థితుల్లేవు. సంక్షోభం అంచున కొట్టు మిట్టాడు తున్న బ్రిటన్‌కు ఇపుడు శక్తివంతమైన ప్రధాని ఒక్కరే దిక్సూచి అవుతారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

పాటలలో, సూక్తులలో, సందేశాలలో పేదరికం బాగానే ఉంటుంది. కాని ఇంట్లోనూ, నిజ జీవితంలోనూ అది నిజంగా చాలా చెడ్డది.



హెన్రీవార్డ్ బీచర్

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు



### స్కానింగ్ సెంటర్ల దోపిడీని అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌లు అమాయక ప్రజలను నిట్టనిలువునా ముంచుతూ కోట్లాది రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీ చేస్తూ ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని నగరాల్లో, పట్ట ణాల్లో వీరి అవినీతికి అడ్డు,అదుపు లేదు. ప్రస్తుతం జ్వరాల సీజన్ కావడంతో ప్రజలు ముఖ్యంగా మలేరియా,డెంగీ, టైఫా యిడ్, తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్ డాక్టర్‌లను ఆశ్రయించడంతో ప్రతీవైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్నిరకాల పరీక్షలుచేయాలని తమకు అనుకూలంగా ఉన్న ప్రైవేట్‌ల్యాబ్‌లకి పంపుతున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తు న్నారు.తెలుగు రాష్ట్రాల్లో ఉన్న స్కానింగ్ సెంటర్లు, ప్రైవేట్ ల్యాబ్‌లలో జరుగుతూ ఉన్న ఈమోసాన్ని ప్రభుత్వం, సంబం ధిత అధికారులు దాడులు నిర్వహించి అడ్డుకట్టవేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### చెలరేగిపోతున్న కలియుగ కీచకులు

సదాపూజ్యనీయులైన మహిళలపై, అభంశుభం ఎరుగని చిన్నారులపై లైంగికదాడులు, అత్యాచారాలకు పాల్పడడం నిజంగా సిగ్గుచేటని, ఇటువంటి పైశాచిక దాడులను నిరోధించేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని 2012లో సర్వోన్నత న్యాయస్థానం కేంద్రప్రభుత్వానికి దిశానిర్దేశంచేసింది. ఎన్నిచేసినా ఈ దేశంలో మహిళలపై, చిన్నారులపై లైంగిక దాడులు అప్రతిహతంగా జరుగు తూనే ఉన్నాయి. కామాంధులకు ఈ చట్టాల పట్ల, వాటి అమలుపరిచే సంస్థల పట్ల భయం అసలు లేదు. ఇవన్నీ చూస్తుంటే అసలు మనం సభ్యసమాజంలో ఉన్నామా అన్న సందేహం కలుగుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ముమ్మాటికీ కోర్టు ధిక్కారమే!

పరిపాలనా రాజధానిగా విశాఖ అంటూ మంత్రి బొత్స సత్య నారాయణ చేసిన ప్రకటన కోర్టు ధిక్కారం అవుతుంది. ప్రభు త్వం కోర్టుకు మూడురాజధానులు తీర్మానం ఉపసంహరించు కున్నట్లు సమాచారం ఇవ్వగా, కోర్టు అమరావతి రాజధానిగా అభివృద్ధి చేయాలని విస్పష్టమైన తీర్పు ఇవ్వడం జరిగింది. అందుకు ప్రభుత్వం అయిదు సంవత్సరాలు గడువు కోరింది. ఇప్పుడుఅందుకు భిన్నంగామంత్రులు మూడు రాజధానులం టూ ప్రకటనలు చేయడం కోర్టును తప్పుదారి పట్టిస్తున్నట్లే! ఇంకా చెప్పాలంటే హైకోర్టు తీర్పుని అపహాస్యం చేస్తున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ పాఠశాలలో తగ్గుతున్న విద్యార్థులు

ఈవిద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్న వార్త ఆందోళన కలిగిస్తున్నది. 5.81 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ బడులకు దూరమయ్యారంటే ప్రభుత్వం కారణాలు లోతుగా విశ్లేషించాలి. చాలా బడులు హేతుబద్ధత లేకుండా మూసివేయడం, ఆంగ్ల మాధ్యమంలో బోధన నిర్బంధం, రాష్ట్రంలో ఉపాధి అవకా శాలు లేక పేద ప్రజలు పెద్దఎత్తున వలసలు పోవడం వలన లేక మరేమైనా కారణాలు ఉన్నాయా అన్నదిపాలకులు విచారిం చాలి. విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలు పరిగణన లోకి తీసుకోకుండా ఏకపక్షధుందుడుకు నిర్ణయాల వలనే విద్యా రంగం సంక్షోభంలోకి వెళ్లింది. దీని ప్రభావం భవిష్యత్తులో చాలా తీవ్రంగా ఉంటుంది..

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు,ఏలూరుజిల్లా

### రాజకీయమే జీవితం

కడుపు నిండగానే చాలనిపిస్తుంది.రుచికరమైన పదార్థాలు ఎన్ని ఉన్నా తినాలనిపించదు. మొహం మొత్తుతుంది. చాలాకాలం నుంచి వివిధ వృత్తుల్లో ఉన్నవారికి ఉద్యోగాల్లో పనిచేస్తున్న వారికి క్రమంగా వీటి మీద ఆసక్తి తగ్గిపోయి విశ్రాంతి తీసు కోవాలనిపిస్తుంటుంది. ఇతరులకు,యువతకు అవకాశాలు వస్తా యనే ఉద్దేశ్యంతో సీనియర్ కళాకారులు, క్రీడాకారులు తమ తమ రంగాలకు గుడ్‌బై చెప్పి వెళిపోతుంటారు. అయితే ఎంత కాలమున్నా ఉండాలనిపించేది ఇతరులకు ఇమ్మాన్నా ఇవ్వ కుండా పొమ్మన్నా పోకుండా పట్టుకుని వేళాడుతుండేవి రాజకీ యాలు మాత్రమే. వాటి ద్వారా వచ్చే పదవులు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నిరుపయోగంగా స్టేషన్లలోని వసతులు

పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులు ఉన్నా అవి అందుబాటులోకి రాకనిరుపయోగంగా ఉంటున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి అన్ని వసతులతో నిర్మించిన ప్రయాణి కులు వేచి ఉండే గది, మరుగుదొడ్లు 24 గంటలు తాళాలు వేసి ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తాము ఎక్కాల్సిన రైలు కొరకు ప్రయాణికులు లగేజీలతో ప్లాట్ ఫారాలపైనే నిరీక్షించాల్సి వస్తుంది. రైలు ఆలస్యమైతే గంటల కొద్దీ ఎదురుచూసేందుకు వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బం దులు పడుతున్నారు. ప్లాట్‌ఫారాల మీద ఏర్పాటు చేసిన రాతి బల్లలపైనే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ కూర్చోవలసి వస్తుంది. అధికారులు స్పందించి ప్రయాణికులకు వసతులు అందుబాటులో ఉండేటట్లు చూడాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిజెపికి బిగుసుకుంటున్న 'యాపిల్' ఉచ్చు!

*గతంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యాపిల్‌సాగుదారులపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరిస్తారని చెప్పినా ఇప్పటివరకూ వారి సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యాపిల్ సాగుదారుల సమస్యల న్నింటినీ పరిష్కరిస్తామని, యాపిల్ సాగుదారుల, ఉద్యానవన సాగుదారుల సంక్షేమం కోసం అధికారికంగా ఒక బ్లూప్రింట్ ప్రణాళికను ఎన్నికల ముందు విడుదల చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో బిజెపి ఈ సమస్య నుండి గట్టెక్కుతుందా లేదా కాంగ్రెస్ ఈ సమస్యను అందిపుచ్చుకొని అందలమెక్కుతుందా వేచిచూడాలి.*



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

వైద్యుడు అందుబాటులో లేకున్నా రోగిని ఆపిల్ ఒకరోజైనా కాపాడుతుందని (యాన్ ఆపిల్ కెన్ కీప్ డాక్టర్ ఏ డే అవే) సామెత! అలాంటి ఆపిల్ కాపాడకపోగా హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార బిజెపిని ముంచుతుందా? స్థానిక పరిస్థితులు, అక్కడి తాజా పరిణామాలను గమనిస్తే, ఎవరికైనా అనుమానం కలగడం ఖాయం. వచ్చే నెల ఎన్నికలు జరగనున్న హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార బిజెపికి 'యాపిల్' ఇబ్బందికర పరి స్థితులను సృష్టిస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు సెమీ ఫైనల్స్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ కూడా ఒకటి. ఎన్నికల ముందు గుదిబండగా మారిన 'యాపిల్' సమస్య పరిష్కారానికి బిజెపి కడపటిరోజుల్లో ఎటువంటి చర్యలు తీసుకొని గట్టెక్కుతుందో వేచిచూడాలి. వరుసగా రెండో పర్యాయం అధికారపగ్గాలు ఒకే పార్టీకి ఇవ్వని ఆ రాష్ట్ర ప్రజలు ఈ మారు సాంప్రదాయాన్ని కొనసాగిస్తారా? చరిత్ర మారుస్తారా? అని రాజ కీయ విశ్లేషకులు ఎదురుచూస్తున్నారు.మూడు వారాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపికి యాపిల్‌సాగుదారుల నుండి వ్యతిరేకత ఎదురవుతుంది. యాపిల్ సాగు భారమవడంతో సాగు దారులు రోడ్లపైకి వస్తున్నారు. ప్యాకేజీ వస్తువులు, ఎరువులపై పన్నులు పెరగడంతోపాటు వ్యాపారస్తులు దోపిడీపై వారు నిరస నలు తెలుపుతున్నారు. చండీఘడ్ ఆపిల్‌సాగుదారులు హిమాచల్ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నారు. వారి ప్రభావం సిమ్లా ప్రాంతంలోని 18-20 నియోజకవర్గాలపై ఉంటుంది. ఇప్పటి వరకూ వీరు అధికారబిజెపికి వెన్నెముకగా ఉన్నారు. పీపుల్స్‌పల్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే యాపిల్ కేంద్రంగా అనేకఅంశాలు వెలుగు లోకి వచ్చాయి. యాపిల్ సాగులో ఆదాయం తగ్గడంతోపాటు దళారుల దోపిడీ దీనికి ప్రధానకారణంగా తెలుస్తోంది. అంతేకాక ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలతోపాటు ప్రతికూల వాతావరణంలో యాపిల్ నాణ్యత, సైజుతగ్గి బహిరంగ మార్కెట్లో వాటికి తక్కువ ధర లభించింది. దీంతో యాపిల్ సాగుదారులలో అసంతృప్తి మొదలయింది. సాగుదారుల సంఘాలు 27 కలిసి ఏర్పాటు చేసి 'సంయుక్త కిసాన్ మంచ్' ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతా ల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ సంయుక్త కిసాన్ మోర్చాతో జులై 28న సిమ్లాలో సమావేశమై సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని తర్వాత కూడా కీలకమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు5న హిమాచల్ సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టాలని యాపిల్ సాగుదారులు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చర్యలు సంతృప్తికరంగాలేవని, కమిటీతో సాగుదారులకు తక్షణ ఆర్థిక ప్రయోజనం చేకూరదని సాగుదారులు విమర్శిస్తున్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వంలోని ఉద్యానవన శాఖ సాగుదారులకు అనుకూలంగాసరైన నిర్ణయాలు తీసుకోలేదని, ప్రస్తుతకమిటీ తమ సిఫార్సులను అందచేసే సమయానికి ఆపిల్ సీజన్ కూడా ముగుస్తుందని సాగుదారుల సంఘాలు అసంతృప్తిగా ఉన్నాయి. ప్రభుత్వం ముందస్తుగా సానుకూల నిర్ణయాలు తీసుకో కుండా నిరసనలు ప్రారంభమైన తర్వాత మాత్రమే స్పందించిందని వారు ఆరోపిస్తున్నారు. గత రెండేళ్లుగా యాపిల్ సాగు వ్యయం దాదాపు రెండింతలు అయింది. అందుకు తగ్గట్టుగా రాబడి లేదు. దీనికితోడు జిఎస్టీలో ప్యాకింగ్ పన్ను 12శాతం నుండి 18 శాతం పెరగడంతో యాపిల్ పరిశ్రమలో వినియోగించే ప్యాకింగ్ పెట్టెలు,



ట్రేలు, యంత్రాంగ పరికరాలపై ఆ ప్రభావం పడింది. ఎరువులు, పురుగుల మందులపై 18శాతం జిఎస్టీ కూడా భారమైంది. రాష్ట్ర ప్రభుత్వం హిమాచల్‌ప్రదేశ్ హార్టికల్చర్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ నుండి కొనుగోలు చేసే ప్యాకింగ్ పెట్టెలపై ఆరుశాతం సబ్సిడీని ప్రకటించింది. అయితే ఈ సబ్సిడీ తర్వాత కూడా ఈ ప్యాకింగ్ పెట్టెల ధరల బహిరంగ మార్కెట్ కంటే ఎక్కువగానే ఉన్నాయనే విమర్శలున్నాయి. యాపిల్‌సాగుదారులకు వారి ఉత్పత్తులపై సరైన ధర రావడం లేదు. ప్రతి యేటా వివిధ రకాల యాపిల్ పండ్లకు మంచి ధరతో ప్రారంభమయ్యే ప్రస్తుత సీజన్,ప్రారంభంలోనే ధరలలో మందగమనం కనిపిస్తుందని సాగు దారులు వాపోతున్నారు. ప్రభుత్వ నియంత్రణ విధానాల లోపమే ఈ సమస్యలకు కారణమని సంయుక్త కిసాన్ మంచ్‌ఆరోపిస్తుంది. సేకరణ విధానంలో కనీస మద్దతు ధర లభించడం లేదు. రాష్ట్ర ఏజెన్సీలు జాములు, యాపిల్ జ్యూస్ తయారీ కోసం కిలోకు రూ.10 మాత్రమే చెల్లిస్తూ సి-గ్రేడ్ యాపిళ్లను కొంటున్నారు. అయితే సాగుదారులు కిలో యాపిల్ సాగుకు దాదాపు రూ. 30-32 ఖర్చు చేయాల్సివచ్చింది. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల నుండి కొనుగోలు చేసే ఎరువులు, వ్యవసాయ పరికరాల ధరలు బహిరంగ మార్కెట్ కంటే అధికంగా ఉంటున్నాయి. రాష్ట్ర మార్కె టింగ్ ఏజెన్సీలు యాపిల్ సాగుదారుల సంక్షేమానికి పనిచేస్తు న్నాయా లేదా వ్యాపార సంస్థల కోసం పనిచేస్తున్నాయా అని యాపిల్ సాగుదారుల సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. వారి కీలకమైన డిమాండ్లను నెరవేర్చాలని లేకపోతే ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. సంయుక్త కిసాన్ మోర్చా 20 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి అందచేసింది. చెక్కపెట్టెలు ట్రేలు వంటి ప్యాకేజీ వస్తువులపై జిఎస్టీ రద్దు చేయాలని, మార్కెట్లో ఎ.బి.సి రకాలైన యాపిల్ పండ్లకు మద్దతు ధరను ప్రభుత్వం వెంటనే ప్రకటించా లని వారు కోరుతున్నారు. ఇరాన్‌తోపాటు ఇతర విదేశాల నుంచి దిగుమతి అవుతున్న యాపిళ్లతో స్థానిక సాగుదారుల ప్రయోజ నాలు దెబ్బతింటున్నాయని,యాపిళ్లపై దిగుమతిసుంకం పెంచాలని కూడా వారు డిమాండ్ వినిపిస్తోంది. వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులు కొనుగోళ్లపైరాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలని, ఉద్యాన వన సాగుదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం హార్టికల్చర్ బోర్డు ఏర్పాటు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా కోరుతోంది. వివిధ స్థాయిల్లో యాపిల్ సాగుదారులపై విధిస్తున్న పన్నులు, ఛార్జీలను రద్దు చేయాలని సాగుదారులు కోరుతున్నారు. సాగుదారుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ఇప్పటివరకూ బిజెపి వెన్నుదన్నుగా ఉన్న యాపిల్ సాగు దారులను సంతృప్తిపరచడం ఆ పార్టీకి ఇప్పుడు చాలాకీలకం. రాష్ట్రంలోని కిన్నార్,సిమ్లా, సిర్‌మౌర్, సోలన్,కుల్లు జిల్లాలతో పాటు చాంబాలోని ప్రాంతాలలో యాపిల్‌సాగుదారుల ప్రభావం అధికంగా ఉంటుంది.దీంతో ఈ నిరసనలు మరింత విస్తరించ కుండా సాగుదారులను సంతృప్తిపరచాల్సిన అవసరం బిజెపి ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే హిమాచల్‌ప్రదేశ్‌లో 1985 తర్వాత ఏ రాజకీయపార్టీ వరుసగా రెండోసారి అధికారం చేపట్ట లేదనే విషయం ఇక్కడ గమనార్హం.ఠాకూర్ ప్రభుత్వం పనితీరుపై కూడుకున్న వ్యతిరేకత, రాష్ట్రంలో ఫ్యాక్షనిజంతోపాటు వివిధ అంశాలలో ఇప్పటికే అసంతృప్తి ఉంది.దీనికి ఇప్పుడు యాపిల్ సాగుదారుల నిరసనలు కూడా తోడయ్యాయి. ప్రతిపక్షకాంగ్రెస్ ఈ అవకాశాలను అందిపుచ్చుకొని లాభపడడానికి సిద్ధంగాఉంది.బిజెపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుండి యాపిల్ సాగుదారులను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శిస్తోంది. ప్రభుత్వం యాపిల్ సాగుదారులకు సంక్షేమ పథకాలను అందచేయడంలో విఫలమైందని ప్రతిపక్షనేత ముఖేష్ అగ్నిహోత్రి ఇప్పటికే విమర్శిం చారు. గతంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యాపిల్‌సాగుదారులపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరిస్తారనిచెప్పినా ఇప్పటివరకూ వారి సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యాపిల్ సాగుదారుల సమస్యల న్నింటినీ పరిష్కరిస్తామని, యాపిల్ సాగుదారుల, ఉద్యానవన సాగుదారుల సంక్షేమం కోసం అధికారికంగా ఒక బ్లూప్రింట్ ప్రణాళికను ఎన్నికల ముందు విడుదల చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో బిజెపి ఈ సమస్య నుండి గట్టెక్కుతుందా లేదా కాంగ్రెస్ ఈ సమస్యను అందిపుచ్చు కొని అందలమెక్కుతుందా వేచి చూడాలి. ●

# ప్రకృతితోనే మానవుని మనుగడ


**పిన్నింటి బాలాజీ రావు**

ఈ ప్రకృతిలో ప్రతిజీవి ఇంకో జీవి మీద ఆధారపడి మనుగడ సాగిస్తుంది.ఇదే జీవ వైవిధ్యం. నాగరికత నేర్చిన మానవుడి విచక్షణారాహిత్యం వల్ల ఈ జీవ వైవిధ్యం ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. దీంతో మనుగడ సాగించాల్సిన జీవజాతులు అంతరిస్తున్నాయి. ఇలా ఒకరకమైన జీవులు అంత రిస్తే వాటిమీద ఆధారపడే జీవులూ నశిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అడవుల విధ్వంసం, ప్లాస్టిక్ వినియోగం, రేడియేషన్ పెరిగిపోవటం,రసాయనిక ఎరువుల వినియోగం,సిఎఫ్‌సి లాంటి వాయు ఉద్గారాల విడుదలతో భూతాపం పెరిగి అత్యంత సున్ని తమైన, అరుదైన, అవసరమైన కీటక,వృక్ష, మత్స్య, పక్షిజాతు లు మనుగడ కష్టంగా మారింది. రేడియేషన్ వల్ల గబ్బిలాలు, మూఢనమ్మకాల వల్ల గుడ్లగూబలు, పట్టణీకరణ వల్ల పిచ్చుకలు తగ్గిపోయాయి. పాలపిట్టలు పెద్దగా కన్పించడం లేదు. పెరుగు తున్న కాంతి కాలుష్యంకూడా పక్షులు చనిపోవడానికి కారణమ వుతున్నది. సృష్టిలోని ఏ జాతి మనుగడకైనా జీవ వైవిధ్యం ఎంతో అవసరం. కుందేళ్లు, గేదెలు, జీబ్రాలు వంటివి పచ్చని గడ్డి తింటాయి. ఈ జంతువులను మాంసాహారులైన సింహం, పులి, చిరుతపులులు ఆరగిస్తాయి. గొల్లభామలు గడ్డిని తింటే వాటిని కప్పలు భక్షిస్తాయి. ఈ చక్రంలో ఒక బంధం తెగితే దాని ప్రభావం అనేకరూపాల్లో కనిపిస్తుంది. పాములు నాశన మైతే ఎలుకల సంతతి అనూహ్యంగా పెరిగిపోతుంది. దానితో ఎలుకలు పంటలపై పడితింటి గింజలను తినేస్తాయి. ఎలుకలని పట్టుకోవడానికి బోన్లు పెడితే ఫర్వాలేదు కానీ చంపడానికి విష ప్రయోగాలు చేస్తే వాటితోపాటు అనేక ఇతర జీవులు చనిపోతా యి. మానవుడు తన మనుగడకోసం చుట్టూ ఉన్న పరిసరాలపై ఆధారపడి జీవిస్తాడు. ఆహారం, గాలి, నీరు, రక్షణ, ఆశ్రయం, నిత్యావసర వస్తువులు అన్నీ ప్రకృతి ఉత్పత్తులే. కంటికి కనబ డని ఎన్నో జీవులు సైతం పరోక్షంగా ఎంతో మేలు చేస్తాయి. ఇలా ఒక జీవి మనుగడ మరో జీవి మనుగడకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపయోగపడడం వల్లనే సకల జీవులు మాన వాళిలో మనుగడ సాగిస్తున్నాయి. గడచిన వందేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా యేటా 20వేల జాతుల చొప్పున అంతరించిపోయా యన్నది పర్యావరణవేత్తల ఆందోళన. 75శాతం మేర జన్యు వైవిధ్య పంటలూ కనుమరుగైపోయాయి. 24శాతం మేర క్షీర దాలు, 12శాతం మేర పక్షుల జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయి. ఒక పక్షి తెగ అంతరించిపోయినట్టయితే ఒక వృక్ష జాతి అంతరించిపోతోంది. ఆవుపేడ, అడవి ఆకులు దొరకని వ్యవసాయ భూములు విష రసాయనాలతో నిండిపోతున్నాయి. ఈ రసాయన కాలుష్య వైపరీత్యానికి గురై అనేక పక్షిజాతులు, జలచరాలు అంతరించిపోతున్నట్టు దాదాపు ప్రతిరోజు అధ్యయ నాలు ఆవిష్కృతం అవుతుండడం మనం చూస్తున్నాం. ఏటా కీటక జనాభాలో 2.5 శాతం క్షీణత కలుగుతున్నది. ఫలితంగా అనేకచోట్ల పంటలదిగుబడి తగ్గుతున్నదని అధ్యయనాలు తెలియ చేస్తున్నాయి.ప్రపంచంలో 2.3 శాతం భూభాగంలో 12 శాతం జీవ వైవిధ్య జాతులకునిలయంగా ఉన్నభారత్‌లో కూడా ఆందో ళనకర పరిస్థితులు నెలకొన్నాయి.60శాతం ఉభయచరాలు, 47 శాతంసరీసృపాలు ప్రమాదపుటంచుకు చేరుకున్నాయి. ప్రపంచం లోని 12మహా జీవవైవిధ్య ప్రాంతాలలో భారతదేశం ఒకటి. సుమారు45వేల వృక్షజాతులు,దాదాపు 77వేల జంతు జాతులు ఈ దేశంలో ఉన్నాయి. కానీ ఇదంతా గతం.నేడు ఆవిస్తారమైన జీవ సంపదలో 10శాతానికిపైగా ప్రమాదంలో ఉంది.వాటిలో చాలాజాతులు అంతరించిపోయే దశలోఉన్నాయి.గత కొన్ని దశా బ్దాలలో 50శాతానికిపైగా అరణ్యాలు, 70శాతా నికిపైగా నీటి వనరులు లుప్తమైపోయాయి.విస్తారంగా ఉన్నపచ్చిక బయళ్లను మన జీవన శైలిలో రూపుమాపేశాం.సముద్రతీరాలకు అతలాకు తలంచేసేశాం.ఇవన్నీ చాలవన్నట్టు అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి కొందరు అంతమొందిస్తున్నారు. పర్యావరణ సమతుల్య త అంటే ప్రకృతి వనరులనేకాకుండా, అమూల్యమైన జంతుజా లాన్ని కాపాడుకోవడం.జీవ వైవిధ్యం జాతీయసంపదకు సూచిక వంటిది.మానవ వికాసానికి జీవవైవిధ్యం చోదకశక్తిగా పనిచేస్తుం ది. నేడుమానవుడు ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను తుంగలో తొక్కి జీవవైవిధ్యాన్ని హరించివేస్తున్నాడు. ●

# భద్రతకు భరోసా కల్పించేది పోలీసులే!

**పీలి కృష్ణ**

భాశోక చక్రంలోని నాలుగు సింహాల గురించి వివరిస్తూ ఓ హీరో చెప్పిన డైలాగ్ 'నీతికి, న్యాయానికి, ధర్మా నికి ప్రతిరూపమైన మూడు సింహాలు అయితే ఆ కని పించని నాలుగో సింహమే ఈ పోలీసు' అన్నట్టుగా నిజ జీవి తంలో పోలీసు పాత్రచాలా గొప్పది. మనదేశ ప్రజలను కంటికి రెప్పల చూసుకుంటూ మరోపక్క తీవ్రవాదాన్ని,ఉగ్రవాదాన్నిసంఘ విద్రోహ చర్యలను,మతతత్వ శక్తులను, వైట్‌కాలర్ క్రిమినల్స్‌ని గుర్తించి ఉక్కుపాదంతో అణచివేస్తున్నారు. మహిళల పట్ల అస భ్యంగా ప్రవర్తిస్తున్న కేటుగాళ్లను నియంత్రించి మాదకద్రవ్యాల రవాణా,పంపిణీని అరికట్టివేసి నిరంతరం 24/7 రోజులు పోలీసు వ్యవస్థ నడుస్తుంది.ఈ పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమి తమైందికాదు. అవసరమైతే 24 గంటలపాటు ఉద్యోగం చేస్తున్న ఏకైక వ్యక్తి ఒక్క పోలీసు మాత్రమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. ప్రతిఒక్కరు ఏ ఆపదవచ్చినా ఆశ్రయించేది పోలీ సులనే. ప్రభుత్వాలకు సైతం ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంప న్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతిఒక్కరూ ప్రతి అవసరా నికి సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చేశత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది. సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు వ్యవస్థ మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తూ శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. ఎండ, వాన, పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలను కూడా త్యాగం చేసి, ప్రజల కోసం జీవించి, మర ణించే పోలీసులకు అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపిం చడం మనందరి బాధ్యత. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసు వులుబాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి యేడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు. 1959 అక్టోబరు 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న 10 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 63 ఏళ్లు. పోలీసుల బాధ్యత మరింత గొప్పగా నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న కొత్త పోలీసులకు విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడం, అమరులైన పోలీసులను స్మరించుకుని వారి కుటుం




నేడు పోలీసు సంస్మరణ దినోత్సవం

బాలకు మేము అండగా ఉన్నాం అని భరోసా, భద్రత కల్పించడం ఈ పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం ముఖ్యఉద్దేశ్యం. అన్ని జిల్లాల పరేడ్‌గ్రౌండ్‌లో పోలీసులు ఈ అమరవీరుల దినోత్స వం జరుపుతారు. నిద్రాహారాలుమాని డ్యూటీలు చేసే పోలీసు లంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. దీనికి తోడు సమయపాలన లేనివిధులు, పైఅధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్నా ఎవరూ గుర్తించడం లేదని చాలా మంది పోలీసులు వాపోతున్నారు. పోలీ సులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు. పోలీసులకు షిఫ్ట డ్యూటీలు అమలు చేయాలంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007లో జీవోజారీ చేసింది. కానీ అది రెండు తెలుగు రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలోఉపయోగంలో లేదు అన్నది వాస్తవం.మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రభు త్వం నుండి కొత్త జీవో అమలు చేయాలని పోలీసు అధికారులు, సంఘాలు కోరుకుంటున్నారు. కొన్నిచోట్ల పోలీసులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం. దురదృష్టకరం. కొంత మంది పోలీసులకు పనిఒత్తిడి కాగా మరికొంతమంది రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్నారు అనేదివాస్తవం. రాజకీయ నాయకుల మాటలకు తలొగ్గని పోలీసు అధికారులకు బదలీ, బందోబస్తు, కోర్టు కేసులో తిప్పుతూ మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు కూడా చూస్తున్నాం. మరికొందరు అధికార పార్టీ నాయకులకు తలొగ్గి అన్యాయంగా అమాయకుల మీద అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిరుగుతూ మానసిక ఇబ్బందులకు గురవుతున్న పోలీసులు ఉన్నారు. ట్రాఫిక్ పోలీసుల అనారోగ్యం రోజురోజుకీ మరి దారుణంగా ఉంది. ఎండ, చలి, వానలో తడుస్తూ సమయానికి ఆహారం తీసుకోక వాహనాల శబ్ద, వాయు కాలుష్యంతో శ్వాసకోశ, గుండెజబ్బులతో మంచాన పడు తున్నారు. రాష్ట్రసాయుధ దళాలు పోలీసుల పరిస్థితి అత్యంత దారుణంగాఉంది. కొందరు అధికారుల స్వార్థంకోసం తమ ఇంట్లో పనులు, వాహనాల డ్రైవర్లు తోటలో కూలీలు, వంట సామగ్రి తేవడం,వారి పిల్లలబాగోగులు చూడడానికి కిందిస్థాయిపోలీసులను బలి చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు గతంలో ఎక్కువగా ఉన్నప్పటికీ క్రమంగా తగ్గుతుంది. ఇంకాపూర్తిస్థాయిలో తగ్గాల్సి ఉంది. బందోబస్తులో భాగంగా విఐపిల ఇంటి వద్ద టెంట్ల కింద ఉన్నపోలీసులు పరిస్థితిఅత్యంత దారుణంగా ఉంటుంది. ఎన్ని కలు, అధికార కార్యక్రమాలు,ప్రారంభోత్సవాలు,గణేష్ ఉత్సవాలు, రంజాన్, క్రిస్మస్ లాంటి కార్యక్రమాల్లో పోలీసుల పాత్ర మహా అద్భుతం.కానీ వసతులు మాత్రం చాలా దారుణంగా ఉంటాయి. ఏదిఏమైనా పోలీసులు రక్షకభటులు అన్న విషయం మర్చిపోవద్దు. ఈ రోజు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఐదేళ్ల తర్వాత నాయకులు మారుతారు అనే విషయం గ్రహించాలి. పోలీసులు కూడా మన కుటుంబ సభ్యులు అని స్వీకరించి వారికి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పూర్తి స్వేచ్ఛ ఇస్తేమరింత దృఢంగా, నిజాయితీగా పనిచేసి ప్రజలకు పూర్తి నమ్మకాన్ని విశ్వాసాన్ని అందిస్తారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారులకు 'పోలీసు సంస్మరణ దినోత్సవం' సందర్భంగా ఇవే ఘననివాళులు. ●

# లక్ష్మీదేవిని పూజించని ముస్లింలలో బిలియనీర్లు లేరా?

## లలన్‌పాశ్వాన్ వాఖ్యలతో మరోసారి భాగల్పూర్‌లో చిచ్చు

**పాట్నా, అక్టోబరు 20:** బీహార్ బిజెపి ఎమ్మెల్యే లలన్‌పాశ్వాన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇపుడు రెండు మతాలమధ్య చిచ్చుపెట్టేవిగా ఉన్నాయి. హిందూ దేవుళ్లకు సంబంధించి ఆయన చేసిన వ్యాఖ్యలు మరింత



అగ్గిని రాజేస్తున్నాయి. పిర్‌పైంతి అసెంబ్లీనియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పాశ్వాన్ హిందూ దేవుళ్లను కొలవడం తద్వారా మతవిశ్వాసాలకు పునాదులు వేయడంపై ఆయన ఆధారాలతోసహా ప్రశ్నలు గుప్పించారు. భాగల్పూర్‌లోని షేర్‌మారి బజార్‌లో ఆయన వ్యాఖ్యలకు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ఆయన దిష్టిబొమ్మను కూడా దగ్ధంచేసారు. దీపావళి సందర్భంగా లక్ష్మీదేవిని పూజించడానికి సంబంధించి ఈ వ్యాఖ్యలుచేసారు. లక్ష్మీదేవిని పూజించడంద్వారా మనకు సంపద వస్తుందనుకుంటే మరి ముస్లింలలో లక్షాదికారులు, కోటీశ్వరులు ఎంతోమంది ఉన్నారు. వారంతా లక్ష్మీదేవిని పూజించరు కదా మరి వారు సంపన్నులు కాలేదా. అలాగేముస్లింలు సరస్వతీ దేవిని పూజించరు మరి వారిలో అంటే ముస్లింలలో పండితులు లేరా అని ప్రశ్నించారు. వారిలో ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు కాలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ ఆత్మ పరమాత్మ అనేది కేవలం ప్రజల విశ్వాసాలు మాత్రమేనన్నారు. మీరు దేవతను నమ్మినట్లయితే అది మీ విశ్వాసం అన్నారు. మనం శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని సూచించారు. మీరు ఇలాంటి మతవిశ్వాసాలను వీడితే మీలో మేధోసంపతి సామర్థ్యం మరింతపెరుగుతాయన్నారు. భజరంగ్‌బలి శక్తి, పటిష్టతకు నిదర్శనంగా కొలుస్తామని, ముస్లింలు, క్రైస్తవులు భజరంగబలిని పూజించరని వారంతా శక్తిమంతులు కాదా, ఇలాంటి నమ్మకాలను మీరు వదిలేసినప్పుడే సమాజానికి మంచి మరింతజరుగుతుందని పాశ్వాన్‌పేర్కొన్నారు. గతంలో కూడా ఆర్జెడి నేత లాలూప్రసాద్‌యాదవ్‌తోజరిగిన చర్చలను లీక్‌చేసినకేసులు తీవ్ర స్థాయిలో వివాదాస్పదం అయ్యారు.

# ఒక్కరు మినహా జి23 నేతల్లో ఎవరూ మద్దతివ్వలేదు



ఎఐసిసి నాయకుడు కేరళ ఎంపి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** పార్టీలో సంస్కరణలు రావాలని, సంస్థాగత ఎన్నికలు జరగాలని గాంధీయేతర కుటుంబనుంచే అధ్యక్షుడు కావాలని తమ అసమ్మతి గళాన్ని వినిపించి అధినేత్రిసోనియాకు లేఖరాసిన 23 మంది నాయకుల్లో ఏ ఒక్కరూ తనవైపునకు ఎందుకు రాలేదో వారే స్పష్టంచేయాలని కేరళ ఎంపి సీనియర్ కాంగ్రెస్‌నేత శశిథరూర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోటీచేసి ఓటమి చెందిన థరూర్ ఇపుడు జి23 నేతలపై చిక్కుప్రశ్నలు వేసారు. బహుశా వారినుంచి సమాధానం రాకపోవచ్చేమోకాని ఇప్పటికీ అసమ్మతిని లేఖద్వారా వినిపించి ఆ తర్వాత లీక్‌చేసి ఇపుడు అదే లేఖపై సంతకం చేసిన తనపక్షాన ఎందుకు నిలబడలేదో వారే స్పష్టం చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఏ వేదికపైన అయినాసరే ఇలాగే నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటానన్నారు. జి23 నేతలు తనను ఎందుకు వదిలేసారు, తనకు మద్దతుగా ప్రచారంలో ఎందుకు కలిసి రాలేదన్న ప్రశ్నలపై ఆయన వాటికి జి23నేతలే సమాధానం చెప్పాల్సి ఉంటుందని, మీరు వారినే అడగండి అని పేర్కొన్నారు. జి23 నేతలు ఆనాడు సంధించిన ప్రశ్నలను తనకు అందుబాటులో ఉన్న ఏ వేదికపైనా అయినా సరే పార్టీ అధిష్టానంముందు లేవనెత్తుతూనే ఉంటానన్నారు. ఎవరైతే ఈ లేఖపై సంతకాలుచేసారు వారిలో ఒక్కరు మాత్రమే తనతో ఉన్నారని, లేఖలో తాముిరాసిన అంశాలకు కట్టుబడిపనిచేసారన్నారు. అయితే వీటినుంచి తాను బయటకు వెళ్లడం అనేది సిగ్గుపడాల్సిన అంశమని తానలాంటి పనులుచేయలేనని అన్నారు. అయితే తామేమీ అసమ్మతి వాదుల కూటమి కాదని, పటిష్ట మయిన,శక్తివంతమైన కాంగ్రెస్‌ను కోరుకుంటున్న కొందరు నాయకులు కూడా ఉన్నారని థరూర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో తాను పోటీచేయడం ద్వారా మంచి కాంగ్రెస్ వస్తుందని భావించానన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మధ్య ఉన్న గ్యాప్‌ను కొత్త అధ్యక్షుడు భర్తీ చేయాలని ఆయన సూచించారు. హైకమాండ్ లేదా సీనియర్లనుంచి ఎన్నో ఆదేశాలు వచ్చినా తనకు మద్దతుగా నిలిచి ప్రచారంచేసిన అందరికీ ఆయన ధన్యవాదాలుతెలిపారు. ఖర్గే విజయం కూడా పార్టీ విజయమేనని మేం ఇద్దరం సహ చరులమేనని భవిష్యత్తులోకూడా కలిసి పనిచేస్తామన్నారు. అసమ్మతికి దాను దూరంగా ఉంటానని మార్పుకోసం మాత్రమే పనిచేస్తానన్నారు. అయితే పార్టీ ఉన్నతస్థాయి వర్గం కార్యకర్తలతో చేరువగా ఉండాలన్న అవసరం ఉందని దీనివల్ల మరింతగా చర్చలుజరిపే అవకాశాలు వస్తాయన్నారు. గడచిన కొన్నేళ్లుగా పార్టీలోని కొందరుసీనియర్ నాయకులను తాను తరచూ కలుస్తూనే ఉన్నానని పార్టీ పనితీరుపై వారివద్ద ఆందోళన వారుకూడా ఆందోళన వ్యక్తంచేయడంజరిగిందన్నారు. ఎన్నికల విధానంపై శశిథరూర్ మరోసారి ప్రశ్నలు లేవనెత్తారు. అనేకమంది పిసిసి అధ్యక్షులు బహిరంగంగానే తనకు వ్యతిరేకంగా ప్రచారంచేసారని, 24ఏళ్ల తర్వాత జరిగిన ఎన్నికలు సంస్థాగత ప్రక్షాళనను సూచించినా పార్టీ మరింతగా పటిష్టం అయ్యేందుకు సంస్థాగత కృషి అవసరమని పేర్కొన్నారు. తనకు వ్యతిరేకంగా ప్రచారంచేసిన పిసిసి అధ్యక్షులపై సంస్థాగతంగా చర్యలు తీసుకున్నారా అనేది హైకమాండ్ చూసుకుంటుందని, కనీసం వారు ప్రాథమిక విచారణ చేసారా లేదా ఆ తీసారా అన్నది కూడా వెలుగులోకి రాలేదన్నారు. అలాగే జి23 నేతలపరంగా రాసిన లేఖల సారాంశంలో ఏ ఒక్కటి అయినా అమలులోకి వచ్చిందా లేక సవరణలు జరిగాయా అన్నది చెప్పలేనని శశిథరూర్ నర్మగర్భంగా చెప్పారు.

## స్మార్ట్‌ఫోన్ కోసం తన రక్తాన్ని అమ్మకానికి పెట్టిన 16యేళ్ల అమ్మాయి

**కోల్‌కతా, అక్టోబరు 20:** మనలో చాలా మంది మంచి ఫీచర్స్ ఉన్న, ఖరీదైన స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉండాలని కోరుకుంటారు. కొందరు కష్టపడి అయినా మంచి ఫోన్ కొనాలనుకుంటారు. అయితే బెంగాల్‌లోని దినాజ్‌పూర్‌కు చెందిన 16యేళ్ల అమ్మాయి స్మార్ట్‌ఫోన్ కొనేందుకు ఏకంగా తన రక్తాన్ని విక్రయించాలని ప్రయత్నించింది. 12వ తరగతి చదువుతున్న సదరు యువతి ఆన్‌లైన్లో రూ.9వేల విలువైన స్మార్ట్‌ఫోన్‌ను ఆర్డర్ చేసింది. నాలుగు రోజుల్లో ఫోన్ డెలివరీ అవ్వాల్సి ఉండగా, అంత డబ్బు ఏర్పాటు చేయడం తనకు కష్టమైంది. దీంతో ఆ యువతి బలూర్‌ఘాట్‌లోని జిల్లా ఆసుపత్రిలో డబ్బుకు బదులుగా తన రక్తాన్ని విక్రయించాలని నిర్ణయించుకుంది. ట్యూషన్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఆసుపత్రికి చేరుకుంది. అక్కడి బ్లడ్ సెంటర్‌కి వెళ్లి రక్తం ఇస్తాను డబ్బులు కావాలని చెప్పడంతో సిబ్బంది షాకయ్యారు. అనుమానం వచ్చిన బ్లడ్ సెంటర్ సిబ్బంది శిశు సంక్షేమ అధికారులకు సమాచారం ఇచ్చారు. మొదట్లో తన సోదరుడి చికిత్స కోసం తన రక్తాన్ని విక్రయించాల నుకుంటున్నట్లు చెప్పిన సదరు యువతి కౌన్సెలింగ్ తర్వాత అసలు విషయం వెల్లడించింది. ఆమెను మందలించిన సిబ్బంది, జిల్లా శిశు సంక్షేమ కమిటీ సహకారంతో యువతిని తల్లిదండ్రులకు అప్ప గించారు.

# 75వేల మంది యువతకు మోడీ దీపావళి గిఫ్ట్



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** దేశవ్యాప్తంగా వేలాది మంది యువతకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ దీపావళి కానుకలు అందించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వేల మంది యువతతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. పలు మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలకు ఎంపికైన యువతకు ఈ అపాయింట్‌మెంట్ లెటర్లను అందించనున్నట్లు తెలుస్తోంది. రక్షణ, రైల్వే, హోం, కార్మిక-ఉపాధి శాఖలు, తపాలా శాఖ, సిఐఎస్ఎఫ్, సిబిఐ, కస్టమ్స్, బ్యాంకింగ్ తదితర రంగాల్లో ఉద్యోగాలకు ఎంపికైన యువతతో మోడీ మాట్లాడనున్నారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు, బిజెపి ఎంపీలు కూడా పాల్గొననున్నారు. విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒడిశా నుంచి, ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ గుజరాత్ నుంచి, సమాచార -ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ చండీగఢ్ నుంచి, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మహారాష్ట్ర నుంచి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. దేశంలో నిరుద్యోగంపై విపక్షాల నుంచి పెద్దఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈయేడాది జూన్‌లో ప్రధాని మోడీ కీలక ప్రకటన చేసిన విషయం విదితమే. రానున్న 18 నెలల్లో 10 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే పలు ప్రభుత్వ విభాగాల్లో ఇటీవల ఉద్యోగాల భర్తీ చేపట్టారు.

## 23వ అంతస్తు నుంచి దూకి రియల్టర్ ఆత్మహత్య

**ముంబయి: అక్టోబరు 20:** నగరంలో ప్రముఖ రియాల్టర్, దెవలపర్ పరాస్ పోర్వాల్ ముంబయిలోని ఒక భవనం 23వ అంతస్తునుంచి కిందకి దూకి ఆత్మహత్యచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. 57 ఏళ్ల బిల్డర్ జిమ్ 23వ అంతస్తులో ఉంది. జిమ్‌లోనే ఆయన తన ఆత్మహత్యకు గల కారణాలను కూడా వెల్లడించారు. అలాగే తన మరణానికి సంబంధించి ఎవ్వరినీ ఎలాంటి విచారణలుచేయవద్దని కూడా సూచించారు. ఉదయం ఆరు గంటలకు ఈసంఘటన చోటుచేసుకుంది. 23వ అంతస్తులో ఉన్న జిమ్‌లోని బాల్కనీనుంచి ఆయన కిందకు దూకేసినట్లు తేలింది. శాంతికమల్ హౌసింగ్ సొసైటీలో ఈభవనం ఉంది. ముంబయిలో నిచిప్‌పోక్లి రైల్వేస్టేషన్‌కు సమీపంలోనే ఈ సొసైటీ కాంప్లెక్స్ ఉంది. ఈసంఘటన చూసిన అటుగా వెళుతున్నవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వెనువెంటనే వారు ఆ ప్రాంతానికిచేరుకున్నారు. మృతదేహాన్ని ఫోరెన్సిక్ పరీక్షలకోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం దర్యాప్తుకొనసాగుతోంది. ఆత్మహత్యకు దారితీసేటంతటి తీవ్రస్థాయి సమస్యలు పరాస్‌కు ఏమున్నాయన్న అంశంపై వారు దర్యాప్తును ప్రారంభించారు. మరిన్ని వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి అభ్యర్థుల తుది జాబితా విడుదల



**సిమ్లా, అక్టోబరు 20:** హిమాచల్ ప్రదేశ్‌లో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎన్నికల కమిషన్ షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడంతో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల్ని ఒక్కొక్కరిగా ప్రకటిస్తున్నారు. ఇదే క్రమంలో బిజెపి గురువారం తమ అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేసింది. ఇప్పటికే బిజెపి హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తమ అభ్యర్థుల తొలి జాబితాలను విడుదల చేసింది. మొత్తం 68 సీట్లున్న తొలి జాబితాలోనే అభ్యర్థుల్ని ప్రక టించింది. గురువారం మిగిలిన ఆరుగురు అభ్యర్థుల్ని రెండో జాబితాలో ప్రకటించింది. దీంతో బిజెపి అభ్యర్థుల ప్రకటన పూర్తయి నట్లయింది. రెండో దశలో విడుదల చేసిన అభ్య ర్థుల జాబితాలోని డేరా, జ్వాలాముః, కుల్లూ, బర్సార్, హారోలీ, రాంపూర్ సీట్లున్నాయి. డెహ్రా నుంచి బిజెపి రమేష్ ధావాలా, జవాలాముః నుంచి రవీందర్ సింగ్ రవి, కులు నుంచి మహేశ్వర్ సింగ్, బర్సార్ నుంచి మాయా శర్మ, బరోలి నుంచి రామ్‌కుమార్, రాంపూర్ నుంచి కౌల్ నేగి బరిలోకి దిగారు. తొలి జాబితాలో పేరున్న హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జై రామ్ ఠాకూర్ తన నియోజకవర్గం సెరాజ్ నుంచి పోటీ చేస్తుండగా, రాష్ట్ర ఆర్థిక సంఘం చీఫ్ సత్పాల్ సింగ్ సత్తి ఉనా నుంచి పోటీ చేయనున్నారు. తొలి జాబితాలో హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం బిజెపి 19 మంది కొత్త ముఖాలను ప్రకటించింది. తొలి జాబితాలో ప్రకటించిన 62 మంది అభ్యర్థుల్లో 19 మంది కొత్త ముఖాలు, తొలిసారి తమ అదృష్టాన్ని పరీక్షించు కుంటున్నారని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సురేష్ కశ్యప్ ప్రకటించారు. బిజెపి తరపున టికెట్లు దక్కించుకున్నవారిలో ఐదుగురు డాక్టర్లు, ఓ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఉన్నారు. సిమ్లాలోని ఐజిఎంసి ఆసుపత్రి సీనియర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జనక్ రాజ్‌కు భర్మౌర్ నుంచి టిక్కెట్ ఇచ్చారు. ఇద్దరు అల్లోపతి వైద్యులు రాజేష్ కశ్యప్, అనిల్ ధిమాన్ సోలన్, భోరంజ్ నుంచి రంగంలోకి దిగారు. ఆయుర్వేద వైద్యులు రాజీవ్ సైజల్, రాజీవ్ బిందాల్‌లకు కూడా టిక్కెట్లు ఇచ్చారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బేఆర్ కత్వాల్ ఝుండుటా స్థానం నుంచి తన అదృష్టాన్ని మళ్లీ పరీక్షించుకుంటున్నారు. బిజెపి అభ్యర్థుల తొలి జాబితాలో ఐదుగురు మహిళ లున్నా రు. చంబా నుంచి తొలిసారిగా ఇందిరా కపూ ర్ కు టిక్కెట్లు ఇచ్చారు. కేబినెట్ మంత్రి సర్వీ న్ చౌదరి షాపూర్ స్థానం నుంచి పచాడ్ నుం చి ఎమ్మెల్యే రీసా కశ్యప్, ఇండోరా స్థానం నుంచి రీటా ధీమాన్ తన అదృష్టాన్ని మళ్లీ పరీ క్షిం చుకుంటున్నారు. ఈ సారి కూడా రోహ్రు నుం చి మాజీ అభ్యర్థి శశిబాలకు టిక్కెట్టు ఇచ్చారు.

# ఢిల్లీ సిటీ కమిషనర్‌కు ఎన్ఎస్ఎ అధికారాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ప్రత్యేక అధికారాలు దఖలుపడ్డాయి. ఎవ్వరినైనాసరే దేశభద్రతకు ముప్పుగా ఉన్నట్లు అనుమానిస్తే జాతీయ భద్రతా చట్టం కింద వారిని అదుపులోకి తీసుకునే అధికారాలు కల్పించారు. లెఫ్టినెట్ గవర్నర్ వికె సక్సేనా ఈమేరకు ఆదేశాలు జారీచేసారు. ముందురోజునుంచే ఈ ఉత్తర్వులు అమలులోకి వచ్చాయి. వచ్చే ఏడాదిజనవరి 18వ తేదీవరకూ అమలులో ఉంటాయి. దేశరాజధానిలో ముప్పుకలించేందుకు యత్నించే ఎవ్వరినైనాసరే ముందుగా అదుపులోకి తీసుకోవచ్చని తెలిపారు. జాతీయభద్రతా చట్టం సెక్షన్ మూడు,



సబ్‌సెక్షన్‌రెండుప్రకారం కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం రెండింటిలో ప్రభుత్వ సంస్థ ఏదైనా సరే ఏ వ్యక్తి అయినా సరే భద్రతకు ముప్పుగా ఉన్నట్లు అనుమానిస్తే వెంటనే ముందస్తు చర్యలకింద అదుపులోనికి తీసుకోవచ్చు. జాతీయ భద్రతదృష్ట్యా ఇంటిలిజెన్స్ అధికారులు ఇస్తున్న నివేదికల ఆధారంగాచర్యలు తీసుకుంటున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు స్పష్టంచేస్తున్నాయి.

# ప్రపంచదేశాల్లో 63.16 కోట్ల మందికి కరోనా

## 65.77 లక్షల మంది మృతి

**జెనీవా, అక్టోబరు 20:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతున్నాయి. గురువారం నాటికి మొత్తం 63.16 కోట్లమందికి కరోనాసోకి 65.77 లక్షలమంది చనిపోయారు. మరో 38,585 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.25 కోట్లమందికి కరోనాసోకి 19.33 లక్షలమంది చనిపోయారు. మరో 9934 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.47 కోట్లకు పైగా నమోదుకాగా మరో 58.81 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.48 లక్షలమంది చనిపోయారు. మరో 7908 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.23 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.85 లక్షలమంది చనిపోయారు. మరో 9514 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. రికవరీలు 18.62 కోట్లకుపైగా నమోదుకాగా 46.06 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.43 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.31 లక్షల మంది చనిపోయారు. 10,139 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 6.26 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 3,27,016 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,749 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ నమోదుకాగా మరో 4,05,475 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.25 కోట్లమందికిపైగా బాధితులు ఉంటే వారిలో 21,361 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,81,619 మందిపరిస్థితి మరింత విషమించిందని తెలుస్తోంది. రికవరీలకు సమాంతరంగా కేసులు వస్తున్నట్లు కనిపిస్తోంది.

## గుజరాత్‌లో మిషన్ లైఫ్‌ను ఆవిష్కరించిన ప్రధాని మోడీ

**గాంధీనగర్, అక్టోబరు 20:** ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న వాతావరణ మార్పుల నుండి రక్షణ పొందే దిశగా మిషన్ లైఫ్‌ను ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు అంటోనియో గుటెరస్‌తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. మిషన్ లైఫ్‌ను గురువారం గుజరాత్‌లో వీరిద్దరు కలిసి ఆరంభించారు. వచ్చే నెల ఈజిప్ట్‌లో వాతావరణంపై ఐక్యరాజ్యసమితి చేపట్టే సమావేశానికి ముందుగానే ఈ ఆవిష్కరణ చేసారు. జీవన వైవిధ్యానికి వాతావరణ మార్పులను అనుకూలంగా మార్పుచేసుకునేలా ఉండేలా మిషన్ లైఫ్ తోడ్పడేలా మోడీ, గుటెరస్‌లు ప్రారంభించిన మిషన్ లైఫ్ ఉంటుందన్నారు. మిషన్ లైఫ్ గురించి మోడీ మాట్లాడుతూ మారుతున్న ప్రజల అవసరాలు, జీవన శైలికిఅనుగుణంగా స్థిరత్వంతో మూడు రకాలుగా ఉంటుందన్నారు. పరిశ్రమలు, మార్కెట్‌లు, ఉత్పత్తులకు మార్పులకు అనుగుణంగా జరిగే మార్పులకు తోడ్పాటుగా ఉంటుందన్నారు. ప్రభుత్వంపై ప్రభావం చూపుతున్న పరిశ్రమల విధానం, ఉత్పత్తి, వినియోగం, మారుతున్న డిమాండ్లలకు అనుకూలంగా ఉండేలా ఈ విధానం ఉంటుందన్నారు.

## బాణాసంచా నిషేధంపై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు21:** ఢిల్లీలో బాణాసంచాపై గంపగుత్తగా విధించిన నిషేధాన్ని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రజల్ని ఊపిరిపీల్చుకోనివ్వండి, పండుగను జరుపుకోవడానికి అనేక మార్గాలున్నాయి, మిఠాయిల కోసం ఆ డబ్బులు ఖర్చు చేయండి అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఢిల్లీలో దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చకుండా ఆప్ ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సవాల్ చేస్తూ బిజెపి ఎంపి మనోజ్‌తివారీ వేసిన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇదే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. అన్ని రకాల బాణాసంచా తయారీ,అమ్మకాలు, వినియోగంపై ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ(డిపిసిసి) గంపగుత్తగా నిషేధం విధించడాన్ని ఈ పిటిషన్ సవాల్ చేసింది. సుప్రీంకోర్టులో ఇదే అంశంపై పలు వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నందున విచారణ జరపబోమని హైకోర్టు స్పష్టం చేసింది. డిపిసిసి సెప్టెంబర్ 14న బాణాసంచాపై నిషేధం విధిస్తూ ప్రకటన చేసింది. నిషేధాజ్ఞలు 2023 జనవరి 1 వరకు అమలులో ఉంటాయని తెలిపింది. బాణాసంచా నిషేధాన్ని అమలు జరిగేలా చూడడానికి 408 బృందాలను ఏర్పాటు చేసింది. నిబంధనలు ఉల్లంఘించినవారిపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి.

## ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు 58 శాతం పెరిగిన బిజెపి ఖర్చులు

### బిజెపి రూ.344 కోట్లు, కాంగ్రెస్ రూ.195 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు20:** వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్‌గా భావించే ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి భారీ మొత్తంలో ఖర్చు చేసింది. ఈ ఏడాది ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్,మణిపూర్, పంజాబ్, గోవా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మిగతా రాజకీయ పార్టీల కంటే బిజెపి అత్యధికంగా ఖర్చు చేసింది. కేంద్ర ఎన్నికల కమిషన్‌కు బిజెపి సమర్పించిన లెక్కల ప్రకారం ఈ ఐదు రాష్ట్రాల్లో రూ.344.27 కోట్లు ఎన్నికల కోసం ఖర్చు చేసింది. ఈ రాష్ట్రాల్లో 2017లో చేసిన ఖర్చుకన్నా ఇది 58 శాతం అధికం. అప్పుడు బిజెపి చేసిన ఖర్చు రూ.218.26 కోట్లుగా ఎన్నికల కమిషన్‌కు లెక్క చూపింది. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూడా గతంతో పోలిస్తే 80 శాతం అధికంగా ఖర్చు చేసింది. కాంగ్రెస్ ఈ ఐదు రాష్ట్రాల్లో 2017లో రూ.108.14 కోట్లు, 2022లో రూ.194.80 కోట్లు ఖర్చు చేసింది. ఆయా రాష్ట్రాల్లో బిజెపి ఖర్చుల వివరాలు ఇలా ఉన్నాయి.. ఉత్తర్‌ప్రదేశ్‌లో 2017లో రూ.175.10 కోట్లు, 2022లో రూ.221.32 కోట్లు,ఉత్తరాఖండ్‌లో 2017లో రూ.23.48 కోట్లు, 2022లో రూ.43.67 కోట్లు ,మణిపూర్‌లో 2017లో రూ.7.86 కోట్లు, 2022లో రూ.23.52 కోట్లు , పంజాబ్‌లో 2017లో రూ.7.43 కోట్లు, 2022లో రూ.36.70 కోట్లు, గోవాలో 2017లో రూ.4.37 కోట్లు, 2022లో రూ.19.07 కోట్లు ఎన్నికల కోసం ఖర్చు చేసింది.

## మరణానికి ముందు డాక్టర్లపై జయలలిత ఆగ్రహం

# సంచలనంగా మారిన ఆడియో

**చెన్నై, అక్టోబరు 20:** తమిళనాడు మాజీ సిఎం దివంగత జయలలిత మరణ రహస్యంపై ఆర్ముగస్వామి కమిటీ రిపోర్టు సంచలనంగా మారింది. నివేదికలోని సంచలన విషయాలను డిఎంకె ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. దీంతో తమిళనాడు జయలలిత మృతి, ఆమె అనారోగ్యంగా ఉన్న సమయంలో శశికళ సహా పలువురు వ్యవహరించిన తీరుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో జయలలిత మరణానికి ముందు మాట్లాడిన ఆడియో ఒకటి కలకలం రేపుతోంది. ఆర్ముగం కమిషన్ విచారణ నేపథ్యంలో వెలుగులోకి వచ్చిన జయలలిత ఆడియో, ప్రస్తుతం వైరల్‌గా మారింది. 2015లో చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో బెడ్‌పై ఉన్నప్పుడు జయలలిత మాట్లాడారు. నేను పిలిచినప్పుడు మీరెందుకు రాలేదంటూ డాక్టర్లపై జయలలిత



మండిపడుతున్నట్లు స్పష్టమవుతోంది. చికిత్స సమయంలో తీవ్రంగా దగ్గుతూ, జయలలిత డాక్టర్లపై అసహనం వ్యక్తం చేశారు. "నేను ఇంతలా బాధపడుతుంటే మీరు పట్టించుకోవడం లేదు" అంటూ డాక్టర్లను ప్రశ్నించిన జయలలిత, వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఆసుపత్రి స్టాఫ్ ఆడియోను రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. అదేవిధంగా చెన్నైలో తన ప్రెస్‌మీట్ తర్వాత డాక్టర్ రిచర్డ్ బీల్ మాట్లాడారు. జయలలిత విదేశాలకు వెళ్లాల్సి న అవసరం ఉందా అని శశికళ ప్రశ్నించగా, ఆమె తప్పక వెళ్లాలని డాక్టర్ చెప్పడంతో వారు అంగీకరించారు. కానీ ఆ తర్వాత జయలలిత చికిత్స కోసం విదేశాలకు వెళ్లేందుకు ఇష్టపడలేదని అప్పట్లో వార్తలొచ్చాయి. అయితే ఆర్ముగం కమిషన్ రిపోర్ట్ సమర్పించిన నేపథ్యంలో జయలలిత మరణానికి సంబంధించిన విడియోలు, ఆడియోలు ఒక్కొక్కటిగా వైరల్ అవుతున్నాయి. దీంతో తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. ఆర్ముగస్వామీ కమీషన్, జయలలిత సన్నిహితురాలు శశికళ, ఆమె బంధువు, వైద్యుడు అశివ కుమార్, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సి విజయభాస్కర్, ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి రాధాకృష్ణన్‌లను తప్పుపట్టింది.

## రెండు నాల్కల ధోరణి సరికాదు- శశిథరూర్‌పై భగ్గుమన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచి ఓటమిపాలైన ఆ పార్టీ ఎంపి శశిథరూర్‌పై పార్టీ ఎన్నికల కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ముందు ఒకలా, మీడియా ముందు మరోలా వ్యవహరించడం ఏమిటని ఆయనను నిలదీసింది. ఈ తరహా రెండు నాల్కల ధోరణి సరికాదని కూడా చీవాట్లు పెట్టింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ ఆయనపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఈ నెల 17న జరగగా ఓట్ల లెక్కింపు ఈ నెల 19న జరిగింది. ఫలితాల్లో మల్లికార్జున ఖర్గే చేతిలో శశిథరూర్ భారీ తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఫలితాలలపై అనుమానం వ్యక్తం చేస్తూ థరూర్ పోలింగ్‌లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరిగిందని కూడా ఆయన అన్నారు. ఇదే విషయాన్ని తెలియచేస్తూ మిస్త్రీకి ఆయన ఓ లేఖ రాశారు. ఆ లేఖ మీడియాకు చేరేలా థరూరే వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై థరూర్‌ను గురువారం పార్టీ కార్యాలయానికి పిలిపించిన మిస్త్రీ ఆయనకు క్లాస్ తీసుకున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2128, మృతులు 7 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,36.517

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2128 కేసులు నమోదయ్యాయి. ఏడుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,36,517కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,82,064 మంది కోలుకోగా 25,510మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,943కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,28,676కి చేరగా,79,77,611మంది వరకు కోలుకున్నారు.1,48,377మంది ప్రాణాలు కోల్పోయారు.
కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,18,246కి చేరింది.అందులో 67,42,473మంది కోలుకున్నారు.71,334మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,67,306కి చేరింది.అందులో 40,23,924మంది కోలుకున్నారు.40,295మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,89,781కి చేరింది.అందులో 35,47,868మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

## ఎవరి మాటా వినం.. మమ్మల్ని ఎవరూ డిక్టేట్ చేయలేరు..

### వన్డే ప్రపంచ కప్‌పై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** వచ్చే ఏడాది జరిగే ఆసియా కప్, వన్డే ప్రపంచ కప్ విషయంలో భారత్, పాకిస్థాన్ క్రికెట్ సంఘాల మధ్య మాటల యుద్ధానికి తనదైన రీతిలో కేంద్ర క్రీడలశాఖమంత్రి అనురాగ్ ఠాకూర్ కౌంటరిచ్చారు. క్రికెట్ విషయంలోనేగాక, ఏ విషయంలోనూ మమ్మల్ని ఎవరూ డిక్టేట్ చేయలేరని ఠాకూర్ అన్నారు. ఎవరి మాటా వినాల్సి న అవసరం కూడా భారత్‌కు లేదన్నారు. వచ్చే ఏడాది ఆసియా కప్ పాకిస్థాన్‌లో జరగాల్సి ఉంది. అయితే,



అక్కడ క్రీడాకారులకు సరైన భద్రత కల్పించలేరన్న దృష్టితో ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఎసిసి) అధ్యక్షుడు, బిసిసిఐ కార్యదర్శి జయ్‌షా చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. పాక్‌లో కాకుండా తటస్థ వేదికపై అయితేనే ఆసియా కప్ ఆడ్తామని జయ్‌షా అన్నారు. జయ్‌షా కామెంట్స్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పిసిబి) స్పందించింది. అలా అయితే, తాము కూడా భారత్‌లో జరిగే 2023 వన్డే ప్రపంచకప్‌లో పాల్గొనబోమని, ఎసిసి నుంచి వైదొలుగుతామని పిసిబి తెలిపింది. ఈ క్రమంలోనే అనురాగ్ ఠాకూర్ పై వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో జరిగే వన్డే ప్రపంచ కప్‌లో పాక్‌సహా అన్ని పెద్ద జట్లూ పాల్గొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వన్డే ప్రపంచ కప్‌ను నిర్వహించే బాధ్యత బిసిసిఐదే. ఈ అంశంలో బిసిసిఐ స్పందిస్తుందన్నారు. భారత్ క్రీడలకు కేంద్రంలాంటిది. చాలా ప్రపంచ కప్‌లు ఇక్కడ నిర్వహించామని ఠాకూర్ గుర్తు చేశారు. ఇదిలా ఉండగా..అక్టోబర్ 23న ఆస్ట్రేలియాలో జరిగే టి 20 ప్రపంచ కప్‌లో పాక్‌తో భారత్ తలపడనుంది. సూపర్ 12లో భాగంగా రెండు జట్ల మధ్యా జరిగే మ్యాచ్ ఇరు దేశాల క్రీడాభిమానుల్లో ఆసక్తి నెలకొంది. గతేడాది దుబాయ్‌వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ చేతిలో భారత్ ఓడిపోయింది.

# దేశ చరిత్రలో మైలురాయి కానున్న రాహుల్ పాదయాత్ర



- తెలంగాణలో 375 కిలోమీటర్ల పాదయాత్ర చేయబోతున్నారు
- ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
- భారత్ జోడో యాత్రపై సమావేశంలో పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణికంఠాగూర్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** దేశంలో ఎవరూ చేయలేదని ఒక సాహసోపేత యాత్రను ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ చేస్తున్నారని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్, భారత్ జోడో యాత్ర మొబిలైజేషన్ కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏఐసిసి సెక్రెటరీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ ఠాగూర్, ఏఐసిసి సెక్రెటరీ నదీమ్ జావిద్‌తో పాటు మహేశ్వర్‌రెడ్డిల అధ్యక్షతన భారత్ జోడో యాత్ర, జన సమీకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కోసం తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన మహానేతకు నప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. భారతదేశ రాజకీయ చరిత్రలో ఏ నేత చేయలేని సుదీర్ఘ పాదయాత్రను రాహుల్‌గాంధీ చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ యాత్రకి ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని, దేశ చరిత్రలో రాహుల్‌గాంధీ యాత్ర నిలిచి పోతుందన్నారు. తెలంగాణలో రాహుల్‌గాంధీ 375 కిలోమీటర్లు పాదయాత్ర చేయబోతున్నారన్నారు. భారత్ జోడోయాత్రలో మొబిలైజేషన్ కమిటీ కమిటీ కీలక పాత్ర పోషించబోతుందన్నారు. దేశంలో ఎవరూ చేయలేని ఒక సాహసోపేత యాత్రను రాహుల్‌గాంధీ చేస్తున్నారన్నారు. దేశ చరిత్రలో రాహుల్‌గాంధీ పాదయాత్ర మైలురాయిగా మిగలబోతుందన్నారు. మక్తల్ నుంచి జుక్కల వరకు చార్మినార్ గుండా రాహుల్‌గాంధీ పాదయాత్ర సాగబోతుందన్నారు. నవంబరు 1న నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాహుల్‌గాంధీ నివాళులు అర్పిస్తారన్నారు. ఉదయం 6గంటలకే పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. ఉదయం 5గంటల నుంచి రాహుల్‌గాంధీ పాదయాత్రలో ప్రజలు పాల్గొనేందుకు సిద్ధంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక రిసీవింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. రేవంత్‌రెడ్డి మునుగోడు బాధ్యతలు తీసుకుని పనిచేస్తున్నారన్నారు. మేము జోడో యాత్రను బాధ్యత తీసుకుని పనిచేస్తున్నామన్నారు. ప్రతిరోజు రాహుల్‌గాంధీ కార్నర్ మీటింగ్‌లో లక్ష మంది పాల్గొంటారన్నారు.

## నిథమ్ భూకుంభకోణంలో చర్యలు ఏవి?

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చర్యలెందుకు తీసుకోవడం లేదు?: ఏఐసిసి సభ్యుడు బక్క జడ్సన్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ(నిథమ్) మేనేజ్‌మెంట్ కేంద్ర పర్యాటక శాఖకు సంబంధించినదని, అయితే ఈ నిథమ్‌కు సంబంధించిన మూడు ఎకరాల భూమిని ఒక ప్రైవేటు సంస్థ తనఖా పెట్టి రూ.159 కోట్ల రుణం తీసుకుని ఏఐసిసి సభ్యులు బక్క జడ్సన్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిథమ్ జరిగిన ఈ భూకుంభకోణం విషయంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారన్నారు. అప్పటి టూరిజం సెక్రటరీ జయేష్‌రంజన్ మూడు ఎకరాల భూమికి సప్తరిషి హోటల్స్‌కి సింగిల్ బిడ్డర్‌కి పిపిపి పద్ధతిలో ఇచ్చారన్నారు. ఫోర్ స్టార్ హోటల్ నిర్మాణం కోసం లీజుకు స్థలాన్ని ఇచ్చారన్నారు. అయితే టెండర్ల కోసం ఒకే బిడ్ను పరిగణలోకి తీసుకోవడం సెంట్రల్ విజిలెన్స్ మార్గదర్శకాలకు విరుద్ధం అన్నారు. వాస్తవాలను విస్మరించి ఇది అందజేసిందన్నారు. డబ్బులు పెట్టడానికి బదులుగా సప్తరుషి హోటల్స్ ఊడు ఎకరాల భూమిని పంజాబ్ నేషనల్ బ్యాంకులో తనఖా పెట్టి రూ.159కోట్ల రుణం తీసుకుందన్నారు. సప్తరిషి హోటల్స్ ప్రమోటర్లు పంజాబ్ నేషనల్ బ్యాంకుకి రుణ వాయిదాలను తిరిగి చెల్లించడంలో విఫలం అయ్యారని, ప్రాజెక్టు నాన్ పెర్మార్మింగ్ అసెట్‌గా మారిందన్నారు. ఈ కుంభకోణం విషయం తెలిసినప్పటికీ కేంద్రమంత్రి ఒక్కసారి కూడా నిథమ్‌ను సందర్శించలేదన్నారు.

## బిజెపికి, నడ్డాకు అబద్ధాలు చెప్పడం అలవాటే

### ట్విట్టర్‌లో మంత్రి కె.తారకరామారావు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** బిజెపి అంటేనే జుమ్లాలు, అబద్ధాలు అంటూ మంత్రి కె.తారకరామారావు విమర్శించారు. బిజెపికి, జెపి నడ్డాకు అబద్ధాలు మాట్లాడటం అలావాటే అన్నారు. మర్రిగూడకు బిజెపికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయంటూ ప్రశ్నించారు. 2016లో అప్పటి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా మునుగోడు నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా చౌటప్పల్‌లో ఫ్లోరైడ్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, ఫ్లోరైడ్ బాధితులకు సాయం చేస్తామని మర్రిగూడలో 300 పడకల దవాఖాన ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారన్నారు. ఆహామీల్లో ఎన్‌డిఏ ప్రభుత్వం ఒక్కటైనా నెరవేర్చిందా అంటూ ట్విట్టర్ వేదికగా నిలదీశారు.

## సబ్‌రిజిస్ట్రార్ నివాసంలో ఎసిబి అధికారుల సోదాలు



సబ్‌రిజిస్ట్రార్ పలని (ఫైల్)

**హైదరాబాద్ (హాయత్‌నగర్), అక్టోబరు 20, ప్రభాతవార్త:** మల్కాజిగిరి సబ్‌రిజిస్టార్ పలని ఇంట్లో గురువారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిం చారు. ఆమె గతంలో అబ్దుల్లాపూర్‌మెట్ సబ్‌రిజిస్టార్‌గా కూడా పనిచేశారు. మన్సూరాబాద్ డివిజన్ వినాయక్‌నగర్ కాలనీలో రెండతస్తుల భవనంలో ఆమె నివాసముంటారు. ఉదయం నుంచి ఏసీబీ అధికారులు సాయంత్రం వరకు సోదాలను కొనసాగించారు. అధికారులు పలని ఇంట్లో నగదు, నగలు, విలువైన భూములు, స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈవిషయంపై ఎలాంటి వివరాలను అధికారులు బయటకు చెప్పలేదు. పలని బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో ఏకకాలంలో దాడులు చేసి సోదాలు నిర్వహిస్తున్నామని, పూర్తి వివరాలను హెడ్‌ఆఫీస్‌లో వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. పలని ఇంటి ముందు విలాసవంతమైన కార్లు ఉన్నాయి. ఇంటికి తరుచుగా పెద్దపెద్ద కార్లల్లో చాలామంది వచ్చి వెళ్తుంటారని స్థానికులు చెబుతున్నారు.

## 31వ తేదీతో ముగియనున్న ఒటిఎస్

### ఆస్తి పన్నుపై 90శాతం వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోండి

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆస్తిపన్నుపై 90శాతం వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులు కోరారు. ఆస్తిపన్నుపై 90శాతం వడ్డీ మాఫీకి సంబంధించిన వన్ టైంస్కీం(ఒటిఎస్) పథకం గడువు ఈనెల 31వ తేదిలో ముగియనుంది. ఆస్తిపన్నుపై ఉన్న వడ్డీకి సంబంధించి 2021-22 ఆర్థిక సంవత్సరం వరకు వడ్డీని 10శాతం చెల్లించాలని కమిషనర్ కోరారు.

## ఆర్‌టిసి కార్మికుల సమస్యలపై మంత్రులు కెటిఆర్, హారీశ్‌రావుతో టిఎంయు భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఆర్‌టిసి కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలంగాణ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ థామస్‌రెడ్డి తెలిపారు. గురువారం తెలంగాణ మజ్దూర్ యూనియన్ సంఘం ప్రతినిధి బృందం మంత్రులు కె.తారకరామారావు, హారీష్‌రావు, చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌లను కలిసింది. ఈ సందర్భంగా ఆర్‌టిసి సంస్థలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు ఆర్‌టిసి కార్మికుల సంక్షేమం కోసం చేపట్టాల్సిన పలు అంశాలను మంత్రుల దృష్టికి తెలంగాణ మజ్దూర్ యూనియన్ తీసుకుని వచ్చింది. మజ్దూర్ యూనియన్‌కు ఆర్‌టిసి అధికారిక యూనియన్‌గా ప్రభుత్వం గుర్తించడంలో కార్మికుల సమస్యలను ఆర్‌టిసి సంస్థ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కలిగిందని థామర్స్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఆర్‌టిసి కార్మికులకు, తెలంగాణ మజ్దూర్ యూనియన్‌కు ఉన్న ఒక సోదరబంధం ఉండటం వలనే అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రస్తుతం ఉన్న ఒకటి రెండు అంశాలపై కూడా మంత్రులు సానుకూలంగా స్పదించారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోనే ఆర్‌టిసి భవిష్యత్తులోనూ అభివృద్ధి పథంలో నడుస్తుదన్న నమ్మకం తమకు ఉందన్నారు. రాష్ట్రంలోని ఆర్‌టిసి కార్మికులంతా ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయం ఇది కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

## డిజిటల్ ప్రచారం అనుమతికి వారం రోజులుగా తిప్పకుంటున్నారు!

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** మునుగోడులో నిష్పక్షపాతంగా ఎన్నికల వాతావరణాన్ని ఏర్పాటు చేయడంలో ఎన్నికల కమిషన్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మిలటరీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. రాష్ట్ర జిల్లా ఎన్నికల యంత్రాంగాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ చెప్పుచేతులలో నడుస్తుంటే, కేంద్ర ఎన్నికల కమిషన్ అక్కడ అధికారంలో ఉన్న బిజెపి పార్టీ చెప్పు చేతులలో నడుస్తుందని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన పరిశీలకులు పరిస్థితులను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేటాయించిన గుర్తులను కూడా మార్చే విధంగా రిటర్నిగ్ అధికార్లపై ఒత్తిడి తెచ్చి మార్పించడం పరిస్థితులకు అద్దం పడుతుందన్నారు. పార్టీ తరుపున డిజిటల్ ప్రచారం చేయడానికి వాహనాలకు అనుమతి ఇచ్చే విషయంలో వారం రోజులుగా తిప్పుతున్నారన్నారు. సిఈఓ ఆఫీసు నుంచి రిటర్నిగ్ ఆఫీసుకు మళ్లీ అక్కడి నుంచి తిప్పుకోవడం దురదృష్టకరం అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సిఈఓ వికాస్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

## షాకిస్తున్న కరెంట్ బిల్లులు

### కొనసాగుతున్న తప్పుల పరంపర

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** విద్యుత్ సిబ్బంది సామాన్యులకు షాక్ ఇస్తూనే ఉన్నారు. రెండు అంకెల యూనిట్లు వాడే చిన్న, పేద తరగతి వారికి వేలు, లక్షల రూపాయల బిల్లులు వేస్తూ వారితో ఆడుకోవడం విద్యుత్ సిబ్బందికి అలవాటుగా మారింది. ఎన్నిసార్లు తప్పులు, పొరపాట్లు, నిర్లక్ష్యం వహిస్తూ వినియోగదారులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పాల్చేస్తున్న సిబ్బంది వ్యవహారాన్ని విద్యుత్ అధికార్లు పట్టించుకోకపోవడంతో పదే పదే వాటికే పాల్పడుతున్నారు. ఇటువంటి పొరపాట్లు తెలంగాణలో ప్రతీ రోజూ ఎక్కడోచోట జరుగుతూనే ఉన్నాయి. ఈ నేపధ్యంలో వరంగల్ జిల్లాల్లో ఇటువంటి సంఘటనే జరిగింది. జిల్లాలోని వర్ధనపేట్ మున్సిపాలిటీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన లక్ష్మయ్య అనే వ్యక్తి ఇంటికి కరెంట్ బిల్లు 51,249 రూపాయలు వచ్చింది. మూడే గదుల ఇల్లు అని, నిరుపేదనైన తనకు ఇంత భారీ ఎత్తున కరెంట్ బిల్లు ఎలా వచ్చిందో అర్థకావడం లేదని అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనకం కనిపించడం లేదని వాపోతున్నారు. కాగా గత మూడు నెలల క్రితం 32,000 రూపాయల కరెంట్ బిల్లు వచ్చిందని, దీనిపై విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేస్తే వాటిని పరిశీలించి మీటర్ రీడింగ్‌లో పొరపాటు జరిగిందని, బిల్లును తీసుకుని వెళ్లి 5 వేల రూపాయలు కట్టించుకున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన జరిగి రెండు నెలలు గడచిన అనంతరం మళ్లీ ఇప్పుడు విద్యుత్ అధికారులు ఇచ్చిన బ్రీడింగ్ బిల్లులో 4956 యూనిట్ల విద్యుత్ వినియోగించినట్లు, దీనికి గాను 48,241 రూపాయలతో పాటు 3 వేల రూపాయల బకాయిలు కలిపి మొత్తం 51,249 రూపాయలు కరెంట్ బిల్లు వచ్చింది. దీనిపై విద్యుత్ అధికారులను సంప్రదిస్తే డీడీ కట్టి మీటర్ మార్చుకోవాలని చెబుతున్నారని, మరోసారి పొంత లేని సమాధానాలు ఇస్తున్నారని లక్ష్మయ్య కన్నీటి పర్యాంతమవుతున్నారు.




తెలంగాణ భవన్ వద్ద నిరసన తెలుపుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, జబ్బల శ్రీనివాస్ వివిధ సంఘాల నేతలు

## పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాల్సిందే

### ఢిల్లీలోని ఎపి, తెలంగాణ భవన్‌ల వద్ద బిసి సంఘాల ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టాలని బిసిల జనగణన చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలోని ఏపీ,తెలంగాణ భవన్‌లవద్ద ఆందోళన నిర్వహించారు. జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బిసిలను ప్రోత్సహించాలని మొక్కుబడి రిజర్వేషన్లు వద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో అమలవుతున్న పథకాలను ...తెలుగు రాష్ట్రాలల్లో ప్రజలకు అందించకపోతే.. రాష్ట్రాల పర్యటనకు వచ్చినప్పుడు కేంద్రమంత్రులు అడ్డుక 'ంటామని హెచ్చరించారు. అప్పుల్లో బిసిలకు వాటా పంచుతున్నారని కానీ నిధులు మాత్రం ఇవ్వడం లేదని కృష్ణయ్య ఆరోపించారు. తమవాటా తమకు ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదని కేంద్రాన్ని హెచ్చరించారు. అలాగే సుప్రీంకోర్టు ,హైకోర్టుల్లోనూ జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బిసి అని మోదీని గెలిపిస్తే ..రెండు సార్లు కేంద్రంలోకి అధికారంలోకి వచ్చినా తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి చేయలేదని కృష్ణయ్య విమర్శించారు. ఈకార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జబ్బల శ్రీనివాస్, కిరణ్, వరప్రసాద్, భద్ర, మల్లికార్జున్, మోక్షిత్, చంద్రశేఖర్, ఓంప్రకాశ్, సున్నం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన మండల వ్యవసాయ అధికారి



వెంకటేశ్వర్‌రెడ్డి (ఫైల్)

**భువనగిరి, అక్టోబరు 20, ప్రభాతవార్త:** గత వారం రోజుల క్రితం ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి ఎసిబి అధికారులకు పట్టుబడగా గురువారం మరో అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. అన్నం పెట్టే శాఖలో అక్షరాల లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి రూ.లక్ష లంచం తీసుకుంటూ వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురు వారం పట్టుబడ్డాడు. హైదరాబాద్ బాలపూర్‌కు చెందిన విజయ్, అతని స్నేహితులు రాజు అనే వ్యాపారులు మండలంలోని అనాజిపురంలో ఎరువుల దుకాణం ఏర్పాటు కోసం మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డిని సంప్రదించారు. అప్పటికే అనాజిపురంలో ఎరువుల దుకాణం ఉందని, మరో ఎరువుల దుకాణం కష్టమని, లైసెన్స్ రావాలంటే 2 లక్షలు ఇస్తేనే లైసెన్స్ వచ్చేలా చేస్తానని చెప్పడంతో బాధితుడు విజయ్ ఏసిబిని ఆశ్రయించారు. ఏసిబి అధికారుల సూచన మేరకు మద్యాహ్నం బాధితులు విజయ్ అప్లికేషన్‌తో పాటు రూ.లక్ష వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డికి తన కార్యాలయంలో అందించారు. బయటకు వచ్చి ఏసిబి అధికారులకు తెలపడంతో వెంటనే ఏసిబి అధికారులు కార్యాలయం లోపలికి వెళ్లి వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డిని పట్టుకున్నారు. తన నుండి రూ.లక్ష స్వాధీనం చేసుకుని విచారణ చేస్తున్న అధికారులు శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి ఎసిబి కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు అధికారి కృష్ణ గౌడ్ తెలిపారు. ప్రజలను ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు డబ్బు అడిగితే ఎసిబి అధికారులను సంప్రదించాలని టోల్ ఫ్రి నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

## బిజెపి, టిఆర్ఎస్ ప్రవర్తనతో మునుగోడులో ప్రజాస్వామ్యం అపహాస్యం

**ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యేలా బిజెపి, టిఆర్ఎస్ ప్రవర్తిస్తున్నారని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్, ఏఐసిసి కార్యదర్శి నదీమ్ జావిద్, వినోద్‌కుమార్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రెండు పార్టీ నాయకులు దారుణంగా మాట్లాడుతున్నారన్నారు. మద్యం, డబ్బు ప్రభావంతో గెలవాలని బిజెపి, టిఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారన్నారు. మునుగోడు ప్రజలు చాలా చైతన్యం ఉన్నవారని, బిజెపి, టిఆర్ఎస్ ప్రలోభాలకు లొంగరన్నారు. మునుగోడు ప్రజలు కాంగ్రెస్ వైపు మద్దతుగా నిలుస్తారన్న నమ్మకం ఉందన్నారు. కెసిఆర్ ఫౌనలలో ఎన్నికల సంఘం చాలా అధ్వాన్నంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో నఎన్ని అవకతవకలు జరిగినా ఎన్నికల సంఘం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. రాజకీయాలు ఇంత దిగజారుడుతనానికి కెసిఆర్ కారణం అన్నారు. మునుగోడులో బిజెపి, టిఆర్ఎస్ పంపిణీ చేస్తున్న డబ్బు ప్రజలను దోచుకున్న సోమ్మే అన్నారు. ఏఐసిసి అధ్యక్షుడిగా ఖర్గే గెలవడం కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యానికి నిదర్శనం అన్నారు. ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేం అవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో దేశ చరిత్రలో నిలిచిపోయే ఘట్టం అన్నారు. రాహుల్ పాదయాత్ర చరిత్రంలో నభూతో న భవిష్యత్తు అన్నట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలో అనేక వర్గాలో రాహుల్ కలుస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. ఈనెల 23న రాహుల్‌గాంధీ పాదయాత్ర తెలంగాణలో ప్రారంభమై నవంబరు 7వ తేది వరకు కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ సమస్య రెట్టింపు అయిందన్నారు. దేశ హిత కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలన్నారు. మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ హితం కోసం అన్నారు. దేశంలో కులాలు, వర్గాల వారీగా విడదీసే ప్రయత్నం జరుగుతుందన్నారు. అందుకే రాహుల్‌గాంధీ దేశంలో అన్ని మతాలు, వర్గాలు కలిసి ఉండేలా యాత్ర చేస్తున్నారన్నారు. తెలంగాణలో రాహుల్‌ను యాత్రలో కలిసేందుకు అనేక మంది మేధావులు, కవులు, కళాకారులు తమను సంప్రదిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో రాజకీయంగా విభేదించిన వారు కూడా రాహుల్ యాత్రలో పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రంలో స్థానిక సమస్యలపై రాహుల్‌గాంధీ దృష్టి సారించారన్నారు.

## సేంద్రియ వ్యవసాయానికి 14 మిలియన్ హెక్టార్ల భూమి

### ఐకార్ డైరెక్టర్ మల్హోత్రా

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** సేంద్రీయ ఉత్పత్తులకు రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆ సాగును ప్రోత్సహిస్తోందని ఐకార్ డైరక్టర్, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మాజీ కమిషనర్ ఎస్‌కె మల్హోత్రా అన్నారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా 2025 సంవత్సరం వరకూ 14 మిలియన్ హెక్టర్ల భూమిని సేంద్రీయ వ్యవసాయం కిందకు తీసుకురావాలని కేంద్రం యోచిస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో బయో అగ్రి 2022 నిర్వహించినే ది గ్లోబల్ గేట్ వే ఫర్ బయో ఆగ్ సొల్యూషన్స్' కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు సేంద్రీయ వ్యవసాయం, బయో ఎరువులు, ఉత్పత్తులు తదితర అంశాలపై ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ వ్యవసాయానికి నేల, విత్తనాలు, ఎరువులు మూడు స్తంభాలుగా ఉండగా, ఇప్పుడు నాలుగో స్తంభం వచ్చి చేరిందన్నారు. ప్రస్తుతం దేశంలో 537 బయో ఎరువుల యూనిట్లు ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో మరిన్ని బయో ఎరువులను ప్రాచుర్యంలోకి తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. అలాగే 34 నాణ్యతా పరీక్ష ప్రయోగశాలలు ఉన్నాయని తెలిపారు. మరోపక్క బయో ఫెస్టిసైడ్స్‌పై (బయో క్రిమిసంహారిక పురుగుమందులు) ప్రస్తుతం ఉన్న జీఎస్టీని 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించాలనే డిమాండ్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అండ్ నేచురల్ ఫార్మింగ్ డైరక్టర్ డాక్టర్ గగ్నేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా నైనీబ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తికి సన్నాహాలు

### సింగరేణి డైరెక్టర్ బలరామ్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఈ ఏడాది ఉత్పత్తి ప్రారంభించేందుకు సింగరేణి ఉన్నతాధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీనికి సంబంధించి సింగరేణి సిఎండి శ్రీధర్ ఆదేశాల మేరకు సంస్థ డైరక్టర్ ఎస్ బలరాం గత మూడు రోజులుగా ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో వివిధ శాఖ అధికారులతో భేటీ అవుతున్నారు. ఒడిశా రాష్ట్ర అటవీ, వన్య ప్రాణి సంరక్షణ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టరు తదితర వారితో కలిసి ప్రాజెక్టు ప్రారంభించేందుకు సహకారం అందించాలని కోరుతున్నారు. ఈ మేరకు వీటికి సంబంధించి ఒడిశా పర్యటనలో ఉన్న బలరామ్ గురువారం నైనీ బొగ్గు బ్లాక్ ప్రదేశాన్ని, అక్కడ జరుగుతున్న గని ప్రారంభ సన్నాహాలను సింగరేణి అధికారులతో సమీక్షించారు. మరో రెండు నెలలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కానున్న నేపధ్యంలో దీనికి సమీపాన ఉన్న రైల్వే సైడింగ్‌లకు రోడ్డు మార్గం ద్వారా ప్రస్తుతానికి రవాణా చేయడంపై కూలంకశంగా చర్చించారు. నైనీ బ్లాక్‌కు 28 కిలో మీటర్ల దూరంలో రైల్వే సైడింగ్‌ను, 52 కిలోమీటర్ల దూరంలో ఉన్న హండప్ప సైడింగ్‌ను పరిశీలించి తదుపరి రైల్వే అధికారులతో కూడా చర్చించారు. బలరామ్ వెంట ప్రాజెక్ట్ అధికారి పి రవీంద్రచౌదరి, సింగరేణి అడ్వైజర్ సురేంద్ర పాండే, జీఎం సురేశ్ తదితరులు ఉన్నారు. నైనీ బ్లాక్‌కు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుండి స్టేజ్ 2 అనుమతులు లభించిన నేపధ్యంలో దీని అమలుకు తక్షణ ఆదేశాలు జారీ చేసి, ఉత్పత్తి ప్రక్రియ ప్రాంభించేందుకు మార్గం సుగమం చేయాలని అటవీ శాఖ ప్రిన్సిపల్ కన్సర్వేటర్ బిశ్వాల్, ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ పొప్లి, అంగూర్ కలెక్టర్ సిద్ధార్థ శంకర్‌స్వేన్‌ను సింగరేణి డైరక్టర్ బలరాం కోరారు. మరోపక్క ఇటీవల హైదరాబాద్‌లో ఒడిశా ప్రభుత్వం నిర్వహించిన పెట్టుబడుల ఆకర్షణ సదస్సు సందర్భంగా సింగరేణి డైరక్టర్లు చంద్రశేఖర్, బలరామ్‌లు ఆ రాష్ట్ర ముఖ్యకార్యదర్శి సురేశ్ చంద్ర మహాపాత్ర తదితర ఉన్నతాధికారులను కలిసి నైనీ బొగ్గు బ్లాక్ ఉత్పత్తి ప్రక్రియపై చర్చలు జరిపారు.

## దేశవ్యాప్త క్రైస్తవులంతా ఏకం కావాలి

- ఇండియన్ క్రిస్టియన్లుగా గుర్తించాలి
- నేషనల్ క్రిస్టియన్ బోర్డు చైర్మన్ డాక్టర్ జాన్ మాస్కు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 20, ప్రభాతవార్త:** భారత దేశంలో పుట్టి పెరిగిన మమ్మలను దళిత క్రిస్టియన్లుగా, రెడ్డిక్రిస్టియన్‌లుగా, కమ్మ క్రిస్టియన్లుగా కాకుండా ఇండియన్ క్రిస్టియన్లుగా గుర్తించి, సర్టిఫికెట్లను జారీ చేయాలని నేషనల్ క్రిస్టియన్ బోర్డు చైర్మన్ డాక్టర్ జాన్ మాస్కు డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాట నుంచి దాదాపు క్రైస్తవులపై 20వేల దాడులు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ క్రిస్టియన్ బోర్డు ఆధ్వర్యంలో దేశంలో క్రైస్తవుల ఐక్యత అనే అంశంపై గురువారం 'జాతీయ సదస్సు' జరిగింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి క్రిస్టియన్ పాస్టర్లకు, 500మంది పాస్టర్లకు ఇన్సూ రెన్స్‌లు, 30 మందికి డాక్టరేట్లు, మ్యారేజ్‌లైసెన్స్ సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. సదస్సులో డాక్టర్ జాన్ మాస్కు మాట్లాడుతూ భారతదేశ చరిత్ర నిర్మాణంలో క్రైస్తవులు మొదటి వరుసలో ఉన్నారని, భారత్‌పై క్రైస్తవులకు సర్వ హక్కులున్నాయని, క్రైస్తవులంటే మత మార్పిడి చేసేవారుగా చూడడం సరైంది కాదన్నారు. ఇంకా మతప్రచారాన్ని స్వేచ్ఛగా నిర్వహించుకునే పరిస్థితి లేదన్నారు. దేశంలో 8 ఏళ్లుగా క్రైస్తవ పాస్టర్లపై సుమారు 20వేల మందిపై దాడులు జరిగినట్లు తెలిపారు. వీటిలో 15వేల కేసులకు ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల రక్షణకు, సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. ఇక నుంచి క్రైస్తవులంతా దేశ వ్యాప్తంగా ఐకమ త్యంగా ఉండనున్నట్లు తెలిపారు. దేవాలయాలు, మసీదులకు ఇచ్చిన విధంగానే చర్చ్‌లకు కూడా ఉచిత కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో క్రైస్తవులపై అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో దాడులు జరిగితే, తెలం గాణలో దాడులు లేకపోవడం పట్ల హర్షం ప్రకటించారు. రాజకీయాలకు అతీతంగా భారత క్రైస్తవులంతా ఐకమత్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ బోర్డు జాతీయ ప్రధాన కార్యదర్శి సలోమన్ జోబ్, తెలంగాణ, ఎపి అధ్యక్షులు వెంకటరావు, నవీన్‌కుమార్, నాయకులు ఆర్చ్ బిషప్ డాక్టర్ జాన్ అగస్టిన్, సుధా పాల్‌చందర్, పంజాబ్ రాష్ట్ర అధ్యక్షుడు రేవరెండ్ సామ్‌సన్, ఒరిస్సా ప్రతినిధి బిషప్ బీమా రయిత, నెల్లూరు, గుంటూరు ఆర్చ్ బిషప్‌లు తిమోతి, బిషప్ లెవి, డాక్టర్ సాల్మన్ రాజ్, గోనె సాల్మన్ రాజ్, డాక్టర్ జెపి రాజు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ క్రిస్టియన్ బోర్డు జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ జాన్ మాస్కు, సలోమన్ జోబ్ తదితరులు

**isfc**

**ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ ప్రై లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: యూనిట్ 8-2-269/2/52, ప్లాట్ నం.52 సాగర్ సొసైటీ, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034

**స్వాధీనతా ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (అనుబంధం IV) యొక్క విభాగం 8(1) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క విభాగం 13 (4) క్రింద.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3తో చదువబడే విభాగం 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (ఇటుపై ISFC గా రిఫరు చేయబడును) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు ఇటుపై దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహరుణగ్రహీత/హామీదారులకు డిమాండు నోటీసు జారీచేసినారు. డిమాండు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు విఫలమైనందున సాధారణ ప్రజానీకం మరియు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారులకు ఇందుమూలంగా సూచించునది ఏమనగా సదరు నిబంధనల యొక్క నిబంధన 8(1)తో చదువబడే సదరు చట్టం యొక్క విభాగం 13(4) క్రింద అతనిపై సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇటుపై దిగువ పేర్కొన్న ఆస్తులను ISFC తరఫున దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. సాధారణ ప్రజానీకం మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా దిగువ పేర్కొన్న ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలైనా అటుపై తదుపరి వడ్డీతో దిగువ పేర్కొన్న విధంగా మొత్తం కొరకు ISFC యొక్క ఫస్ట్ ఛార్జీకిలోబడి ఉండును.

| క్ర సం. | రుణగ్రహీత/సహరుణగ్రహీతల చిరునామా మరియు ఖాతా నం. | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) | 1. స్వాధీనతా తేదీ 2. డిమాండు నోటీసు తేది 3. బకాయి మొత్తం రూ.లలో |
|---|---|---|---|
| 1 | రుణగ్రహీత మరియు సహరుణగ్రహీతల పేరు మరియు వారి చిరునామా: I.S. డేవిడ్ , ఎ.ప్రియ ప్రొవిడెన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ-123-1-191/3/2, అజయ్‌నగర్, కృషినగర్, హైదరాబాద్-పిన్‌కోడ్: 500 068, 1-101, శక్తినగర్ కాలనీ, కొడంగల్, హైదరాబాద్-పిన్‌కోడ్: 509338. రుణఖాతా నం: 101138000006, 101137000005 & 101137000017. మంజూరు చేసిన రుణం మొత్తం- 101138000006- రూ.29,77,620/- (ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఏడువేల ఆరువందల ఇరవై రూపాయలు మాత్రమే). 101137000005- రూ.5,37,900/- (ఐదు లక్షల ముప్పది ఏడు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే) 101137000017- రూ.2,68,900/- ( రెండు లక్షల అరవై ఎనిమిది వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే). | ఆస్తుల వివరణ: కొడంగల్ గ్రామం వద్ద, కొడంగల్ గ్రామం, కొడంగల్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న, సర్వే నం.1189లోని 440 చ.గ. లేదా 367.8 చ.మీ. విస్తీర్ణం కలిగిన 31 మరియు 47 నం.కలిగివున్న ఓపెన్ ప్లాట్‌గా మార్క్ చేయబడిన భూమి అంతా. సరిహద్దులు: తూర్పు:ప్రతిపాదిత రహదారి. పడమర: ప్రతిపాదిత రహదారి. ఉత్తరం: ప్రతిపాదిత రహదారి. దక్షిణం: ప్లాట్ నం.30 మరియు 48. తనఖాదారు పేరు: ఎ.ప్రియ | 1. 19.10.2022 2. 23.04.2022 3.రూ.41,38,151/- (నలభై ఒక్క లక్షల ముప్పై ఎనిమిది వేల నూట యాభై ఒక్క రూపాయి మాత్రమే) 18.04.2022 నాటికి, చెల్లించవలసిన మరియు బకాయి 19.04.2022 నుండి పూర్తి చెల్లింపు వరకు వర్తించే వడ్డీతో సహా వర్తిస్తుంది. |

ప్రదేశం : మహబూబ్‌నగర్, తెలంగాణ
తేది: 21.10.2022

సం/- అధీకృత అధికారి
ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్


# మారిన ఆర్‌ఓ

≫ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో)ని కోరింది. సీఈఓ పంపిన జాబితాలను పరిశీలించిన కేంద్ర ఈసీ సాయంత్రంలోగా కొత్త ఆర్వో నియామక ఉత్తర్వులను జారీ చేసింది. మిర్యాలగూడ ఆర్డీవోగా పనిచేస్తున్న రోహిత్ సింగ్‌ను మునుగోడు నూతన రిటర్నింగ్ అధికారిగా నియమించింది. ఇప్పటిదాకా విధుల్లో ఉన్న రిటర్నింగ్ అధికారి తనకు లేని అధికారాన్ని ఉపయో గించి గుర్తు మార్చారని ఈసీ ఆక్షేపించింది. రిటర్నింగ్ అధికారి విధి నిర్వహణలో తీవ్ర లోపం ఉన్నట్లు మండిపడింది. ఈ మేరకు ఏకంగా ఆర్వోను మార్చేసింది.

**రోడ్డు రోలర్ వివాదం ఏంటీ?**

నామినేషన్ల ఉపసంహరణ రోజే బరిలో మిగిలిన అభ్యర్థుల గుర్తుల పట్టికను రిటర్నింగ్ అధికారి ప్రకటించాల్సి ఉంటుంది. రిజిస్టర్డ్ పార్టీలు,స్వతంత్రులకు మూడు చొప్పున ఆప్షన్లు ఇస్తారు. ఒకే గుర్తు కోసం ఎక్కువ మంది ఆప్షన్ ఇస్తే డ్రా తీసి కేటాయిస్తారు. అయితే ఈ విషయంలో ఆసక్తికర పరిణామాలు చోటు చసుకున్నాయి. డ్రా తీసి రోడ్డు రోలర్ గుర్తును యుగ తులసీ రిజిస్టర్డ్ పార్టీ అభ్యర్థి శివకుమార్‌కు కేటాయించారు. అదే రోజు రాత్రి రోడ్డు రోలర్ గుర్తును తొలగించాలని అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు చండూరులోని రిటర్నింగ్ అధికారి,నల్లగొండలోని కలెక్టర్ బంగ్లా ఎదుట ధర్నా నిర్వహించారు.


**PUBLIC NOTICE**

The General public hereby informed that **(1) Smt. ANUSHA RAGHAVENDRAN W/o. Sri. RAGHAVENDRAN** aged about 35 years, Occ: Business, **(2) Sri. MARUTHACHALAM S/o Sri. N. MARUTHA CHALAM,** aged about 41 years, Occ: Business, Both are R/o H.No.6-6-34, Flat No.G4, Vijaya Apartments, Kavadiguda, Secunderabad, Telangana State., has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **(1) Smt. ANUSHA RAGHAVENDRAN & (2) Sri. MARUTHACHALAM** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part and Parcel of Open Plot bearing No.786/North Portion, in Survey No.70/ , admeasuring an area 141 Sq.yds., or 117.876 Sq.mts., Situated at "Dharani Venture" Saidapur Village, Yadagirigutta Mandal, Yadadri Bhongir District., Regn. Sub-Dist: Yadagirigutta, Regn. Dist: Nalgonda, G.P. Saidapur, M.P.P. Yadagirigutta, Z.P.P. Yadadri Bhongir, Telangana State and bounded by: North: Neighbour's Land, South: Plot No.786/South Portion, East: 30' Wide Road, West: Neighbour's Land.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Santoshnagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Parvatham Balakrishna, S/o. Parvatham Narsimha,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the piece and parcel of the Open Plot No.13 (South Part), in Sector No.9, admeasuring 185 Sq.yards, or 154.67 Sq.mtrs, in Survey No.101/ , 101/ , 101/ , 101/ , 101/ , 101/ 2, 104/ , 104/ , 104/ , 104/ , 104/ , 104/ , 104/ , 105, 105/ 1, 2, 105/2, 1, 105/ 3, 105/ 4, 105/ 5, 105/ 6, 105/ 7, 105/ 8, 105/ 9, 105/ 10 & 105/ 11, Situated at Adi Balaji Nagar, Jalalpur Village, Bhoodan Pochampally Mandal, Yadadri Bhongir District, under Jalalpur Grampanchayath and Bounded as follows:- NORTH: Plot No.13 North Part in Sector No.9, SOUTH: Plot No.12 in Sector No.9, EAST: 33'-0' Wide Road, WEST: Plot No.11 in Sector No.10, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039. Cell: **9948104019**

**PUBLIC NOTICE**

The General public hereby informed that **(1) Sri. CHEVELLA (CHEVALLA) BALARAJU S/o Sri. YADAIAH @ YADAPPA,** aged about 35 years, Occ: Agriculture & **(2) Sri. CHEVELLA ASHOK S/o Sri. YADAIAH @ YADAPPA,** aged about 30 years. Occ: Agriculture, both are R/o. H.No.1-122, Surepall Village Bhongir Mandal, Yadadri-Bhongir District, Telangana State., have approached the Bhongir Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to (I) Sri. CHEVELLA (CHEVALLA) BALARAJU & (2) Sri. CHEVELLA ASHOK and no claim or no objection of any kind thereafter will be entertained. **SCHEDULE OF THE PROPERTY-I:** All that the South Part of the House Bearing No. 1-156, in Gramakantam, Assessment No.156, Consisting of Ground Floor and First Floor, Ground Floor consists of One Bed Room with Toilet, One Hall, One Pooja Room, One Kitchen Room and Open Place with Parking area, with R.C.C. Roof area 460 Sft., First Floor consists of One bed Room with Toilet, One Hall, One Dining Room, One Pooja Room, one kitchen Room and Balcony, with R.C.C. Roof area 460 Sft., admeasuring an area of 54 Sq. yds., or equivalent to 45.144 Sq.mts., total R.C.C. Roof area 920 Sft., Situated at Surepally Village and Grampanchayath, Bhongir Mandal, Yadadri Bhuvanagiri District, Telangana State and bounded by: NORTH: North Part of the House of Third Party, SOUTH: Plot of Ch. Shankaraiah, EAST: 30' Wide Road WEST: Plot of M. Yadaiah. **SCHEDULE OF THE PROPERTY-II:** All that the South Part of the House Bearing No. 1-156, in Gramakantam, Assessment No. 156. Consisting of Ground Floor and First Floor, Ground Floor consists of One Bed Room with Toilet, One Hall, One Pooja Room, One Kitchen Room and Open Place with Parking area, with R.C.C. Roof area 460 Sft., First Floor consists of One bed Room with Toilet, One Hall, One Dining Room, One Pooja Room, one kitchen Room and Balcony, with R.C.C. Roof area 460 Sft., admeasuring an area of 54 Sq. yds., or equivalent to 45.144 Sq. mts., total R.C.C. Roof area 920 Sft., Situated at Surepally Village and Grampanchayath, Bhongir Mandal, Yadadri Bhuvanagiri District, Telangana State and bounded by: NORTH: House of M. Sudharshan, SOUTH: South Part of the House of Second Party, EAST: 30' Wide Road WEST: Plot of M. Yadaiah.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. Cell: **9346666438**



తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ శాఖ

**ఫారం -VII**
జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి
**రూఢీ ప్రకటన**
(చట్టం 30/2013లోని సెక్షన్ 19(1) లోని సబ్-రూల్(1) (25) ప్రకారం)

జిల్లా కలెక్టర్, ఫైల్ నెం. G/2910/2021 తేది: 16-10-2022
ఫైల్ నెం. సి/874/2021 తేది: -10-2022
గెజిట్ నెం. 40/2022 తేది: 16-10-2022

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలము జంగంపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.207.19 గుంటల భూమిని ప్రజా ప్రయోజనార్థం అనగా నృసింహసాగర్ రిజర్వాయర్ నిర్మించుటకుగాను కాళేశ్వరం ప్రాజెక్ట్ 16 ప్యాకేజిలో భాగంగా ఈ దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినైనది.

కావున యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలము జంగంపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.207.19 గుంటల భూమి ఈ క్రింద అనుబంధములో వివరించిన ప్రకారము పైన తెల్పిన ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైనందున ఇట్టి భూమిని సేకరించుటకు రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము : జంగంపల్లి మండలము : యాదగిరిగుట్ట జిల్లా : యాదాద్రి భువనగిరి

| క్రమ సం. | సర్వే నెం విస్తీర్ణం | భూమి రకం (పట్టా/ ప్రభుత్వ/ ఇనాం) | భూమి రకం (ఖుష్కీ /తరి) | భూ సేకరణ చేయు విస్తీర్ణం | పట్టాదారు పేరు మరియు తండ్రి /భర్త పేరు | అనుభవదారుని పేరు మరియు తండ్రి/ భర్త పేరు | చెట్లు రకం/ నిర్మాణం రకం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 124 0-09 | పట్టా | ఖుష్కీ | 0-09 | తొడిమల రవీందర్‌రెడ్డి తండ్రి : రాజిరెడ్డి | తొడిమల రవీందర్‌రెడ్డి తండ్రి : రాజిరెడ్డి | |
| 2 | 130 0-09 | పట్టా | ఖుష్కీ | 0-09 | తొడిమల క్రిష్ణారెడ్డి తండ్రి : నర్సిరెడ్డి | తొడిమల క్రిష్ణారెడ్డి తండ్రి : నర్సిరెడ్డి | రాళ్లకడీలు-1, ఫెన్సింగ్-1 |
| 3 | 226 7-19 | పట్టా | ఖుష్కీ | 1-00 | ధీరావత్ గోల్యా తండ్రి : లచ్చిరామ్ | ధీరావత్ గోల్యా తండ్రి : లచ్చిరామ్ | సీతాఫలాలు-6, బోర్-1,చింత-1 కుంకుడు-1, టేకు-8 |
| | | పట్టా | ఖుష్కీ | 0-30 | ధీరావత్ కమలమ్మ తండ్రి : హర్యా | ధీరావత్ కమలమ్మ తండ్రి : హర్యా | సీతాఫలాలు-1, పైప్‌లైన్-01, బోర్-1,టేకు-8, వేప-1 |
| 91 | | | | | ధీరావత్ రామారావు తండ్రి:నర్సు | ధీరావత్ రామారావు తండ్రి:నర్సు | బోరు-2,సీతాఫలం-8, తాటి-2,రాళ్ళ గోడ-1,వేప-3, సిటీతొట్టి-1 |
| 92 | | | | | ధీరావత్ కుర్ర తండ్రి:నర్సు | ధీరావత్ కుర్ర తండ్రి:నర్సు | బోరు-5,తాటి-10, రాళ్ళగోడ-1,ఆరె చెట్టు-1,పైప్‌లైన్-1, సిటీతొట్టి-1,రేకుల షెడ్-1,గోడ-1,మటి-1 |
| 93 | | | | | భూరెడ్డి మహిపాల్‌రెడ్డి తండ్రి:సత్యనారాయణ | భూరెడ్డి మహిపాల్‌రెడ్డి తండ్రి:సత్యనారాయణ | బోరు-3,పైప్‌లైన్-1 గోడ-1,చింత-4, తుమ్మ-3,వేప-6, తాటి-18,రేకుల షెడ్-1,రాళ్ళగోడ-1, గోడ-1,సీతాఫలం-20,సిటీతొట్టి-1 |

సెక్షన్ (15) చట్టము 30/2013 క్రింద భూసేకరణపై అభ్యంతరాలు రానందున ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి ప్రాజెక్టు నిర్మాణము భూసేకరణ ద్వారా (-) కుటుంబాలు పై గ్రామములో నిర్వాసితులు గావించబడుదురు.

భూసేకరణ తలపెట్టి భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్స్ మరియు ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళల్లో జిల్లా కలెక్టరు యాదాద్రి భువనగిరి మరియు భూసేకరణాధికారి మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, భువనగిరి గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ మండలాధికారి, భువనగిరి
సం/- జాయింట్ కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/-జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR.NO: 777/LA/PP/Advt/Pub/2022-23


## బంజారాహిల్స్ ఘటనపై గవర్నర్ దిగ్భ్రాంతి

నివేదిక ఇవ్వాలని ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** బంజారాహిల్స్‌లోని ఓ పాఠశాలలో చిన్నారిపై లైంగిక దాడి ఘటన తీవ్ర దిగ్భ్రాంతి మనోవేదనకు గురి చేసిందని తెలంగాణ గవర్నర్ తమిళిసై తెలిపారు. దారుణానికి పాల్పడిన నిందితుడిపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఉదంతంపై ప్రభుత్వం నుంచి సవివర నివేదిక కోరారు. మరోవైపు లైంగిక దాడి ఘటనపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి సఫిల్‌గూడలో ఉన్న ఆ పాఠశాల ప్రధాన శాఖ వద్ద ఆందోళనకు దిగారు. సఫిల్‌గూడ బ్రాంచి ప్రిన్సిపల్‌ను కూడా తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు భారీగా మోహరించారు. ప్రిన్సిపల్‌ను ఇప్పటికే తొలగించామని పాఠశాల మేనేజర్ తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పాఠశాల ప్రిన్సిపల్‌పై బంజారాహిల్స్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

## ఇసిపై బిజెపి ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** మునుగోడు రిటర్నింగ్ అధికారి(ఆర్వో) బదిలీ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను బిజెపి ఏ విధంగా దుర్వినియోగం చేస్తుందో తెలిపేందుకు ఇది మరో తార్కాణమని ఆయన విమర్శించారు. గుర్తు అంశంలో మునుగోడు ఆర్వోపై ఈసీ వేటు వేసిన నేపథ్యంలో కెటిఆర్ స్పందించారు. పార్టీలకు అతీతంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి అద్దంపట్టే విధంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘంపై బిజెపి ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోం దని పేర్కొన్నారు.

## బాణాసంచా గోదాంలో భారీ పేలుడు

నలుగురు దుర్మరణం

**భోపాల్, అక్టోబరు 20 :** బాణాసంచా నిల్వ చేసిన గోదాంలో భారీ పేలుడు సంభవించి నలుగురు మృతి చెందారు. ఈ విషాద ఘటన మధ్యప్రదేశ్ మొరేనా జిల్లా బన్మోర్‌నగర్‌లో జరిగింది. పేలుడు ధాటికి బాణాసంచా నిల్వ ఉంచిన ఇళ్లు పూర్తిగా ధ్వంసమైంది.

## 'ఐక్యూ' గీతాలు

కాయగూరల సాయిచరణ్, పల్లవి, ట్రాన్సీ హీరో, హీరోయిన్లుగా, దర్శకుడు జి ఎల్‌బి శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న వైవిధ్యభరితమైన




చిత్రం ఐక్యూ..కెఎల్పీ మూవీస్ బ్యానర్ పై కాయ గూరల లక్ష్మీపతి నిర్మిస్తు న్నారు. ఈసినిమాలో కాయ గూరల లక్ష్మీపతి, పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రత్యేక పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రంలో సుమన్,సూర్య, బెనర్జీ, సత్య ప్రకాష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆడియో రిలీజ్ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు.

## చిత్తూరు యాసకోసం చాలా కష్టపడ్డా



విష్ణు మంచు టైటిల్ పాత్రలోనటిస్తున్న చిత్రం జిన్నా. తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రాన్ని అవా ఎంటర్‌టైన్ మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నాయి. ఈషాన్ సూర్య దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 21న విడుదల కానుంది. ఈనేపథ్యంలో విష్ణు మంచు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..ఇప్పటి వరకు ఈసినిమాను రెండు షోలు వేసి ప్రివ్యూ చూపించాం.. అందరూ విపరీతంగా ఎంజాయ్ చేశారు. ఇంటర్వెల్‌కు అందరూ షాక్ అవుతారు. నాకు యాక్షన్ కామెడీ జానర్ కలిసి వచ్చింది.. నాకు వచ్చిన హిట్లన్నీ కూడ ఆ జానర్‌లో చేసినవే.. నా క్యారెక్టర్ పేరు జి.నాగేశ్వరరావు జీనా అని పిలిస్తేబాగోదు అందుకే జిన్నా అని టైటిల్ పెట్టాం.ఈ సినిమా కోసం చిత్తూరుయాస మాట్లాడాల్సి వచ్చింది.. ఆ యాస కోసం కష్టపడ్డాను.. మూల కథ జి.నాగేశ్వరరెడ్డిగారిదే.. కోన వెంకట్‌గారు పూర్తిగా రెడీ చేశారు. నా కెరీర్ బెస్ట్ ఆల్బమ్ అవుతుంది.. జిన్నా అనేది నలుగురు స్నేహితుల కథ.. యాక్షన్ కామెడీ జానర్‌లో సినిమాను చేయాలని అను కుంటున్నారు. త్వరలో శ్రీను వైట్ల గారితో మూవీ కచ్చితంగా ఉంటుంది.




## చాలా గర్వంగా ఉంది:



టాలీవుడ్ స్టార్ హీరో కార్తీ తాజా చిత్రం 'సర్దార్'. ఈనెల 21న రిలీజ్‌కు రెడీ అయిన సంగతి తెలిసిందే.. ఈచిత్రంలో రాశీఖన్నా, రజీషా విజయన్ హీరోయిన్లుగా నటించారు. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ భారీస్థాయిలో నిర్మించారు.. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. యాక్షన్ థ్రిల్లింగ్ మూవీగా తెరకెక్కింది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా ఇర్వహించారు.. అన్నపూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అక్కినేని నాగార్జున మాటా ్లడుతూ, కార్తీతో కలిసి ఊపిరి సినిమా చేసిన ఎక్స్‌పీరియన్స్ నేను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. అన్నయ్య సూర్య ఒక పెద్ద సూపర్‌స్టార్

### 'సర్దార్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అక్కినేని నాగార్జున

అయినప్పటికీ కూడ బయటకు వచ్చి తనను తాను నటుడిగా ప్రూవ్ చేసుకున్నాడని అన్నారు. అదేవిధంగా తెలుగులో చిరంజీవిగారి తమ్ముడు పవన్‌కల్యాణ్, కన్నడలో పునీత్‌రాజ్‌కుమార్ వంటివారుకూడ అదే తరహాలో గొప్ప పేరు అందుకున్నారని చెప్పారు. సర్దార్ మూవీ గురించి చెప్పాలంటే పిఎస్ మిత్రన్ ఎంతో అద్భుతంగా తీశారన్నారు. ట్రైలర్ అయితే అదిరిపోయిందనాను. తప్పకుండా అక్టోబర్ 21న రిలీజ్ కానున్న ఈచిత్రం సూపర్‌హిట్ అందుకుని అనందాన్నిస్తుందనే నమ్మకం ఉంద న్నారు. ఇలాంటి మంచి కంటెంట్ ఉన్న మూవీ తెలుగులో రిలీజ్ చేస్తుండటం గర్వంగా ఉందన్నారు.. హీరో కార్తీ మాట్లాడుతూ, తనకెంతో ఇష్టమైన నాగార్జునగారు ఈ ఈవెంట్‌కు గెస్ట్‌గా రావటం ఆనందంగా ఉందన్నారు. తొలిసారిగా ఇందులో తండ్రి, కొడుకులుగా నటిస్తున్నానని, గతంలో మిత్రన్‌గారు అభిమన్యుడు మూవీలో డిజిటల్ క్రైమ్‌కు సంబం ధించిన అంశాన్ని చూపించి ఏ విధంగా ఆడియెన్స్ మెప్పు పొందారో, అదేవిధంగా ఇందులో కూడ మన కళ్ల ముందు ఉండి మనం పట్టించుకోని ఒక ముఖ్యఅంశాన్ని తీసుకుని గ్రాండ్‌గా తెరకెక్కించారని అన్నారు. టీం మొత్తం కూడ పాన్‌ఇండియా మూవీ తరహాలో ఎంతో కష్టపడిందని అన్నారు. తప్పకుండా నేను ఎంతో ప్రేమించే తెలుగు ఆడియెన్స్ ఈ మూవీని ఆదరిస్తారని అనుకుంటున్నానని అన్నారు. హీరోయిన్ రజీషా విజయన్ మాట్లాడుతూ, గీతాంజలి మూవీ చూసి నాగార్జునగారి ఫ్యాన్ అయ్యానని చెప్పారు.. ఆలాంటి స్టార్ నేడు మా మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా రావటం ఆనందంగా ఉందన్నారు. ఈ చిత్రంలో ఇందిరా పాత్రలో నటించానని, తప్పకుండా ఆ పాత్ర ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందని అన్నారు.. నటి లైలా మాట్లాడుతూ, చాలా గ్యాప్ తర్వాత సర్దార్ మూవీ చేసినట్టు తెలిపారు.. ఇందులో కార్తీ ఎంతో అద్భుతంగా పెర్ఫార్మ్‌చేశారని అన్నారు.

## 'కేజీఎఫ్' తాతయ్య మెయిన్‌రోల్



కేజీఎఫ్ తాతయ్య కృష్ణోజీరావు ప్రధానపాత్రలో కేసరిఫిలిం కాప్చర్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'ఒక సెక్సెంట్ కథ'.. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశా రు. ట్రైలర్ లో ఈచిత్రం కథా నేప థ్యాన్ని చూపిం చారు. సినీ జూనియర్ ఆర్టిస్టుగా పని చేసిన నారా యణ ఆలియాస్ నానో నారా యణ కేజీ ఎఫ్ సినిమా తర్వాత చాలా పాపులర్ అయ్యారు. ట్రైలర్‌లో కామెడీ, లవ్, డ్రామా ఎమోషన్స్ అన్నీ ంఉటాయి. అరవ్ రిషిక్ నేపథ్యం సంగీతం డీసెంట్‌గా ఉంది.. త్వరలోనే ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించ నున్నారు.

## 'తోడేలు'గా రాబోతున్న 'బేడియా'



బాలీవుడ్ యంగ్‌స్టార్ వరుణ్‌థావ్ కొత్త చిత్రం బేడియా ఈచిత్రం ట్రైలర్ వచ్చేసింది.. హారర్ కామెడీ ఎలిమెంట్స్‌తో సాగిన ఈట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. ఇండియన్ స్క్రీన్‌పై తొలి క్రియేచర్‌కామెడీ జానర్ మూవీ గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు దర్శకుడు అమర్ కౌశిక్.. ఈ సినిమాను తెలుగులో 'తోడేలు' పేరుతో విడుదల చేస్తున్నారు. కృతిసనన్ హీరో యిన్‌గా నటిస్తోంది.. జియో స్టూడియోస్ సమర్పణలో మ్యాదాక్ ఫిలింస్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. దినేష్ విజాన్ నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. హీరో వరుణ్ ధావన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టి పదేళ్లవుతున్న సందర్భగా తోడేలు ట్రైలర్‌ను విడుదల చేశారు..కాగా బేడియా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో నవంబర్ 25న విడుదల కానుంది. అరుణాచల్ అడవుల నేపథ్యంలో బేడియా కథ సాగుతుంది.. ట్రైలర్ విడుదల సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, ఈ కథను ఫైనల్ చేసినపుడే ఈచిత్రాన్ని ఇంత భారీ స్కేల్‌లో నిర్మించాలని నిర్ణయించామని, దేశ, విదేశాల్లో పేరున్న విఎఫ్ఎక్స్ కంపెనీలు మా చిత్రానికి పనిచేశాయని తెలిపారు. కుటుంబ సమేతంగా ప్రేక్షకులు థియేటర్లలో ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. త్రీడీ ఫార్మాట్‌లోనూ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండటం విశేషం.

### పక్కా పైసా వసూల్ అయ్యే మూవీ..



అందాల భామ పాయల్‌రాజ్‌పుత్.. తాజా గా డైనమిక్ హీరో మంచువిష్ణుతో కలిసి 'జిన్నా' చిత్రంలో నటిస్తోంది.. ఈచిత్రంలో సన్నీలియోన్ కూడ నటిం చటం విశేషం.. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఈ చిత్రం రూపొందు తోంది.. ఈషాన్ సూర్య దర్శకత్వం వ హించారు.. జి.నాగేశ్వరరెడ్డి కథ అందిం చిన ఈచిత్రానికి కోన వెంకట్ స్క్రిప్టు అందించటమే కాకుండా క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరి స్తున్నారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందించిన ఈచిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసంద్భంగా హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. లాక్‌డౌన్ సమయంలో చాలా స్టగుల్ ఫేస్ చేశాను. నాకు దగ్గరైన వ్యక్తిని కోల్పోయాను..లైఫ్ అంటే ఏంటి అనేది దాని నుంచి చాలా నేర్చుకున్నాను.జిన్నా సినిమా విషయానికొస్తే.. నాకు మోహన్‌బాబుసార్ ఫోన్‌చేసి అనగనగా ఓ అతిథి సినిమాలో చాలా బాగా నటించావు అని అనటం చాలా గ్రేట్‌గా ఫీలయ్యా.. నిజం చెప్పాలంటే ఆ సినిమా నాకు ఒక యాక్ట్రెస్‌గా చాలా సంతృప్తి నిచ్చింది.. ఆ తర్వాత రెండు నెలలకు జిన్నా ప్రాజెక్టులో వర్క్‌చేసే అవకాశం వచ్చిం ది. జిన్నా మూవీలో నటించే అవకాశం రావటానికి ప్రధానకారణమైన మోహన్‌బాబుగారికి బిగ్ థాంక్స్ చెప్పు కుంటున్నాను.. నా క్యారెక్టర్ వెరీ యూనిక్‌గా ఉంటుంది. విలేజ్ గర్ల్‌గా స్వాతి అనే పాత్రలో పికిల్స్ అమ్మే అమ్మాయిగా నటించా.. ఇది పక్కా పైసా వసూల్ అయ్యే మాస్ రొమాంటిక్, యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ.





## 'స్లమ్ డాగ్ హజ్బెండ్'

సంజయ్‌రావు హీరోగా మైక్ మూవీస్ నిర్మిస్తున్న కామికల్ ఎంటర్‌టైనర్ 'స్లమ్ డాగ్ హజ్బెండ్', ప్రణవి మానుకొండ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంతో ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాధ్ శిష్యుడు డాక్టర్ ఎఆర్ శ్రీధర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి నిర్మాతలు. ఈచిత్రంలో బ్రహ్మాజీ,సప్తగిరి కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. చిత్రీకరణ తుదిదశల్లో ఉంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఫ్రస్టేషన్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. పాట కాన్సెప్ట్ బాగుందని, టీంకు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. చమ్మక్ చంద్ర, గుండు సుదర్శన్ , ఫిష్ వెంకట్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

## టోక్యోలో ఆర్ఆర్ఆర్ టీం

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శక దిగ్గజం రాజమౌళి కలిసి చేసిన భారీ పాన్‌ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్ అనే విషయం అందరికీ విదితమే.. ఈచిత్రం మొదటి నుంచి సెన్సేషన్ హైప్‌ను క్రియేట్ చేసింది..వీరి ముగ్గురి కాంబినేషన్ ఇండ్రస్టీలో నెవర్‌బిఫోర్



కాంబినేషన్‌గా చరిత్రలో నిలిచింది.. ఈచిత్రం ఇప్పటికే ఇండియాతోపాటు యుఎస్‌లో భారీ రికార్డులు క్రియేట్ చేసింది.. ఈ చిత్రం రిలీజ్ అయిన చాన్నాళ్ల తర్వాత మళ్లీ ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లోకన్పించారు..తాజాగా జపాన్ ఈచిత్రం విడుదల కాబోతోంది. ప్రమోషన్లలో భాగంగా జపాన్ వెళ్లిన వీరు అక్కడ మీడియాతో కాసేపు ముచ్చటించారు. దీనికి సంబం ధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి..

### ఓటిటి కబుర్లు: 'ఒకే ఒక జీవితం'..



టాలీవుడ్‌లో తాజాగా విడుదలై హిట్ అందుకున్న చిత్రం 'ఒకే ఒక జీవితం'.. ఈచిత్రాన్ని శ్రీకార్తీక్ తెరకెక్కించారు.. ఈచిత్రంలో యంగ్ హీరో శర్వా నంద్, ప్రియదర్శి హీరో హీరోయిన్లుగా నటిం చారు. ఇపుడు ఓటిటిలోకి వచ్చేసింది.. సోనీలివ్ ఈచిత్రం ఓటిటి హక్కులను సొంతం చేసుకుంది. తాజాగా ఈచిత్రం స్ట్రీమింగ్ అవుతోంది.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన ఈచిత్రంలో అక్కినేని అమల కీలకపాత్రలో ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే.






# చర్మాన్ని మెరిపించే 'ఆయిల్ క్లెన్సింగ్'

**ఏ చర్మానికి ఏ నూనె?**
జిడ్డు చర్మం, పొడి చర్మం, కాంబినేషన్ స్కిన్..ఇలా ఒక్కొక్కరి చర్మతత్వం ఒక్కోలా ఉంటుంది. ఈ క్రమంలో ఆయిల్ క్లెన్సింగ్ కోసం ఆయా చర్మతత్వాల్ని బట్టి నూనెల్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.

- జిడ్డు చర్మం ఉన్న వారు గ్రేప్‌సీడ్ ఆయిల్, గుమ్మడి గింజల నూనె, సన్‌ఫ్లవర్



వంటి నూనెల్ని ఎంచుకోవచ్చు.
- మొటిమలతో బాధపడే వారు జొజోబా, ఆముదం నూనె ఉపయోగించవచ్చు.
- సున్నితమైన చర్మం గల వారు క్యామెల్లా ఆయిల్ (గులాఈని పోలి ఉండే పువ్వు నుంచి తీసిన నూనె)వాడచ్చు.
- ఇక పొడి చర్మతత్వం గల వారికి అవకాడో, బాదం, ఆలివ్ నూనె చక్కటి ఎంపిక.

ఈ నూనెలన్నీ సూపర్‌మార్కెట్లలో దొరుకుతాయి. అయితే వాటిని ఎంచుకునే ముందు, వాడే ముందు ఓ సారి లేబుల్ కూడా చదివితే.. దానిపై ఉన్న సూచనల ప్రకారం ఫాలో అయిపోవచ్చు.

**ఇలా శుభ్రం చేసుకోవాలి..**
ఇంట్లో ఉన్నా, వృత్తి ఉద్యోగాల రీత్యా బయటికి వెళ్లినా వాతావరణంలోని దుమ్ము, ధూళి చర్మం రంధ్రాల్లోకి చేరి మొటిమలు, మచ్చలు బ్లాక్‌హెడ్స్, మృతకణాలు.. వంటి పలు సౌందర్య సమస్యలకు దారితీస్తుంది. అయితే చర్మంపై చేరిన ఈ వ్యర్థాలను తొలగించుకోవడానికి ఆయిల్ క్లెన్సింగ్ చక్కగా ఉపయోగపడుతుంది ఇందుకోసం..

- ముందుగా మీ చర్మతత్వాన్ని బటి టీస్పూన్ నూనెను అరచేతుల్లోకి తీసుకొని బాగా మర్దన చేయాలి. తద్వారా ఆ నూనె కాస్త వేడెక్కుతుంది.
- ఇప్పుడు ఆ నూనెను మెడ దగ్గర్నుంచి గడ్డం బుగ్గలు, నుదురు దాకా గుండ్రంగా తిప్పుతూ పైపైపుగా మర్దన చేసుకుంటూ రావాలి. ఇలా రెండు చేతులతో ముఖానికి రెండువైపులా మసాజ్ చేస్తూ నూనెను పట్టించాలి.
- ఈ క్రమంలో ముఖ చర్మంలోని రంధ్రాల్లోకి నూనె బాగా ఇంకి.. అక్కడ పేరుకున్న దుమ్ము ధూళి, మేకప్ అవశేషాలను మెత్తబరుస్తుంది.
- ఇలా కొన్ని నిమిషాల పాటు ఆయిల్‌తో మర్దన చేసుకున్నాక కాస్త వేడిగా ఉన్న నీటిలో ముంచి పిండిన శుభ్రమైన క్లాత్‌ను ముఖంపై వేసుకొని రిలాక్స్‌వ్వాలి.
- పది నిమిషాలయ్యాక అదే క్లాత్‌తో జిడ్డు లేకుండా ముఖాన్ని తుడుచుకోవాలి.
- ఈ క్రమంలో నూనె చర్మ రంధ్రాల్లోకి చేరిన దుమ్ము-ధూళి, మేకప్ అవశేషాలను తొలగిస్తే.. వేడి నీళ్ల జిడ్డును తొలగించి చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.
- ఒక ఇప్పుడు పొడి వస్త్రంతో తుడిచేసుకుంటే ఆయిల్ క్లెన్సింగ్ పూర్తయినట్లే! ఒకవేళ మీది పొడి చర్మమైతే ఈ ప్రక్రియ పూర్తయ్యాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మాత్రం మరవద్దు. ❑



# ప్రాచీన హస్తకళలకు.. ఆధునిక హంగులు..



ప్రతి దాంట్లోనూ కొత్తదనం కోరుకుంటోంది నవతరం.. దీని ప్రభావం ప్రాచీన హస్తకళల పైనా పడుతోంది. ఫలితంగా ఆయా కళాకారులు జీవనోపాధి కోల్పోతున్నారు. ఈ పరిస్థితి ముంబయికి చెందిన డాక్టర్ మేఘా ఫన్సల్కర్‌కు మింగుడు పడలేదు. అందుకే ప్రాచీన కళలకు ఆధునిక హంగులద్దుతూ ఎన్నో సృజనాత్మక డిజైన్లను మార్కెట్లోకి తీసుకురావడంతో పాటు కళాకారుల పొట్ట నింపుతున్నా రామె. ఇందుకోసం ఏకంగా ఓ స్వచ్ఛంద సంస్థనే నెలకొల్పి దేశ, విదేశాలకు ఇక్కడి కళా సంస్కృతుల్ని పరిచయం చేస్తున్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోన్న తన సంస్థ గురించి మేఘ ఏం చెతుతున్నారో తెలుసుకుందాం..

ముంబయిలో పుట్టి పెరిగిన మేఘ అహ్మదాబాద్‌లోని సిఇపిటి యూనివర్సిటీలో ప్లానింగ్ (అర్బన్/ రీజనల్ ప్లానింగ్) విభాగంలో మాస్టర్స్ పూర్తి చేశారు. ఈ రంగంలో 20 ఏళ్లకు పైగా అనుభవం గడించిన ఆమె.. 2007 నుంచి ప్రపంచ బ్యాంకులో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామీణ-పట్టణ ప్రాంతాల్లో నీరు, పారిశుధ్యానికి సంబంధించిన పలు ప్రాజెక్టుల్లో భాగమవుతుంటారామె.

**మహిళాభివృద్ధే ధ్యేయంగా..** అయితే తన వృత్తిలో భాగంగా ఆయా రాష్ట్రాలను సందర్శించిన ఆమె సమాజ అభివృద్ధికి అడ్డుపడుతోన్న మరో సమస్యను గుర్తించింది. అదే ప్రాచీన హస్తకళలకు, వాటిని తయారుచేసే కళాకారులకు సరైన ఆదరణ లేకపోవడం. అలాగే వారి చేతుల్లో రూపుదిద్దుకుంటోన్న వస్తువుల్ని మార్కెటింగ్ చేయడంలోనూ పలు లోపాలున్నా యని తెలుసుకుందామె. దీనివల్ల దేశంలోని ప్రాచీన కళలు అంతరించిపోవడంతో పాటు ఆయా కళాకారులకూ పూట గడవడం కష్టంగానే ఉందన్న విషయం గుర్తించింది. ఈ పరిస్థితిలో ఎలాగైనా మార్పు తీసుకురావాలనుకుంది. ఈ ఆలోచనతోనే టిసిర్ ఆర్టిషన్ ట్రస్ట్ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించింది మేఘ. గ్రామీణ మహిళా స్వయ సహాయక బృందాలు, ఇతర కళాకారులు రూపొందించే ఆయా ఉత్పత్తులకు ఈ కాలానికి తగినట్లుగా సృజనాత్మక డిజైన్లను జోడించడంతోపాటు మార్కెటింగ్ అంశాల్లో మద్దతుగా నిలవడం ఈ ట్రస్ట్ ముఖ్యోద్దేశం తద్వారా మహిళాభివృద్ధికి కృషి చేయడంతోపాటు.. పరోక్షంగా ఇలా చేకూరిన డబ్బుతో వారి కూతుళ్ల విద్యాభివృద్ధికీ తోడ్పడుతోంది మేఘ.

**ఈ కళలకు చేయూత!** దక్షిణాసియా మొత్తం మీద సుమారు వంద కళారూపాలకు కొత్తదనం జోడిస్తోన్న ఈ సంస్థ నెట్‌వర్క్‌లో.. సుమారు పది వేల మంది కళాకారులు, స్వయం సహాయక బృందాలు భాగమయ్యారు. ఇక మన దేశంలో సుమారు 18 రాష్ట్రాల్లో వెయికి పైగా స్వయం సహాయక బృందాలు ఈ సంస్థతో అనుసంధానమై పనిచేస్తు న్నాయి. ఈ సంస్థ చేయూతనిస్తోన్న కళల్లో.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చీరాల చేనేత-కలంకారీ ఉత్పత్తులతో పాటు కాంజీవరం (తమిళనాడు). చెన్నపట్నం బొమ్మలు (కర్ణాటక), వర్లి-వెదురు ఉత్పత్తులు (మహారాష్ట్ర), ఎంబ్రాయిడరీ-టై అండ్ డై (రాజస్థాన్), మధుబనీ పెయింటింగ్స్ (బిహార్), టస్సర్ (ఛత్తీస్‌గఢ్), పట్టచిత్ర(ఒడిశా).. వంటివి కొన్ని.



**సాంకేతికత ఊతంగా..** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సమాజంలో ఉన్న పేదరికం చాలావరకు అంతమొందుతుందంటారు మేఘ. 'మహిళల ఆర్థిక స్వావలంబనకు, దేశాభివృద్ధికి చాలా దగ్గరి సంబంధం ఉంది. అందుకే ఈ తరం అమ్మాయిలకు కొత్త నైపుణ్యాలు. ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నది నా లక్ష్యం. ప్రాచీన కళలకు కొత్త రూపమివ్వడమే కాదు.. వ్యక్తిగత అభిరుచులను బట్టి కొత్త వస్తువులు ఉత్పత్తి చేయడం పైనా దృష్టి పెట్టాం. ఇక మా ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో ఆదరణ పెంచడానికి సాంకేతికతను వేదికగా చేసుకున్నాం. ఈ క్రమంలో సొంతంగా వెబ్‌సైట్, ఆయా ఉత్పత్తులకు సంబంధించి ప్రత్యేకంగా ఈ -కామర్స్ పోర్టల్, ప్రాంతీయ భాషల్లో కమ్యూనిటీ యాప్స్.. వంటివెన్నో అందుబాటులోకి తెచ్చాం.' అంటూ తన సంస్థ కార్యక్రమాల గురించి చెప్పుకొచ్చారామె. సమాజాభివృద్ధి కోసం ఆమె చేస్తోన్న కృషికి గుర్తింపుగా 2021లో 'విమెన్ పవర్ సమిట్ అవార్డు'తో పాటు పలు పురస్కారాలూ అందుకున్నారు మేఘ. ❑

# దీపావళికి స్వీట్లు..

దీపావళి సందర్భంగా ఇళ్లల్లో చేసిన స్వీట్లు.. 'న్ను తినవా..?' అంటూ ఊరిస్తున్నాయి. కనీసం నన్ను టేస్ట్ చేయవా అని రెచ్చగొడుతున్నాయి. ఓవైపు నోరూరించే స్వీట్లు.. తిందామంటే డయాబెటిస్. మరెలా..?

- డయాబెటిస్ సమస్య వెన్నాడుతున్నా.. తీపి ముట్టుకోకుండా ఈ పండుగను హ్యాపీగా జరుపుకోవచ్చు. పండుగ రేపే.
- చాక్లెట్ తినాలనిపిస్తే.. డార్క్ చాక్లెట్ తినండి. ఇందులో చక్కెర కంటెంట్ తక్కువగా ఉంటుంది.



- స్వీట్స్‌తో పాటు సాయంత్రం కాగానే ఇంట్లో స్పైసీ స్నాక్స్ కూడా ఊరిస్తూ ఉంటాయి. ఊహూ.. వాటి ముఖం కూడా చూడొద్దు. వాటి బదులు వాల్ నట్స్, ఎండిన విత్తనాలు, పండ్లతో మీ కడుపు నింపుకోండి. మీరు తినే భాగ్యం ఆ స్నాక్స్ లేదనుకుని వదిలేయండి.
- మీరు ఏది తిన్నా.. ఎంత తిన్నా.. ఉదయం వీలైతే సాయంత్రం కూడా నడకకు వెళ్లడం మాత్రం మానొద్దు. రోజుకు కనీసం 30 నిమిషాలపాటు వ్యాయామం చేయడం మరిచిపోవద్దు. ఇవిపాటిస్తూ పండుగను హ్యాపీగా జరుపుకోండి. ❑

# రంగురంగు నీటి దివ్వెలు



**కార్తీక మాసంలో** రంగురంగుల దీపాలు వెలిగిస్తాం. అయితే కాస్త వెరైటీగా నీళ్లలో వెలిగే దీపాలు తయారు చేసి వెలిగించి ప్రత్యేకంగా ఈ మాసం జరుపుకుదాం. నీళ్లలో వెలిగే రంగురంగుల దీపాలను తయారు చేయడం సులువే

- గాజు గ్లాసు తీసుకుని అందులో నీళ్లు పోయండి. అందులో కొద్దిగా ఫుడ్ కలర్ లేదా వాటర్ కలర్‌కలపండి. తరువాతకొన్ని చమ్కీలు వేయండి.
- సూవసన కోసం పెర్ఫ్యూమ్ లేదా ఎసెన్షియల్ అయిల్ నాలుగైదు చుక్కలు వేయండి.
- కాస్త మందంగా ఉన్న కవర్ తీసుకుని గాజు గ్లాసు సైజులో సరిగ్గా ఇమిడేలా గుండ్రంగా కత్తిరించాలి. దీపం వత్తి పెట్టేందుకు కవర్ మధ్యలో చిన్న రంధ్రంచేయాలి.
- వత్తిని కవర్ రంధ్రంలో నుంచి పెట్టాలి. కింది భాగం మరీ పొడవు లేకుండా చూసు కోవాలి. పొడవు ఎక్కువ ఉంటే కత్తిరించాలి.



- గాజు గ్లాసులో నూనె పోయాలి. నీళ్లపై నూన పోసినా, నూనెపై పొర మాదిరి తేలుతుం దన్న విషయం తెలిసిందే. మందపాటి లేయర్‌లా నూనె పోయాలి.
- వత్తిని అమర్చిన కవర్‌ను గ్లాసులో నీటి పైన పెట్టాలి. పై భాగంలో ఉన్న వత్తిని నూనెతో తడపాలి.
- ఇప్పుడు దీపం వెలిగించాలి.
- ఆకర్షణీ యమైన రంగురంగుల క్యాండిల్ వెలు గులు జిమ్ము తుంది.
- చమ్కీలు కాకుండా రంగురంగుల గులక రాళ్లు, పూసలు, ప్లాస్టిక్ పూలు కూడా ఎంచుకోవచ్చు.
- ఇప్పుడు ఆధునీకంగా బ్యాటరీతో నీటి దీపాలు వెలిగేవి మార్కెట్‌లోకి వచ్చాయి అవి చాల అందగా వెలుగు తున్నాయి.




# లంచ్ తర్వాత నిద్రొస్తోందా?

మధ్యాహ్నం భోజనం చేశాక.. చాలా మంది నిద్రొచ్చి నట్లుగా, మగతగా ఫీలవుతుంటారు. మరి, ఇంట్లో ఉంటే కాసేపు కునుకు తీయచ్చు. కానీ చాలామంది ఆ సమయంలో ఆఫీస్‌లో ఉంటారు. ఇలా మగతగా ఉన్నప్పుడు చేసే పనిపై ఏకాగ్రత పెట్టలేం. అలాగని కాసేపు రిలాక్స్‌వు దామంటే కురక పోవచ్చు. అందుకే ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే కొన్ని అంశాలు దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో చూసేద్దామా?!



- తిన్న వెంటనే శరీరం రిలాక్స్‌వుతుంది. దంతో నిద్రొచ్చినట్లుగా అనిపిస్తుంది. కాబట్టి తిన్న వెంటనే మీ సీట్లో వాలిపోకుండా. ఓ పది నిమిషాల పాటు నడక మంచిదంటున్నారు నిపుణులు. దీనివల్ల శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు పెరిగి అవయవాలకు రక్తప్రసరణ మెరుగవుతుంది. తద్వారా శరీరం తిరిగి శక్తిని కూడగట్టుకుంటుంది. ఫలితంగా అలసట, నీరసం, మగతగా అనిపించడం వంటివన్నీ దూరమవుతాయి.
- నిద్రొచ్చినప్పుడు చాలామంది చిప్స్/బిస్కట్స్ లాంటివి తింటూ నిద్రను దూరం చేసుకోవాలనుకుంటారు. అయితే వీటికి బదులుగా చూయింగ్‌గమ్ నమిలితే నిద్ర మత్తు వదిలిపోతుంది అని చెబుతోంది ఓ అధ్యయనం. అయితే అది కూడా ఐదు నుంచి పది నిమిషాలు చాలట.!
- శరీరం డీహైడ్రేషన్ గురైనా అలసిపోయినట్లుగా అనిపిస్తుంది. కాబట్టి రోజూ సరైన మోతాదులో నీళ్లు తాగడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. అలగే మధ్యాహ్నం బోజనం తర్వాత కూడా కొంత విరామం ఇచ్చి నీళ్లు, ఇతర పానీయాలు తీసుకోవడం వల్ల శరీరం పునరుత్తేజితమవుతుంది.
- మధ్యాహ్న భోజనంలో మనం తీసుకునే కొన్ని



ఆహార పదార్థాలు కూడా మగతగా అనిపించేలా చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా న్యూడుల్స్ బర్గర్స్, వేపుళ్ల, దోసె, బిరియానీ, వంటివి తీసకోవడం వల్ల శరీరంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. దీనివల్ల అలసట అలసట, నీరసం వస్తాయి కాబట్టి లంచ్‌లో ఐరన్ (ఆకుకూరలు), శ్యాచురటెడ్ కొవ్వులు తక్కువగా ఉండే ప్రొటీన్లు (మాంసం, చేపలు, గుడ్లు) సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు వంటివి తీసుకోవడం మేలంటున్నారు.

5. మధ్యాహ్న భోజనం కడుపు నిండుగా తినాలనుకుంటారు చాలామంది! ఆ సమయంలో నిద్ర రావడానికీ, మగతగా అనిపించడానికి ఇదీ ఓ కారణ మేనట! అతిగా తినడం వల్ల కడుపు ఉబ్బరంగ అసాకర్యంగా అనిపిస్తుంది. శరీరం విశ్రాంతిని కోరుకుంటుంది. కాబట్టి ఒకేసారి ఎక్కువ మొత్తంలో తినకుండా తక్కువ మెతాదుల్లో ఎక్కువసార్లు తినేలా ప్లాన్ చేసుకోవాంటున్నారు నిపుణులు.

- రాత్రుళ్లు కనీసం ఏడెనిమిది గంటల సుఖ నిద్ర ఉన్నవారిలో ఈ మగత ఫీలింగ్ ఉండే ఉండదు. తద్వారా లంచే తర్వాతే కాదు ఇతర సమయాల్లోనూ కునుకు రాగే రాదు. కాబట్టి రాత్రిళ్లు సుఖంగా నిద్రపోయేలా అలవాటు చేసుకోండి.
- ఎక్కువసార్లు కాఫీ తాగే అలవాటున్నా ఈ సమస్య తలెత్తుతుందని చెబుతున్నారు నిపుణులు, ఇందుకు దీనిలోని కెఫీనే కారణమట!!కాపీ ఎక్కువగా త్రాగడం వల్ల రాత్రుళ్లు సరిగా నిద్ర పట్టిక, పగటి పూట మగతగా ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి రోజుకు ఒకటి లేదా రెండు కప్పులకు మించి కాఫీ తాగక పోవడమే ఆరోగ్యకరం అయితే ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. లంచ్ తార్వత మగతగా, అలసటగానఅనిపిస్తే మాత్రం. రక్తహీనత, హార్మోన్ల అసమతుల్యత, ఇన్సులిన్ సెన్సిటివిటీ.. వంటి సమస్యలు కూడా కారణం కావచ్చునంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వెంటనే డాక్టర్ సలహా మేరకు తగిన చికిత్స తీసుకుంటే మేలంటున్నారు. ❑



# మనసు పెట్టే పరుగులు

ఆధ్యాత్మికం

సంఘరక్షితుడు అనే వ్యక్తి. తన మేనల్లుడితో కలిసి బుద్ధుని ఆశ్రమంలో ఉంటున్నాడు. ఒకసారి మేనల్లుడికి ఓ పెద్దాయన రెండు వస్త్రాలు బహూకరించాడు. వాటిలో ఒకటి మేనమామకు ఇవ్వబోతే ఆయన వద్దన్నాడు. అతనికది అవమానంగా తోచింది. నేను ఇస్తే కాదంటాడా? మామకు శాస్త్రి చేస్తాను. ఈ రెండు వస్త్రాలతో రెండు మేకలు కొంటాను. అవి విస్తరించి పెద్ద మేకల మంద అవుతుంది. అప్పుడు పెళ్లి చేసుకుంటాను. భార్యాబిడ్డలతో మామను చూడటానికి వెళ్తాను. నా భార్య చేతిలో ఉన్న బిడ్డ కింద పడతాడు. నేను కోపంపట్టలేక భార్యను కొడతాను. అప్పుడు మామ అడ్డు వస్తాడు. నాకు మరింత కోపం వచ్చి..' అనుకుంటూ చేతిలో ఉన్న వస్త్రాన్ని కోపంగా విసిరాడు. అది మేమామకు తగలడంతో బాధపడ్డాడాయన. ఆ వైఖరి చూసి తోటివారు యువకుణ్ణి బుద్ధుని వద్దకు తీసికెళ్లారు. మనసు వింతైనది. ఒకసారి సంకల్పిస్తుంది. మరోసారి వికల్పిస్తుంది. భవిష్యత్తుకి పరుగులు పెట్టి గాలి మేడలు కడుతుంది. లేదా గతానికి వెళ్లి జరిగిపోయిన వాటిని నెమరేస్తుంది. ఈ ఆలోచనలతోనే మానసిక ఒత్తిడి. ఆందోళన కలుగుతాయి. ఆ స్థితిలో ఏం చేస్తున్నామో తెలియదు. మనసు కదలికలను కనిపెడుతూ దాన్ని వర్తమానం లోనే ఉంచితే రాగద్వేషాలు నశిస్తాయి. అప్పుడు మనసు గతానికి గానీ భవిష్యత్తుకి గానీ పరుగులు పెట్టదని గ్రహించు' అన్నారు. సిగ్గుపడ్డ మేనల్లుడు వినయంగా తల పంకించాడు. ❑

# చెలి చిట్కా



లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి.

# మర్యాద తెలియాలి..

కొంతమంది పిల్లలు బాగానే ఉంటారు. కానీ ఇంటికెవరొచ్చినా.. అమర్యాదగా ప్రవర్తిస్తుంది. కొందరు ఎదుటి వారిని ఎప్పుడూ విమర్శించడానికే ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి అలవాట్లు పిల్లల వ్యక్తిత్వాన్ని పాడుచేసి, వారి భవిష్యత్తును దెబ్బతీస్తాయి. అందుకే చిన్నప్పటి నుంచి మంచీ మర్యాదా నేర్పాలంటున్నారు నిపుణులు.

పిల్లలకు మొదటి పాఠశాల ఇల్లు. అమ్మానాన్నలే తొలి ఉపాధ్యాయులు. చిన్నప్పటి నుంచి చదువుతోపాటు ఎదుటివారికి గౌరవ మర్యాదలివ్వడం, క్రమశిక్షణగా ప్రవర్తించడం వంటి జీవన నైపుణ్యాలనూ పిల్లలకు నేర్పించాలి. లేదంటే అమ్మానాన్నలనే కాదు. బయటి వారిని కూడా గౌరవించడమెలాగో తెలుసుకోలేరు. దీంతో కొన్ని సందర్భాల్లో మానవ సంబంధాలనూ గౌరవించని స్థాయికి చేరుకుంటారు.

ఇవన్నీ వారిని మంచి వ్యక్తులు ఎదగనివ్వవు. తల్లిదండ్రులను గౌరవించని వ్యక్తి వారి జీవితంలో ఇక వచ్చే భాగస్వామికి కూడా విలువనివ్వరు. దాంతో కుటుంబ జీవితం సమస్యాత్మకంగా మారుతుంది. ఇవన్నీ జరగకుండా ఉండాలంటే బాల్యంలోనే ఇతరులను గౌరవించడం, సమాన భావంతో చూడటం వంటి విషయాలను నేర్పిస్తేనే. గౌరవించడం తెలుస్తుంది.

**బంధంలోనే...** తల్లిదండ్రులు పిల్లలకు ప్రేమనిస్తూనే. మర్యాదనూ నేర్పించాలి. బంధంలోనే మర్యాద ఇమిడి ఉంటుందని తెలియజేసేలా చేయాలి. అమ్మానాన్న, తోబుట్టువులు, బంధువులు, స్నేహితులు.. ఇలా ప్రతి బంధానికీ విలువ ఉంటుందని పెద్ద వాళ్లు తమ ప్రవర్తన ద్వారా చూపాలి. అదీ ప్రయోగాత్మకంగా పిల్లల మనసుకు హత్తుకునేలా చేయాలి. తల్లిదండ్రులు ఒకరికొకరు ఇచ్చుకునే గౌరవాన్ని చిన్నారులు పాఠంగా తీసుకుంటారు. ఇంటికి వచ్చిన వారిపట్ల గౌరవభావంతో ఉండే అమ్మానాన్నలను చూసి పిల్లలూ అదే మార్గాన్ని అనుసరిస్తారు. అలాకాక అమ్మానాన్నలెప్పుడూ ఒకరినొకరు అవమానించుకుంటూ, వాళ్ల పెద్దలను చెడుగా



మాట్లాడటం, అతిథులకు గౌరవం ఇవ్వకుండా ఉంటే పిల్లలూ అవే నేర్చుకుంటారు. తల్లిదండ్రులను గౌరవించడం చిన్నారులకు తెలియాలంటే వాళ్లెదుట పెద్దవాళ్ల ప్రవర్తన బాగుండాలి. అప్పుడే వారికి ఏది తప్పు, ఏది సరైనదో తెలుస్తుంది. ❑

# నెదర్లాండ్స్‌పై శ్రీలంక విక్టరీ



## 16 పరుగుల తేడాతో విజయం

**గీలార్డ్:** టి20 ప్రపంచకప్‌లో క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఆడుతున్నశ్రీలంక జట్టు ఎట్టకేలకు సూపర్12 దశకు అర్హత సాధించింది. నెదర్లాండ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 16 పరుగుల తేడాతో విజయం సాధించిన లంక మిగతా సమీకరణాలతో సంబంధంలేకుండా గ్రూప్‌ఎనుంచి తదుపరి దశకు చేరుకుంది. ఈ మ్యాచ్‌లోముందుగా బ్యాటింగ్‌చేసిన శ్రీలంక ఆరు వికెట్ల నష్టానికి 162 పరుగులుచేసింది. నెదర్లాండ్స్ 9 వికెట్లు నష్టపోయి 146 పరుగులకేపరిమితం అయింది. శ్రీలంక బ్యాటర్లలో ఓపెనర్ కుశాల్ మెండిస్ 44 బంతుల్లో 79 పరుగులతోమెరిశాడు. అసలంక 30 బంతుల్లో 31పరుగులు, రాజపక్ష 13 బంతుల్లో 19 ఆతడికి సహకరించారు. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టులో ఓపెనర్ మ్యాక్స్ ఓడౌడ్ 53 బంతుల్లో 71 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. మిగిలిన బ్యాటర్లనుంచి ఆతడికి సహకారం అందలేదు. ఓదశలో నాలుగు వికెట్ల నష్టానికి 100 పరుగులతో ఉనన నెదర్లాండ్స్ పది పరుగుల వ్యవధిలో నాలుగు వికెట్లు నష్టపోయింది. నెదర్లాండ్స్‌పై విజయం సాధించిన శ్రీలంక సూపర్12రౌండ్‌కు అర్హత సాధించింది. క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఆడుతున్న మిగిలిన జట్లకంటే పటిష్టమైన శ్రీలంక అనూహ్యంగా తొలిమ్యాచ్‌లో నమీబియా చేతిలో 56 పరుగులుతేడాతో ఓడించింది. తర్వాతయుఎఇతోజరిగినమ్యాచ్‌లో 79 పరుగుల తేడాతో విజయం సాధించిన లంక సూపర్12 రేసులోకి వచ్చింది. శ్రీలంకచేతిలో ఓడినా నెదర్లాండ్స్ సూపర్12కు చేరేఛాన్స్ ఉంది. యుఎఇతో జరిగే మ్యాచ్‌లో నమీబియా విజయం సాధిస్తే ఇప్పటికే రెండుసార్లు విక్టరీనమోదుచేసిన నెదర్లాండ్స్ ఇక సూపర్12రౌండ్‌కు చేరుతుంది. యుఎఇపై నమీబియా గెలిస్తే మెరుగైన రన్‌రేట్ ఉన్న నమీబియానే ముందుకువెళుతుంది.

# ఈ ముగ్గురూ పాక్ మ్యాచ్‌కు డౌటే!




## రిషబ్‌పంత్, హార్షల్‌పటేల్, చాహల్‌పై సందేహాలు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ సన్నాహక మ్యాచ్‌లు పూర్తిచేసిన టీమిండియా పాకిస్థాన్‌తోప్రధానపోరుకు సిద్ధం అవుతోంది. ఆదివారంమెల్‌బోర్న్ వేదికగాజరిగే తొలిమ్యాచ్‌తో ఇరుజట్లు పోటీపడతాయి. గత ఏడాది దుబాయ్‌వేదికగాజరిగిన టి20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్‌లోనే దాయాదిదేశాలు తలపడితే భారత్ ఓటమి చవిచూసింది. ప్రతీకారంతో ఉన్న టీమిండియా ఆ ఓటమికి బదులు తీర్చుకునే లక్ష్యంతోఉంది. అయితేఈ హై ఓల్టేజి మ్యాచ్లఓ టీమిండియా బరిలోకి దిగే కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తినెలకొంది. రోహిత్‌శర్మ కెఎల్‌రాహుల్‌లు ఓపెన ర్లుగా వస్తారని అంచనా.
ప్రాక్టీస్‌మ్యాచ్‌లో రాహుల్‌ధాటిగా ఆడి అర్ధసెంచరీతో సూపం ఫామ్‌లోకి వచ్చాడు. కెప్టెన్ రోహిత్‌శర్మ మాత్రం టచ్‌లోకి రావాల్సి ఉంది. ఇప్పటివరకూ ఆడిన మూడు సన్నాహక మ్యాచ్‌ల్లో రోహిత్‌ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. పాకిస్థాన్తఓజరిగే మ్యాచ్‌లో రోహిత్‌శర్మ కెప్టెన్‌గా సత్తాచాటాల్సిన అవసరం ఉంది. ఈ మెగాపోరుతో భారత్ విజయం సాధించాలంటే ఓపెనర్లు రాణించాలి. ఫస్ట్‌డౌన్‌లో విరాట్‌కోహ్లీ బరిలోకి వస్తాడు. ఆసియా కప్ 2022లో సెంచరీబాదిన విరాట్ ఆదేజోరు కొనసాగిస్తాడు. ఇక నాలుగోస్థానంలో మిడిలార్డర్‌ప్లేయర్ సూర్యకుమా ర్‌యాదవ్ వస్తాడని అంచనా. సూర్య ప్రస్తుతం సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై జరిగినమూడు సన్నాహక మ్యాచ్‌ల్లోనూ దంచికొట్టాడు. ఇదే జోరును పాక్‌తోపోరులో కొనసాగిస్తే భారత్‌కు తిరుగుండదు. ఐదోస్థానంలో పేస్ ఆల్‌రౌండర్ హార్ధిక్‌పాండ్యా ఆరోస్థానంలో అక్షర్‌పటేల్ ఉన్నాడు. హార్ధిక్‌ఫినిషర్‌గా మంచి పరుగులుచేయాలి. బౌలింగ్‌లోనూ అదనపు బౌలర్‌గా బౌలర్లకు అండగా ఉండాల్సిందే. ఇక అక్షర్‌పటేల్, జడేజాలేని లోటు భర్తీచేయాలి. వికెట్‌కీపర్‌గా ఉన్న పంత్‌కు బదులు దినేశ్‌కార్తీక్ ఆడే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. గత ప్రాక్టీస్‌మ్యాచ్‌ల్లో పంత్ దారునంగా విఫలం అయ్యాడు. బంగారంలాంటి అవకాశాలను చేజార్చుకున్నాడు. మరోవైపు ఫినిషర్‌గా దినేష్ కార్తీక్‌సత్తాచాటాడు. క్రీజులోకి వచ్చినవెంటనే కార్తీక్ ఆడిన తొలిబంతినే సిక్సర్‌గా బాదగలడు. పైగా గత కొన్ని మ్యాచ్‌ల్లో ఫినిషర్గఆ అదరగొట్టాడు. డెత్ ఓవర్లలో తనదైన బ్యాటింగ్‌టో బౌలర్లను ఆడుకున్నాడు.
స్పెషలిస్టు స్పిన్నర్‌గా చాహల్, అశ్విన్‌లలో ఒకరు బరిలోకి దిగనున్నారు. ప్రత్యర్థి టీమ్ కాంబినేషన్ పిచ్‌కండిషన్స్ ఆధారంగా ఈ ఇద్దరి విషయం లోనిర్ణయం తీసుకుంటారు. బ్యాటింగ్ డెప్త్ కావాలంటే ప్రత్యర్థిజట్టులో ఎడమ చేతివాటం ఎక్కువ ఉన్నా అశ్విన్‌ను దించుతారు. పేసర్లుగా భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్ష్‌దీప్‌సింగ్‌లు తుదిజట్టులో ఆడే ఛాన్స్ ఉంది. పిచ్‌కండిషన్ ఆధారంగా హార్షల్‌పటేల్‌కు ఛాన్స్‌వస్తుంది. నెమ్మదయిన పిచ్‌లుంటే హార్షల్ పటేల్‌ను జట్టులోకి తీసుకుంటారు. పాక్‌తోపోరుకు ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే చాన్స్ ఉంది. ఇక తుదిజట్టుపరంగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్‌పాండ్యా, అక్షర్‌పటేల్, దినేశ్‌కార్తీక్, రవిచంద్రన్ అశ్విన్ యుజ్వేంద్రచాహల్, భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్ష్‌దీప్ సింగ్, హార్షల్‌పటేల్‌లున్నారు.

# ఆఫ్రిది బంతికి గుర్బాజ్ విలవిల




**బ్రిస్బేన్:** మోకాలు గాయంతో కొన్నిరోజులు ఆటకు దూరమైన పాకిస్థాన్ కీలకపేసర్ షహీన్ ఆఫ్రిది తిరిగి జట్టులోచేరాడు ప్రపంచటోర్నీల్లో భాగంగా ఇంగ్లండ్‌తోజరిగిన తొలి వార్మప్‌మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. రెండు ఓవర్లు వేసిన ఆఫ్రిది ఒక వికెట్‌కూడా తీయలేకపోయాడు. తాజాగా అఫ్ఘనిస్తాన్‌తో జరిగిన రెండోవార్మప్‌మ్యాచ్‌లో షహీన్ రెండు వికెట్లు తీసాడు. అఫ్ఘన్ ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్, హజ్రతుల్లా జజాయ్‌ను ఔట్‌చేసాడు. ఆఫ్రిది వేసిన ఓ బలమైన యార్కర్‌కు ఆఫ్ఘన్ బ్యాటర్ గుర్బాజ్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. షహీన్‌వేసిన బంతిని ఆడే క్రమంలో గుర్బాజ్ ఎడమపాదానికి గాయం అయింది. గుర్బాజ్ గాయంతో కొంతసేపు విలవిల్లాడాడు. వెంటనే ఆతడిని వైద్యపరీక్షలనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘన్ 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 154పరుగులుచేసింది. అనంతరం బ్యాటింగ్‌చేసిన పాక్ 2.2 ఓవర్లలో 19 పరుగులుచేసింది. ఈసమయంలో వర్షం రావడంతో ఆటను నిలిపివేసారు.



# పోరాడి ఓడిన నమీబియా

## యుఎఇపై ఏడు పరుగుల తేడాతో ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ సూపర్12 పోరుకు అర్హత సాధించేనాలుగుజట్లలోరెండు టీమ్‌లు స్పష్టంగా తెలిసిపోయాయి. గ్రూప్‌ఎనుంచి శ్రీలంక, నెదర్లాండ్స్ సూపర్12లోకి దూసుకుపోగా చివరిమ్యాచ్‌లో నమీబియాపైయుఎఇ గెలవడంతో నెదర్లాండ్స్‌కు అదృష్టం కలిసొచ్చింది. ఇక మరో రెండు జట్లు తేలాలంటే శుక్రవారం వరకూ వేచి చూడాలి. గ్రూప్‌బినుంచి స్కాట్లాండ్, జింబాబ్వే, వెస్టిండీస్, ఐర్లాండ్‌లు పోటీపడుతున్నాయి. సూపర్12కు అర్హతకోసం తప్పక గెలిచే మ్యాచ్‌లో నమీబియా చివరి వరకూ పోరాడి ఓడింది. యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో 149 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియా 141/8 స్కోరుకే పరిమితం అయింది దీంతో యుఎఇ ఏడుపరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన యుఎఇ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లనష్టానికి 148 పరుగులుచేసింది. మహ్మద్ వసీమ్ 50 అర్ధశతకం సాధించగా, చుందంగపోయిల్ రిజ్వాన్ 43 రాణించాడు. అర్విండ్ 21, బసిల్ అహ్మద్ 25 పర్వాలేదనిపించారు. నమీబియా బౌలర్లలో బెన్ వీజ్ స్కాల్జ్ తలో వికెట్‌తీసారు. 149 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియాకు బోణీ రాలేదు. యుఎఇ బౌలర్లు ధీటుగా బౌలింగ్‌చేయడంతో 70 పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. చివరి రెండు ఓవర్లలో 20 పరుగులు అవసరమైన వేళ యుఎఇ బౌలర్ జహూర్‌ఖాన్ కేవలం ఆరుపరుగులే ఇచ్చాడు. దీనితో చివరి ఓవర్‌లో 14 కొడితే నమీబియాదే విజయం. కానీ మహ్మద్ వసీమ్ బౌలింగ్‌లోక్రీజులో పాతుకుపోయిన వీజ్‌భారీషాట్‌కోసం ప్రయత్నించి బౌండరీ లైన్‌వద్ద షరాపుచేతికి చిక్కాడు. దీనితో నమీబియా ఓటమి ఖరారైంది.

# భారత్‌జట్టు పాక్‌పర్యటన ప్రభుత్వ పరిధిలో ఉంది

## బిసిసిఐ కొత్తబాస్ రోజర్‌బిన్నీ



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ వేదికగా వచ్చే ఏడాది సెప్టెంబరులోజరిగే ఆసియాకప్ వన్డే టోర్నీలో భారత పాల్గొనేదిలేదంటూ బిసిసిఐ కార్యదర్శి జైషా చేసిన వ్యాఖ్యలుదుమారం రేపాయి. ఈ వివాదాస్పద అంశంపై బిసిసిఐ కొత్తబాస్ రోజర్‌బిన్నీ స్పందించాడు. జైషా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిన్నీ ఒక ప్రకటనచేసాడు. భారత్‌జట్టు పాకిస్థాన్‌లో పర్యటించాలా వద్దా అనేది భారత ప్రభుత్వం పరిధిలోని అంశమని, కేంద్రం నిర్ణయాన్ని బిసిసిఐ అనుసరిస్తుందే తప్ప సొంత నిర్ణయాలు తీసుకునే హక్కు బిసిసిఐకి లేదని అధ్యక్ష హోదాలో రోజర్‌బిన్నీ ప్రకటించాడు. ప్రస్తుతం బిసిసిఐ కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించలేదని, ఒకవేళ కేంద్రంనుంచి ఏవైనా కీలక ఆదేశాలు వస్తే మీడియాకు ప్రకటిస్తామన్నారు. ఇదే అంశంపై క్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్‌కూడా స్పందించారు. భారత జట్టు పాకిస్థాన్‌లోపర్యటించాలంటే కేంద్ర హోంశాఖనుంచి క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలోకి రాలేదన్నారు. జైషాచేసినప్రకటనపై ఉలిక్కిపడిన పాక్‌బోర్డు ఆసియాకప్ ఆడేందుకు భారత్ పాక్‌కు రాకపోతే భారత్‌లోజరిగే వన్డే వరల్డ్‌కప్‌లో పాక్‌కూడా పాల్గొనబోదని బెదిరించింది.

# 40-శాతం తగ్గిన స్టీల్ ధరలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** గత ఆరు నెలల్లో దేశీయ మార్కెట్‌లో స్టీల్ ధర 40శాతం తగ్గి టన్ను రూ.57వేలకు చేరినట్లు స్టీల్‌మింట్ తెలిపింది. ఎగుమతులపై 15 శాతం సుంకం విధించడంతో విదేశీ ఆర్డర్లు తగ్గాయని పేర్కొంది. అందువల్లే దేశీయంగా ధరలు దిగొచ్చాయని వెల్లడించింది. 2022 ఆరంభంలో హాట్ రోల్డ్ కాయిల్ ధరలు పెరగడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైన విషయం విదితమే. స్థిరాస్తి, నిర్మాణం, మౌలిక వసతులు, ఆటోమొబైల్, వినియోగవస్తువులు, నివాస రంగాలన్నింటిపై స్టీల్ ధరల ప్రభావం నేరుగా ఉంటుంది. ఏప్రిల్‌లో స్టీల్ టన్ను ధర రూ.78,800గా నమోదైంది. 18 శాతం జిఎస్‌టితో ధర రూ.93వేలు వద్ద గరిష్టానికి చేరింది. ఏప్రిల్ చివరి నుంచి ధరలు తగ్గుముఖం పడుతూ వచ్చాయి. జూన్ చివరి నాటికి టన్ను ధర రూ.60,200కు దిగొచ్చింది. సెప్టెంబర్ కల్లా అది మరింత తగ్గి రూ.57వేలకు చేరింది. స్టీల్ ఉత్పత్తులపై ప్రభుత్వం విధించిన పన్నులు, విదేశీ ఆర్డర్లు తగ్గడం, అధిక ద్రవ్యోల్బణం, ఇంధన ఖర్చులు పెరగగడమే ధరలు దిగిరావడానికి ప్రధాన కారణాలుగా స్టీల్‌మింట్ పేర్కొంది. వచ్చే త్రైమాసికంలోనూ ధరలు పరిమిత శ్రేణిలోనే కదలాడే అవకాశం ఉందని స్టీల్‌మింట్ అంచనా వేసింది. విదేశీ ఆర్డర్లు మరో రెండు నెలల పాటు పెద్దగా పుంజుకోకపోవచ్చునని తెలిపింది.

# బులియన్ మార్కెట్ కళకళ



**ముంబై, అక్టోబరు 20:** బులియన్ మార్కెట్లో గత కొన్ని రోజుల నుంచి బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్న విషయం విదితమే. తాజాగా బంగారం ధరలు పెరగ్గా, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. గురువారం 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ. 130 పెరిగి రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.140 మేర పెరిగి రూ.50,780గా ఉంది. కిలో వెండి ధర రూ.200 మేర తగ్గి రూ.56,400లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,700, 24 క్యారెట్ల ధర రూ.50,950గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర 10 గ్రాములకు రూ.46,550, 24 క్యారెట్లు రూ.50,780గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.47వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,270గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,600లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,840గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,550లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780లుగా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.46,550లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. విశాఖపట్నంలో 22క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. కిలో వెండి ధర ఢిల్లీలో రూ.56,400లుగా ఉండగా, ముంబైలో రూ.56,400, చెన్నైలో రూ.61,500, బెంగళూరులో రూ.61,500, హైదరాబాద్‌లో రూ.61,500, విజయవాడలో రూ.61,500, విశాఖపట్నంలో రూ.61,500లుగా కొనసాగుతోంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజూ లాభాలను నమోదు చేశాయి. ఉదయం నుంచి నష్టాల్లో ట్రేడయిన మార్కెట్లకు ఆఖర్లో లభించిన కొనుగోళ్ల మద్దతు అండగా నిలిచింది. ఆరంభంలో స్పష్టమైన నష్టాలను నమోదు చేసిన సూచీలు మధ్యాహ్నానికి ఫ్లాట్‌గా మారాయి. చివరి అరగంట వరకు దాదాపు అదే దారిలో పయనించాయి. సూచీలకు కలవరపెట్టిన రూపాయి విలువ కొంత మేర కోలుకోవడం మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 58,824.48 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 95.71 పాయింట్లు



పెరిగి 59,202.90వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.70 పాయింట్లు పెరిగి 17,563.95 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐటిసి, టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్ వంటి షేర్లు పుంజుకున్నాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, హెచ్‌డిఎఫ్‌సి నష్టాల్లో ముగిసాయి. కెనరా బ్యాంకు రెండవ త్రైమాసికం లాభాలు 89శాతం పెరిగి రూ.2,525 కోట్లకు చేరాయి. దీంతో బ్యాంకు షేరు గురువారం 16.58శాతం పెరిగి రూ.93.25 వద్ద నిలిచింది. బృహత్ ముంబై విద్యుత్తు సరఫరా, పంపిణీ నుంచి అదానీ ట్రాన్స్‌మిషన్ రూ.1300 కోట్లు విలువ చేసే ఆర్డర్‌ను దక్కించుకుంది. ఇందులో భాగంగా ముంబైలో 10 లక్షల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి కొన్నేళ్లపాటు వాటిని నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఆర్డరు నేపథ్యంలో కంపెనీ షేరు గురువారం రూ.4.09 శాతం పెరిగి 3,270.05 రూపాయల వద్ద నిలిచింది.

# మైక్రోసాఫ్ట్ సిఇఒకు 'పద్మ భూషణ్'

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** భారత దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం పద్మభూషన్ అవార్డును అందుకోవడం తనకు గౌరవంగా భావిస్తున్నానని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల పేర్కొన్నారు. సాంకేతిక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు, వృద్ధి ప్రమాణాలను పెంచేందుకు భారతదేశ ప్రజలతో కలిసి పనిచేయడం కోసం ఎదురుచూస్తున్నానని సత్య నాదెళ్ల తెలిపారు. శాన్‌ప్రాన్సిస్కోలోని భారత కాన్సుల్




జనరల్ డాక్టర్ టివి నాగేంద్ర ప్రసాద్ నుంచి విశిష్ట సేవలకుగాను భారత ప్రభుత్వం అందించిన పద్మభూషణ్ పురస్కారాన్ని సత్య నాదెళ్ల అందుకున్నారు. ఈ యేడాది గణతంత్ర వేడుకల సందర్భంగా భారత ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లకు 'పద్మ భూషణ్' అవార్డును ప్రకటించిన విషయం విదితమే. 17 మంది అవార్డు గ్రహీతలలో ఆయన ఒకరిగా ఎంపికయ్యారు. అయితే రాష్ట్రపతి అందించే ఈ అవార్డును స్వీకరించడానికి సత్యనాదెళ్ల అనివార్య కారణాల వల్ల భారత్‌కు రాలేకపోయారు. దీంతో ఆయనకు అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ ఈ అవార్డును బహూకరించారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత సత్య నాదెళ్ల మాట్లాడుతూ పద్మభూషణ్ అవార్డును అందుకోవడం, ఎంతో మంది అసాధారణ వ్యక్తులతో గుర్తించి పొందడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, భారత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతికతతో కూడుకున్న అభివృద్ధిని సాధించడంలో సహాయ పడడానికి, భారతదేశ ప్రజలతో కలిసి పనిచేయడం కోసం తాము ఎదురుచేస్తున్నట్లు తెలిపారు. వచ్చే యేడాది జనవరిలో భారతదేశాన్ని సందర్శించడానికి యోచిస్తున్నట్లు సత్య నాదెళ్ల తెలిపారు.
హైదరాబాద్‌లో జన్మించిన నాదెళ్ల ఫిబ్రవరి 2014లో మైక్రోసాఫ్ట్ సిఇఒగా నియమితులయ్యారు. జూన్ 2021లో ఆయన కంపెనీ చైర్మన్‌గా కూడా నియమితులయ్యారు. బోర్డుకు ఎజెండాను రూపొందించే పనిలో ఆయన నాయకత్వం వహిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా యేటా ప్రకటించే భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలలో పద్మ అవార్డులు ఒకటి. అవార్డులు మూడు విభాగాలలో ఇస్తారు.

# నిబంధనల్ని ఉల్లంఘిస్తే క్షమించం: విప్రో చైర్మన్

**ముంబై, అక్టోబరు 20:** మూన్‌లైటింగ్‌పై విప్రో కఠినంగా వ్యవహరిస్తోంది. గత నెలలో ఏకంగా 300 మంది ఉద్యోగులను తొలగించిన విప్రో, తాజాగా కంపెనీ టాప్ 20 పొజిషన్లలో ఉన్న ఒక వ్యక్తిని నిర్ధాక్షిణ్యంగా తొలగించింది. పైగా నిబంధనల్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేంది లేదని హెచ్చరికలు జారీచేసింది. ఈ విషయంలో సీనియర్ ఎంప్లాయీస్‌కి కూడా ఎటువంటి మినహాయింపులు ఉండబోవని నాస్కమ్ ప్రొడక్ట్ కాన్‌క్లేవ్ బెంగళూరులో నిర్వహించిన కార్యక్రమంలో విప్రో చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ ఈ మేరకు తెలిపారు. పెద్ద హోదాలో ఉన్న ఓ అధికారి నైతిక అతిక్రమణకు పాల్పడినందుకు తొలగించామన్నారు. కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తెలిసిన 10 నిముషాల్లోనే నిర్ణయం తీసుకు న్నట్లు తెలిపారు.




నిజానికి కంపెనీ వ్యవహారాల్లో అతను కీలక రోల్ పోషిస్తున్నాడు. కంపెనీ నిబంధనలను అతిక్రమించడం వల్ల అతన్ని తొలగించామని రిషద్ పేర్కొన్నారు. మూన్‌లైటింగ్ అనేది పూర్తిగా నైతిక అతిక్రమణ కిందకి వస్తుందని చెప్పిన రిషద్ సదరు వ్యక్తి మూన్‌లైటింగ్‌కు పాల్పడ్డారా, లేదా ఇతర నిబంధనలను ఉల్లంఘించారా అనే విషయం మాత్రం వెల్లడించలేదు. దేశంలోని స్టార్టప్ కంపెనీలు వాల్యుయేషన్‌కు బదులుగా విలువైన వ్యాపారాలను నిర్మించడంపై దృష్టిపెట్టాలని రిషద్ వ్యాఖ్యానించారు. కంపెనీలకు నిర్మించడం అనేది సుదీర్ఘమైనదన్నారు. సంక్లిష్టమైన ఈ ప్రయాణం కొన్ని సార్లు నెమ్మదిగా ఉంటుందని, డబ్బు సంపాదించాలని అనుకుంటున్నట్లయితే కంపెనీ భ్నింగా ఉంటుందన్నారు. సరైన వ్యక్తులను నియమించుకోవడం చాలా కీలకమైనదని రిషద్ అన్నారు. అత్యంత ప్రమాదకరమైన వ్యక్తులు చాలా విజయవంతమైన వ్యక్తులుగా ఉంటారన్నారు.

# ఓయో, మేక్‌మై ట్రిప్‌లకు సిసిఐ భారీ షాక్

**ముంబై, అక్టోబరు 20:** ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ సంస్థలు మేక్‌మై ట్రిప్, గోఐబిబో, ఓయోలకు భారీ షాక్ తగిలింది. యాంటీ కాంపిటీటివ్, అక్రమ విధానాలకు పాల్పడుతున్నారంటూ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) భారీ జరిమానా విధించింది. ఏకంగా రూ.392 కోట్ల మేర ఫైన్ విధిస్తూ సిసిఐ ప్రకటించిన నిర్ణయం వ్యాపార వర్గాల్లో కలకలం రేపింది. హోటల్ విభాగంలో అన్యాయమైన వ్యాపార విధానాలకు పాల్పడినందుకు మేక్ మై ట్రిప్–గోఇబిబో రూ.223.48 కోట్లు, ఓయోకురూ.168.88 కోట్ల నగదు జరిమానాలు విధించింది. ఈ మేరకు సిసిఐ 131 పేజీల ఆర్డర్‌ను జారీ చేసింది. పలు హోటళ్లు, రెస్టారెంట్లతో ఈ ఏజెన్సీల అక్రమ ఒప్పందాలు మార్కెట్లో పోటీని దెబ్బతీసేలా ఉన్నాయని వ్యాఖ్యానించింది. ఈ ధోరణి వినియోగదారుల హక్కుల్ని దెబ్బతీయడంతో పాటు, గుత్తాధిపత్యానికి తెర తీస్తుందని సిసిఐ చురక లేసింది. అంతేకాకుండా తమ ద్వారా బుక్ చేసుకున్న ధర కంటే తక్కువకు ఇతరులకు గదులను కేటాయించకుండా ఆంక్షలు విధించడంపై మండిపడింది. తక్షణమే దీన్ని సవరించుకోవాలని, ముఖ్యంగా ధర, గది లభ్యతపై హోటళ్లు, గొలుసు హోటళ్లతో ఉన్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని కూడా ఆదేశించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.